నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ | గురువారం 28-7-2022 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :28 | సంచిక: 292 | పేజీలు:6 | వెల: రూ.1/-

నమ్మలేని నిజాలు

మెడపైకత్తి
తరుముతుంది మిత్తి
నోటి దురద.

మంచి నిర్ణయం
పేదకు మందుమాకు
దారి గోదారి.

వద్దంటే వాన
కత్తిపదునుదార
అల్లకల్లోలం

ప్రగతి కూర్పు
ఎన్నికల్లో మార్పు
మంచికి తీర్పు.

కోనోకార్పసు
నీడలో రోగపీడ
ఆచెట్లెందుకు?

– రేడియమ్
సెల్: 9291527757

శ్రీనిజాయి

బరిదెగించి పోయినారు
చైన్ స్నాచర్ల దొంగలు !
కన్ను మూసె తెరిచె లోగ
కాజేసే బుడుబుంగలు !

కత్తి పోట్లేడు దిగినా
పట్టువీడనయ్యా !
ప్రతిష్ఠాత్మక అవార్డుకు
పోలీసు యాదయ్య !

– కందుకూరి శ్రీరాములు
సెల్:9440119245

అమ్మంగి వేణుగోపాల్‌కు డా॥సినారె పురస్కారం ప్రదానం

వేణుగోపాల్‌కు డా॥సి.నా.రె సాహిత్య పురస్కారం ప్రదానం చేసిన మంత్రి సబిత. చిత్రంలో సిల్మానాయక్, చెన్నయ్య, ఆచార్య ఎల్లూరి శివారెడ్డి తదితరులు.

'మన ఊరు –మనబడి' కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో ప్రతి ఉన్నత పాఠశాలలో చక్కటి గ్రంథాలయాలను ఏర్పాటుచేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి వెల్లడించారు. మంగళవారం తెలంగాణ సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో జ్ఞానపీఠ పురస్కార గ్రహీత డా॥సి. నారాయణరెడ్డి 91వ జయంత్యుత్సవాన్ని నిర్వహించారు. ఈ ఏడాది ప్రముఖకవి విమర్శకుడు డా॥ అమ్మంగి వేణుగోపాల్‌కు డా॥సి. నారాయణరెడ్డి సాహిత్య పురస్కారాన్ని పరిషత్తు పక్షాన మంత్రి ప్రదానం చేశారు. రూ.25 వేల నగదు, శాలువా, జ్ఞాపికతో సత్కరించారు. ప్రాంగణంలోని డా॥సి. నారాయణరెడ్డి విగ్రహానికి మంత్రి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో మాట్లాడారు. తెలుగుదనానికి నిలువెత్తు నిదర్శనం సినారె అని కొనియాడారు. సినారె కుటుంబం ఆధ్వర్యంలోని శ్రీమతి సుశీలా నారాయణరెడ్డి ట్రస్టు వారు సొంత ఖర్చుతో ముద్రించిన మైదాకు వసంతం (కోట్ల వనజాత), ఉషోదయం (గంటి ఉషాబాల),పథగమనం (షేక్ సలీమా), కథా సంపుటాలు, అక్షరనేత్రాలు (లహరి), స్నేహగానం (డా॥ కొమర్రాజు రామలక్ష్మి), మౌనమేఘాలు (స్వాతికృష్ణ సన్నిధి), చైతన్య బాలు(దరిపల్లి స్వరూప) కవితా సంపుటాలను, ఆకురాయి (ఉప్పల పద్మ) విమర్శ వ్యాసాల సంపుటిని మంత్రి ఆవిష్కరించారు. పరిషత్తు ప్రధాన కార్యదర్శి డా॥జుర్రు చెన్నయ్య, ప్రాచ్య కళాశాల ప్రధానాచార్యులు డా॥ ఎ. సిల్మానాయక్, డా॥ సినారె కుటుంబ సభ్యులు, సాహితీవేత్తలు హాజరయ్యారు.

రంజని సాహితీ సంస్థ 60 వసంతాల వేడుకల సందర్భంగా ఏ.జి. ఆఫీస్ హైదరాబాద్ నందు నిర్వహించిన నందివాడ భీమారావు కథల పోటీ–2019 బహుమతుల ప్రదానోత్సవంలో బేతి దుర్గయ్యకు ప్రథమ బహుమతి (రూ.4000/–) పురస్కారమును ప్రముఖ సినీ దర్శకులు వి.ఎస్. ఆదిత్య అందజేస్తున్న దృశ్యం. ఈ చిత్రములో రంజని అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పద్మాలతా జయరామ్, మట్టిగుంట వెంకటరమణ, మరియు సాహితీ ప్రముఖులు

డాక్టర్ మౌని రచించిన 'జీవిత సుఖానుభవం' అనే ఆధ్యాత్మిక పుస్తక ఆవిష్కరణ తిరుపతిలో ఈనెల 23న జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్వీ యూనివర్సిటీ విశ్రాంత ఆచార్యులు జక్కంపూడి మునిరత్నం, డాక్టర్ కల్పన, రచయితలు ఆర్సీ కృష్ణ స్వామి రాజు, ఆకుల మల్లేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

ఆహ్వానం

కిన్నెర ఆర్ట్ థియేటర్స్
శ్రీ త్యాగరాయగానసభ
సంయుక్త ఆధ్వర్యంలో
జ్ఞానపీఠ పురస్కార గ్రహీత, పద్మభూషణ్
డా॥ సి. నారాయణ రెడ్డిగారి
91వ జయంతి సందర్భంగా

చారిత్రక నవలా చక్రవర్తి
ఆచార్య ముదిగొండ శివప్రసాద్‌గారికి
సినారె-సాహితీ పురస్కారం-బహూకరణ
శనివారం 30-07-2022 సా॥ 6 గంటలకు
కళా సుబ్బారావు కళావేదిక,
శ్రీ త్యాగరాయగానసభ, చిక్కడపల్లి

ముఖ్యఅతిథి : జస్టిస్ ఎల్. నరసింహా రెడ్డి
పూర్వ ప్రధాన న్యాయమూర్తి, హైకోర్టు
సభాధ్యక్షులు : డా॥ వోలేటి పార్వతీశం, ప్రముఖ సాహితీవేత్త
విశిష్ట అతిథి : శ్రీ కళా జనార్దనమూర్తి, అధ్యక్షులు, శ్రీ త్యాగరాయగానసభ
గౌరవ అతిథి : డా॥ అక్కిరాజు సుందర రామ కృష్ణ
ప్రముఖ రంగస్థ, సినీ నటులు
ఆత్మీయ అతిథులు: శ్రీ బైస దేవదాసు, సంపాదకులు, నేటినిజం
డా॥వి. భాస్కర్ రాజు, ఎం.ఎస్.
ఆర్తోపెడిక్ సర్జన్, 'ధర్మమార్గం' టి.వి. ఛానల్ అధిపతి

సా॥ 7-30 గంటల నుండి
సినీ విజ్ఞానశిఖరం శ్రీ ఎస్.వి. రామారావు రూపొందించిన
'సాహితీ సమ్మేళనం సినారె' లఘు చిత్రం ప్రదర్శన

డా॥ ఆర్. ప్రభాకరరావు, ఐ.పి.ఎస్. (ర) అధ్యక్షులు, కిన్నెర | మద్దాళి రఘురామ్ అధ్యక్షులు, కిన్నెర | కళాశారద కార్యదర్శి, శ్రీ త్యాగరాయగానసభ

సహాయక చర్యలు వేగవంతం చేయాలి : కేటీఆర్



హైదరాబాద్, జులై 27: వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు వేగవంతం చేయాలని రాష్ట్ర పురపాలక, ఐటీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో వర్షాల నేపథ్యంలో హైదరాబాద్‌తో పాటు పలు పట్టణాల్లో పరిస్థితులపై ప్రగతి భవన్ నుంచి మంత్రి వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. జీహెచ్ఎంసీ, జలమండలి, పురపాలక శాఖ అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వర్షాలు, వరద పరిస్థితులపై ఉన్నతాధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.

అనంతరం మంత్రి మాట్లాడుతూ ప్రాణనష్టం జరుగకుండా చూడడమే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. వర్షాలు కొనసాగితే ముందు జాగ్రత్తలపై సిద్ధంగా ఉండాలన్నారు. పునరాతన భవనాలను తొలగించే పనులు చేపట్టాలని, కల్వర్టులు, వంతెనల వద్ద హెచ్చరిక సూచీలు పెట్టాలని ఆదేశించారు. జీహెచ్ఎంసీ, జలమండలి సేవలు వినియోగించుకోవాలన్నారు. పురపాలికలో సహాయ చర్యలను సీఎండీఏ పర్యవేక్షించాలని చెప్పారు. పట్టణాల్లో లోతట్టు ప్రాంతాలపై ప్రధానంగా దృష్టి పెట్టాలని, సాగునీటి వనరులకు సంబంధిం చిన పర్యవేక్షణ కొనసాగించాలన్నారు. వర్షాలు తగ్గాక అవసరమైతే రోడ్ల మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు.

మూసీ ఉగ్రరూపం..
మూసారాంబాగ్ బ్రిడ్జి మూసివేత

హైదరాబాద్, జులై 27: ఎగువన భారీ వర్షాలతో మూసీ నది ఉగ్రరూపం దాల్చింది. జంటజలాశయాలతోపాటు గండిపేట చెరువు గేట్లు ఎత్తివేయడంతో నదిలో ఒక్కసారిగా వరద ఉధృతి పెరిగింది. దీంతో మూసారాంబాగ్ వంతెనపై నుంచి నీరు ప్రవహిస్తున్నది. ఈ నేపథ్యంలో అప్రమత్తమైన పోలీసులు బ్రిడ్జిపై వాహనాల రాకపోకలను నిలిపివేశారు. వంతెనకు రెండు వైపుల బారికేడ్లు ఏర్పాటు చేశారు. దీంతో అంబర్‌పేట–మలక్‌పేట మధ్య వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి.

మూసీ ఉగ్రరూపం దాల్చడంతో మూసానగర్, కమలానగర్‌ను వరద చుట్టిముట్టింది. దీంతో మూసారాంబాగ్ లోతట్టు ప్రాంతాల ప్రజలను అధికారులు ఖాళీచేయించారు. రత్నానగర్, పటేల్‌నగర్ గోల్నాకలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు బాధితులను తరలించారు. ఇక వరదల కారణంగా చాదర్‌ఘాట్ బ్రిడ్జిని అధికారులు మూసివేశారు.

అర్హులందరికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్నాం : మంత్రి మల్లారెడ్డి

హైదరాబాద్, జులై 27: సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరంగా మారిందని కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. కీసర మండల పరిధిలోని గోధుమకుంటకు చెందిన బండ మహర్షి ప్రసాద్‌కు మంజూరైన రూ.35వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు బుధవారం మంత్రి అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ పేదలకు వైద్య సేవలు భారం కావొద్దని సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకుంటున్నారన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ కోసం మేడ్చల్ జిల్లాలో దరఖాస్తు చేసుకొన్న అందరికి ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయాన్ని అందించామన్నారు.

తెలంగాణ ప్రభుత్వ హయాంలో అమలవుతున్న ప్రతి పథకాన్ని అర్హులైన వారందరికి అందిస్తున్నామన్నాని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలను లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

పాస్ పుస్తకాలను పంపిణీ చేసిన కలెక్టర్ వీపీ గౌతమ్

ఖమ్మం, జులై 27: (నేటినిజం ప్రతినిధి): ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గం పెనుబల్లి మండలంలో సప్తపది ఫంక్షన్ హాల్ వి యం బంజర తాళ్ల పెంట రెవెన్యూ గ్రామంలో రీ సర్వే చేసి జారీ చేసిన పట్టాదారు పాసు పుస్తకాలను ఖమ్మం జిల్లా కలెక్టర్ వీ.పీ గౌతమ్, సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, సుమారు 1126 ఎకరాల భూమి, 426 మంది పట్టాదారులకు పాసు పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి రమాదేవి, సర్వేర్ ఈశ్వరి, ఎం డి ఓ సీతామాలక్ష్మి, మరియు ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు ఎంపీపీ లక్కినేని అలేఖ్య, జెడ్పిటిసి చక్కిలాల మోహన్ రావు, కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చక్కలాల లక్ష్మణరావు, వి ఎం బంజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ భూక్య పంతులి, పెనుబల్లి గ్రామ సర్పంచ్ తావు నాయక్, పెనుబల్లి మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కనకాల వెంకట్రావు, మండల టిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు కొత్త గుండ్ల అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

పక్కా ప్రణాళికలతో అభివృద్ధి పనులు చేపడుతాం : మంత్రి ఐకే రెడ్డి

హైదరాబాద్, జులై 27: అటవీ ప్రాంతానికి తక్కువ నష్టం జరిగే విధంగా అభివృద్ధి పనులు చేపడుతామని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు.

వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి అటవీ అనుమతులపై రాష్ట్ర వైల్డ్ లైఫ్ బోర్డు (రాష్ట్ర వన్యప్రాణి సంరక్షణ మండలి) సమావేశం అరణ్య భవన్ లో జరిగింది.

మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి వైస్ చైర్మన్, స్టేట్ బోర్డు ఆఫ్ వైల్డ్ లైఫ్ హోదాలో అధ్యక్షత వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ శాఖలు చేపట్టిన 30 అభివృద్ధి కార్యక్రమాలు, వాటికి అవసరమైన అటవీ అనుమతులపై ఐదో రాష్ట్ర వన్యప్రాణి సంరక్షణ మండలి సమావేశంలో చర్చ జరిగింది.

అదిలాబాద్, కుమ్రం భీం అసిఫాబాద్, మంచిర్యాల, మహబూబాబాద్, ములుగు, నాగర్ కర్నూలు, భద్రాద్రి కొత్తగూడెం, మెదక్ జిల్లాల్లో చేపట్టిన రోడ్ల విస్తరణ, విద్యుత్ ఆధునీకరణ, టీ ఫైబర్ గ్రిడ్ పనుల అనుమతులపై చర్చించారు.

వైల్డ్ లైఫ్ బోర్డులో సభ్యులు అడిగిన ప్రశ్నలకు, అధికారులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రభుత్వ ప్రాధాన్యతలు, అభివృద్ధి కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకుని, అలాగే అటవీ ప్రాంతానికి వీలైనంత తక్కువ నష్టం జరిగే విధంగా ప్రతిపాదనలు రూపొందించామని అన్నారు.రాష్ట్ర స్థాయి అనుమతుల తర్వాత కేంద్ర అనుమతులు అవసరం అయితే, ఆ ప్రతిపాదనలు కేంద్ర వైల్డ్ లైఫ్ బోర్డుకు పంపుతామని పీసీసీఎఫ్, హెచ్ఓఓఎఫ్ ఆర్.ఎం.డోబ్రియల్ తెలిపారు.

ఈ సమావేశంలో మంత్రితో పాటు, అటవీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఏ. శాంతి కుమారి, పీసీసీఎఫ్‌లు స్వర్గం శ్రీనివాస్, ఎం.సీ పర్గెయిన్, డీసీఎఫ్ శ్రీనివాసరావు, స్టేట్ బోర్డు ఆఫ్ వైల్డ్ లైఫ్ సభ్యులు పాల్గొన్నారు.

ఖమ్మం నగర టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కలాం కి ఘన నివాళి

రాజన్న సిరిసిల్ల, జులై 27 (నేటినిజం ప్రతినిధి): భారత అణు శాస్త్ర పితామహుడు దివంగత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి ఖమ్మం నగరంలో ముస్తాఫ నగర్ సెంటర్లో కలాం విగ్రహం వద్ద ఘనంగా నివాళులర్పించడం జరిగింది తొలుత కలాం విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ... ఈ దేశానికి, సమాజానికి కలాం చేసినటువంటి సేవలను కొనియాడారు.

భారతదేశ రక్షణ రంగాన్ని అగ్రభాగాన నిలిపిన మహోన్నత వ్యక్తి.. రాష్ట్రపతి పదవికే వన్నె తెచ్చిన మహనీయుడు, ఏపీజే అబ్దుల్ కలాం జీవితం మనందరికీ ఆదర్శం అని చెప్పారు. అబ్దుల్ కలాం కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసి వారిపై వున్న అభిమానాన్ని చాటుకున్న రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కి ఆమె ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, టిఆర్ఎస్ నగర పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, సీనియర్ నాయకులు ఆర్ జే సి కృష్ణ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహర్, మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీ ప్రసన్న, కార్పొరేటర్ కమర్తపు మురళి, ఎస్కె మక్బూల్, సిటీ గ్రంథాలయ చైర్మన్ ఆరిఫ్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు తాజుద్దీన్, నగర మైనార్టీ అధ్యక్షుడు షంషుద్దీన్, నగర పార్టీ ప్రచార కార్యదర్శి షకీనా, శమ్ము, ఇలియాజ్ పాషా, నర్సింహారావు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



భరతమాత గర్వించదగ్గ గొప్ప శాస్త్రవేత్త అబ్దుల్ కలాం

మహబూబాబాద్, జులై 27 (నేటినిజం ప్రతినిధి): మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండల కేంద్రంలో భారత మాజీ రాష్ట్రపతి, మిసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా గా ప్రఖ్యాతి గాంచిన డాక్టర్ అబ్దుల్ కలాం 7వ వర్ధంతి ని బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.బీజేపీ తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మానుకోట జిల్లా అధ్యక్షుడు ఒద్దిరాజు రాంచందర్ రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అబ్దుల్ కలాం భరతమాత గర్వించదగ్గ గొప్ప శాస్త్రవేత్త అని కొనియాడారు.అతి నిరుపేద కుటుంబంలో జన్మించిన కూడా ఎన్నో కష్టనష్టాలను భరించి పట్టదలతో ఉన్నత చదువులు చదువుకొని గొప్ప శాస్త్రవేత్త గాఎదిగి మిసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా గా ప్రఖ్యాతి పొందారు అని తెలిపారు. పేపర్ బాయ్ గా ప్రస్థానం మొదలెట్టి ధేశ అత్యున్నత పీఠం అయిన రాష్ట్రపతి పీఠం అధిరో హించిన అబ్దుల్ కలాం గారి జీవితం అందరికీ స్ఫూర్తిదాయకం ఆదర్శప్రాయమని తెలిపారు. పోఖ్రాన్ లో అణు పరీక్షలు నిర్వహించి భారతీయ శాస్త్ర వేత్తల సత్తాను ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి అబ్దుల్ కలాం అని తెలిపారు.మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి, అబ్దుల్ కలాం యొక్క ప్రతిభ, శాస్త్ర సాంకేతిక రంగాల్లో వారు చేసిన సేవలను గుర్తించి వారికి భారత రాష్ట్రపతి గా అవకాశం కల్పించి భారత దేశాభివృద్ధిలో వారిని భాగస్వాములను చేయడం జరిగింది అని తెలిపారు.అబ్దుల్ కలాం గొప్ప దేశభక్తుడు అని,ధేశ రక్షణ రంగంలో సైన్యానికి అనేక క్షిపణులను అత్యాధునిక ఆయుధ సంపత్తి ని అంది ంచారని, కలాం స్ఫూర్తితో నేడు అనేక మంది యువ శాస్త్రవేత్తలు తమ పరిశోధనలతో కొత్త కొత్త ఆవిష్కరణలు చేపడుతూ ప్రపంచంలో భారత్ ను నెఁబర్ వన్ స్థానం లో ఉంచేందుకు కృషి చేస్తున్నారు అని తెలిపారు.అబ్దుల్ కలాం గారి స్ఫూర్తితో ప్రధాని నరేంద్ర మోడీ దేశంలో అటల్ టింకరింగ్ ల్యాబ్స్ ను పాఠశాలల్లో ఏర్పాటు చేసి విద్యార్థులను యువ శాస్త్రవేత్తలుగా తయారు చేస్తున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు నియోజకవర్గ ఇన్చార్జి పెదగాని సోమయ్య, జిల్లా కార్యదర్శి పరుపాటి రాం మోహన్ రెడ్డి, 15వ వార్డు కౌన్సిలర్ కొలుపుల శంకర్,అలిసేరి రవిబాబు,బి.కుమారు ,ఆర్.రాజకుమార్, జి.వెంకటేశ్వర్లు,జలగం వెంకన్న, పి.యాకాంభరం,వినయ్ శర్మ, నూకల నవీన్,నర్సుబోయి ఫలపతి రాజ్,గంధం రాజు, నడిగడ్డ సందీప్,గట్ల భరత్,సిహెచ్ శ్రీనివాస్, సుబ్రహ్మణ్యం, సుమన్,మచ్చ ఉదయ్, అమిర్ తదితరులు పాల్గొన్నారు.

బొల్లు వెంకటయ్య కుటుంబాన్ని పరామర్శించిన జాతీయ హ్యూమెన్ రైట్స్ చైర్మన్ మంగళపల్లి హుస్సేన్

మహబూబాబాద్, జులై 27 (నేటినిజం ప్రతినిధి): పెద్ద వంగర మండలం చిన్న వంగర గ్రామంలో బొల్లు వెంకటయ్య (80) గత కొద్దిరోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం రోజున మరణించాడు. వారి కుటుంబాన్ని జాతీయ మానవ హక్కుల న్యాయ సేవా సంఘం అధ్యక్షుడు, మంగళపల్లి హుస్సేన్ తో పాటు పెద్ద వంగర మండల హ్యూమెన్ రైట్స్ చైర్మన్ కుమ్మరి రామ్మూర్తి పరామర్శించారు. వీరితోపాటు తొర్రూర్ డివిజన్ హ్యూమన్ రైట్స్ సభ్యులు రమేష్, యాసారపు భాస్కర్, ఏర్పుల మహేష్ , హరీష్, సోమారపు పర్షరాములు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల అవగాహన సదస్సు

కామారెడ్డి, జులై 27 (నేటినిజం ప్రతినిధి): విద్యార్థులలో సామర్థ్యాలను పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. సదాశివ నగర్ ఆదర్శ పాఠశాలలో జిల్లాస్థాయి ఉపాధ్యాయుల అవగాహన సదస్సు హాజరై మాట్లాడారు. తొలివెంట్టు పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థులందరికీ చదవడం, రాయడం, చతుర్వేద ప్రక్రియలు నేర్పించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించాలని చెప్పారు. ఆగస్టు 15 నుంచి అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో తొలిమెట్టు కార్యక్రమాన్ని అమలు చేస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలని సూచించారు. విద్యార్థులకు ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. విద్యార్థుల సంఖ్యను పెంచవలసిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా విద్యాధికారి రాజు, మండల విద్యాధికారి యూసెఫ్, ప్రిన్సిపాల్ భానుమతి, వైస్ ప్రిన్సిపల్ రాజశేఖర్, సమన్వయకర్తలు శ్రీపతి, గంగా కిషన్, వేణు శర్మ, బి జిల్లా రిసోర్స్ పర్సన్ లు సురేందర్, లింబాద్రి, హరి ప్రసాద్, జరీనా, మండల రిసోర్స్ పర్సన్ నందు రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆహ్వానం

త్యాగరాయ గానసభ సౌజన్యంతో
కలహంసి ఆర్ట్స్ & సత్యభారతి ఆధ్వర్యంలో
జన్మదిన సందర్భంగా
జాతీయ కవి, " భారత్ కళారత్న " డా. వడ్డేపల్లి కృష్ణ రచించిన
" మర్యాదరామన్న కథలు " గ్రంథావిష్కరణం
& వడ్డేపల్లి " కలహంసి " ప్రతిభాపురస్కార ప్రదానం
తేది : 31-07-2022, ఆదివారం సా. 6 గం.లకు
వేదిక : కళాసుబ్బారావు కళావేదిక, త్యాగరాయ గానసభ
ముఖ్య అతిథి : డా. వకుళాభరణం కృష్ణ మోహన్ గారు
(తెలంగాణా బి.సి. కమిషన్ చైర్మన్)
విశిష్ట అతిథి : బుర్రా వెంకటేశం IAS గారు
(బి.సి. సంక్షేమశాఖ ప్రధాన కార్యదర్శి)
గౌరవ అతిథి : ఉప్పల శ్రీనివాస గుప్త గారు
(తెలంగాణ పర్యాటక రంగ అభివృద్ధి సంస్థ చైర్మన్)
సభాధ్యక్షులు : కళా జనార్దనమూర్తి గారు
(త్యాగరాయగాన సభల అధ్యక్షులు)
ఆత్మీయ అతిథులు : దాసరి వెంకటరమణ గారు
(కేంద్ర సాహిత్య అకాడమి బాల సాహిత్య పురస్కార గ్రహీత)
బైస దేవదాసు గారు
(" నేటి నిజం " పత్రికాసంపాదకులు)
ప్రతిభా పురస్కారాల గ్రహీతలు
డా. తిరుమల శ్రీనివాసాచార్య గారు
(ప్రసిద్ధ రచయిత, దాశరథి పురస్కార గ్రహీత)
డా. ఎం. చిత్తరంజన్ గారు
(ప్రసిద్ధ లలిత సంగీత దర్శకులు, గాయకులు)
డా. మరింగంటి లక్ష్మణాచార్య గారు
(ప్రముఖ అనువాద రచయిత)
ప్రధాన కార్యక్రమానికి ముందుగా ప్రముఖ కవయిత్రి
శ్రీమతి శిష్ట్లా. మాధవి గారి నిర్వహణలో " సంక్షిప్త కవి సమ్మేళనం "
సమ్మాదయులందరూ ఆహ్వానితులే
వనం నరసింహారావు, కలహంసి ఆర్ట్స్ కార్యదర్శి | శ్రీమతి కళాశారద, త్యాగరాయ గానసభల కార్యదర్శి | గంజి సత్యనారాయణ, సత్యభారతి స్థాపక అధ్యక్షుడు

చరిత్రలో నేటినిజం

కం॥ బిందుగ-చలచిత్రమును-ప
సందుగ చిత్రించుచును సవనాళ్లుందై
అందమ్ముల నందించుచ
వందనములనొంద "కృష్ణ వంశి"కి వెనన్ !!

(జులై 28 కృష్ణవంశీ పుట్టిన రోజు...)

–రాధశ్రీ
సెల్: 9494481210

శ్రీ త్యాగరాయ గానసభలో సోమవారం ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు శ్రీ చంద్రశేఖర్ ఆజాద్‌గారిజయంతి సందర్భంగా నివాళులు అర్పిస్తున్న బొగ్గారపు దయానంద్, కళావి.యస్. జానార్దనమూర్తి, రమణ వెలమకన్ని, గుదిబండి వెంకటరెడ్డి, తంగిరాలచక్రవర్తి. సభలో ప్రసంగిస్తున్న రమణ వెలమకన్ని.

నేటినిజం
సాహితీ కెరటాలు
E-mail : netinijam93@gmail.com
website: www.netinijam.com
2 హైదరాబాద్ ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 గురువారం 28-7-2022

పుస్తక సమీక్ష

పైడిమర్రి వారి ప్రతిభకు పట్టం కట్టిన "రఘునందన్"

నేను స్కూల్లో చదివే రోజుల్లో 'ప్రతిజ్ఞని పదవ తరగతి వరకు కూడా క్రమం తప్పకుండా రోజుకో విద్యార్థి చేత చెప్పించేవారు. అందరూ ఎంతో శ్రద్ధగా స్పష్టంగా పలికే వారు ఈ ప్రతిజ్ఞని. కానీ దానిని ఎవరు రాశారు అనే విషయం మా గురువులు మాకు చెప్పలేదు. కార్పొరేట్ స్కూల్స్ వచ్చాక ఆస్కూళ్ళలో పెద్దగా చెప్పించేవారు కాదు. కానీ ప్రముఖ రచయిత రేపాక రఘునందన్



గారు ప్రతిజ్ఞని భారతమాతకి కానుకగా ఇచ్చి ప్రతి ఒక్కరిలో దేశభక్తి కాంక్షని రేకెత్తించిన పైడిమర్రి వెంకట సుబ్బారావు గారి జీవితాన్ని, ప్రతిజ్ఞలోని మానవీయ విలువల్ని ఎంతో అందంగా ఆవిష్కరించి "ప్రతిజ్ఞ రూపకర్త పైడిమర్రి" అనే పుస్తక రూపంలో తెచ్చి మనందరికీ కానుకగా ఇచ్చి పైడిమర్రి వారి ప్రతిభాపాటవాలను విను వీధుల్లో ఎగరవేశారు.

ఈ పుస్తక రచయిత రేపాక రఘునందన్ గారు మంచి విద్యావేత్త. తెలుగు మరియు హిందీ ఎం.ఏ., ఎంఫిల్., బి.ఎడ్. డిగ్రీలను విజయవంతంగా పూర్తి చేశారు. వీరు ఈ ప్రతిజ్ఞలో దేశభక్తి పరాయణతను, పైడిమర్రి వారి సాహితీ జీవిత విశేషాలను అద్భుతంగా అటు తెలుగులోను ఇటు హిందీ(భారత్ మేరీ మాతృభూమి హై)లోను ఆవిష్కరించి ప్రతిజ్ఞకు, రూపకర్తకు మరింత వన్నె తెచ్చారు.

మొదటి అధ్యాయం "వారసత్వ సంపద ప్రతిజ్ఞ"లో "దేశ సేవ కంటే దేవతార్చన లేదు" అనే ఈ గొప్ప వాక్యం దేశభక్తి ఔన్నత్యాన్ని ఎలుగెత్తి చాటుతుంది అంటారు రచయిత. ఇంకా భారత మాత దీవెనలు పొందడానికి సులభమైన దారి మనలోని దేశభక్తి అంటారు. అలాగే దేశభక్తి గురించి ఇంకా ఎన్నో వర్ణనలను ఈ అధ్యాయంలో చేర్చారు. భారతీయులకు ఆత్మస్థైర్యమే ఆయుధంగా బాధ్యతలను గుర్తుచేసే మధురమైన జ్ఞాపకంగా నిలుస్తుంది ఈ ప్రతిజ్ఞ అంటారు రచయిత. "పైడిమర్రి వారి బాల్యం, విద్యాభ్యాసం" అధ్యాయంలో ప్రతి మనిషిని సోదర భావంతో చూస్తూ గౌరవించడం, సంస్కారాన్ని విద్యార్థుల్లో పెంపొందించే ఈ ప్రతిజ్ఞ రూపకర్త పైడిమర్రి వెంకట సుబ్బారావు గారు నల్గొండ జిల్లాలోని అన్నపర్తి గ్రామంలో 1916 జూన్ 10న వెంకటరామయ్య, రాంబాయమ్మ పుణ్య దంపతుల ఇంట జన్మించారు. వీరికి చిన్న వయసులోనే తల్లి పురాణాలు గాథలను ఎంతోఅద్భుతంగా బోధించేవారు. అందుకే పైడిమర్రి వారు చిన్నతనంనుంచే తెలివితేటలతో చదువులో కూడా ఎంతో చురుగ్గా ఉండేవారంటారు రఘునందన్. వీరు సర్వమత సమ్మేళనాన్ని పాటించేవారంటారు.

'ప్రభుత్వ ఉద్యోగిగా పైడిమర్రి" అధ్యాయంలో ఖజానా శాఖలో చిరుద్యోగ చేరిన పైడిమర్రి వారు జిల్లా ఖజానా అధికారి స్థాయికి ఎదిగి నీతి, నిజాయితీకి మారుపేరుగా నిలిచారు అంటారు రచయిత. ఇంకా వీరు సహోద్యోగులను హాస్య చతురోక్తులతో ఆనందపరిచేవారు. ఇలా దేశానికి సేవ చేయడం ద్వారా స్వాతంత్రాన్ని రక్షించవచ్చని ప్రగాఢంగా నమ్మేవారు. "కుటుంబం" అధ్యాయంలో పైడిమర్రి వారి కుటుంబ సభ్యుల వివరాలు, వారి ప్రతిభాపాటవాలను రఘునందన్ చాలా చక్కగా ఆవిష్కరించారు. వీరు వెంకట రత్నమ్మని వివాహం చేసుకున్నారు. పైడిమర్రి వారికి ఇద్దరు కుమార్తెలు, ఇద్దరు కుమారులు. వీరు పిల్లలకి కూడా దేశభక్తి బీజాలను చిన్న వయసులోనే నాటారు. సంగీతం, యోగాలో మంచి నిష్ణాతులైన పైడిమర్రి వారు పిల్లలు నలుగురికి ఈ విద్యలను చాలా చక్కగా నేర్పించారు. ఇప్పుడు వీరి పిల్లలు, మనుమలు, మనుమరాండ్లు కూడా ఉద్యోగాల్లో ఉన్నత పదవుల్లో కొనసాగుతున్నారు. "వైద్యునిగా పైడిమర్రి" అధ్యాయంలో పైడిమర్రి వారి వైద్యరంగ ప్రతిభకు పట్టం కట్టారు రచయిత. వీరు కృషి, పట్టుదల, ఆత్మ విశ్వాసం, ఆత్మబలం వీటిని ఆయుధాలుగా చేసుకొని అన్నింటా రాణిస్తూ బహుముఖ ప్రజ్ఞాశాలిగా, బహుభాషా కోవిదులుగా వినుతికెక్కారు. యోగా విద్యని అందరికీ నేర్పించారు. వీరు ఆయుర్వేదం, ప్రకృతి వైద్యంతో ఎంతోమంది రోగులకు స్వస్థత చేకూర్చారు. ఎన్నో పరభాష గ్రంథాలను తెలుగులోకి అనువదించారు. ఇలా ఆయన సేవలు నేటి తరానికి ఆదర్శం అంటారు రచయిత.

భారతీయులందరూ నా సహోదరులు" అంటూ మానవజాతి జీవిత పరమార్థాన్ని ఉగ్గుపాలతో అవపోసన పట్టి తరతరాలకు చెక్కుచెదరని ప్రతిజ్ఞను వారసత్వ సంపదగా భారతీయులకు అందించారు అంటారు రచయిత. స్వాతంత్రం వచ్చాక సర్వమానవ సౌభ్రాతృత్వాన్ని, జాతీయ సమైక్యతను పెంపొందించిన గొప్ప రచన అంటారు రఘునందన్. "ప్రతిజ్ఞ ఎందుకు రాయాల్సి వచ్చింది" అధ్యాయంలో చైనా యుద్ధంతో కలత చెంది, చైనా చేసిన నమ్మకద్రోహానికి ఎంతో ఆవేదన చెంది పైడిమర్రి వారు భారతీయులలో మనోధైర్యాన్ని నింపాలనే తపనతో ఈ ప్రతిజ్ఞకు శ్రీకారం చుట్టారు. ఇలా శ్రీకారం చుట్టి జాతీయ సమైక్యతను, సమగ్రతను ప్రతి భారతీయునిలో పెంపొందే విధంగా "ప్రతిజ్ఞ"ను మనకి కానుకగా ఇచ్చారంటారు రచయిత. "పాఠ్య పుస్తకాలలో ప్రతిజ్ఞ ముద్రణ'' ఎలా జరిగిందంటే అనే అధ్యాయంలో అప్పటి శాసనసభ్యులు పైడిమర్రి వారి సన్నిహితులు తెన్నేటి వారు మరికొందరి సహాయంతో ఆనాటి ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానంద రెడ్డి గారి అనుమతితో 1964లో పాఠ్యపుస్తకాలలో ప్రతిజ్ఞను చేర్చారని రచయిత సవివరంగా చెప్పారు.

ఓ రోజు పైడిమర్రి వారి మనుమరాలు వారు రాసిన ప్రతిజ్ఞను వల్లె వేస్తుంటే విని ఆశ్చర్యానికి లోనై తాను దాచుకున్న ప్రతిజ్ఞ ప్రతి తెచ్చి చూసుకున్నారు. అంతా యథాతథంగా ఉండడంతో ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేసి ఇలా తొలిసారిగా "పాఠ్యపుస్తకాలలో ప్రతిజ్ఞను చూసుకున్న పైడిమర్రి వారు" అంటూ తాను కూడా ఆనందాన్ని వ్యక్తం చేశారు రచయిత. అలాగే "ప్రతిజ్ఞ వద్ద పైడిమర్రి పేరు" అధ్యాయంలో 2012లో ప్రతిజ్ఞ రచనకు 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వారి పేరు చేర్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తిని చేశారు ప్రముఖులు. ఇలా అనేకమంది

> చైనా యుద్ధంతో కలత చెంది, చైనా చేసిన నమ్మకద్రోహానికి ఎంతో ఆవేదన చెంది పైడిమర్రి వారు భారతీయులలో మనోధైర్యాన్ని నింపాలనే తపనతో ఈ ప్రతిజ్ఞకు శ్రీకారం చుట్టారు.

తెలుగు రాష్ట్రాల రచయితలు, అభ్యుదయ వాదుల కృషి ఫలితంగా 2015-'16 నుంచి ముద్రించే పాఠ్యపుస్తకాలలో ప్రతిజ్ఞ వద్ద పైడిమర్రి వారి పేరును చేర్చి వారి ప్రతిభకు పట్టం కట్టారు. అలాగే వీరి జీవిత చరిత్రను "భారత్ మేరీ మాతృభూమి హై" పేరుతో రఘునందన్ గారు హిందీలోకి అనువదించి ప్రతిజ్ఞను విశ్వవ్యాపితం చేశారు. అలాగే "ప్రతిజ్ఞలో కాలానుగుణంగా చేసిన మార్పులు" అధ్యాయంలో అందులో మూలభావం మార్పు చెందకుండా అంటే సామాజిక స్పృహ, భూతదయ అంశాలను దృష్టిలో పెట్టుకొని స్వల్ప మార్పులతో ఈ ప్రతిజ్ఞకు మరింత వన్నె తెచ్చారు అంటారు రఘునందన్.

"సాహితీ దిగ్గజం పైడిమర్రి" అంటూ వీరి సాహితి విశేషాలను సాహితీ పూతోటలో అందంగా విరబూయించారు రచయిత. బహుభాషా కోవిదులైన పైడిమర్రి వారు ఇతర భాషల్లో ఎన్నో రచనలను తెలుగులోకి అనువదించి పరభాష రచయితలకు చక్కని గుర్తింపుని ఇచ్చారు. " దౌతి- నౌలి, ప్రకృతి వైద్యం, యోగ దర్శనం, జీవిత మహా పథం, అదృష్ట కవచం, కాలభైరవుడు నవల, బాల రామాయణం, అమృతవాహిని... " లాంటి ఎన్నో ఆణిముత్యాలాంటి రచనలను సాహితీప్రియులకు అందించిన పైడిమర్రి వారి సాహితీ పరిమళాల్ని చాలా చక్కగా తెలియజేశారు రచయిత. ఇంకా ఈ రచనలో "పైడిమర్రి గుర్తింపు కోసం, క్లుప్తంగా, భారతీయుల మదిలో పైడిమర్రి, మన పైడిమర్రి..." లాంటి ఎన్నో అధ్యాయాలు పాఠకుల మదిని దోచుకున్నాయి. ఇంకా ఈ రచనలో పైడిమర్రి వారి కుటుంబ సభ్యులు వీరిపై కురిపించిన అభిమాన ధనాన్ని వారి మాటల్లోనే మనకి చాలా చక్కగా వారి వారి ఫోటోలతో సహా తెలియజేశారు. అలాగే వీరి జీవిత విశేషాలు సంబంధించిన చక్కని ఫోటోలని కూడా ఏర్చి,కూర్చి మన కళ్ళ ముందు కదలాడుతున్నట్లుగా పొందుపరిచి ఈ పుస్తకాన్ని ఎంతో అందంగా మలిచి పాఠకులకు, రచయితలకు కానుకగా ఇచ్చారు రఘునందన్ గారు. ఈ పుస్తకం ప్రతి ఒక్కరూ తప్పక చదవవలసిన అరుదైన మంచి పుస్తకం.

ఈ రచయిత ప్రతిభకు గుర్తింపుగా ఎన్నో పురస్కారాలను అందుకున్నారు. ఆకాశవాణిలో ప్రసంగాలకు బహుమతులు, ఎస్.ఆర్.డి. సుబ్బయ్య మెమోరియల్ పురస్కారం, కృష్ణాజిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం, ఆల్ ది బెస్ట్ అకాడమీ నుండి విద్యా ప్రతిభా పురస్కారం, ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక శాఖ వారి పురస్కారాలను సొంతం చేసుకుని పురస్కారాలకే వన్నె తెచ్చిన శ్రీ రేపాక రఘునందన్ గారికి అభినందన మందారమాలలు.

పుస్తక వివరాలకు - రేపాక రఘునందన్, తిరువూరు, ఖమ్మం జిల్లా-521235. ఫోన్ నెంబర్.9440848924

- పింగళి భాగ్యలక్ష్మి
9704725609

స్వయంజీవి

"ఉతజలపూరితంబులగు
నూతులు నూరిటి కంటే"
నిన్నటి ఆదికవి కవిత్వ సుగంధాన్ని
అక్షరాలకు కళాయి పూసినోన్ని
మాటకు ప్రాణమిచ్చే రేషమున్నోన్ని
నేటి ఆదికవి సోమన్న దేశీ మడిలో
కవిత్వం నారు అలుకుతున్నోన్ని
మాటను మన్నించి గౌరవించి
మాటకోసమే రాజ్యాలు సామ్రాజ్యాలు
దారప్పొగులా వూదిన
రీతి రివాజులో ఉక్కూ ఉంగాడి నోన్ని
మంచికి విధేయుణ్ణి,
మనిషి తనానికి భవదీయుణ్ణి
నా చేతులతో నేనే కొట్టుకునే
సొంత డబ్బాలు గంటలు లేనోన్ని
ఒకరి దీపం వెలుగులో
జాడ వెతుక్కునే గుణం లేనోన్ని
నీతిమాలిన జీవితాన్ని
క్షణ మైనా భరించని వాణ్ణి
ఒకరు ఛీ.. అని ఒకరు ఛూ ..అని
తనమొఖం మీదే ఉమ్మేసుకుని
తిరిగేంత దిగజారని వాణ్ణి
పనిగట్ల చేతులిచ్చిన వృత్తి కళాకారున్నీ
ప్రపంచం గుర్తించిన నకాషీ కార్మికుణ్ణి
గడియైనా ఇరాము ఎరుగని
గంటల ముల్లును
నా సత్తువతో రోజూ సరికొత్త
బతుకు దివ్వెని వెలిగించు కునేటోన్ని
నిత్యనీ ఫ్యాక్టరీ చక్రాన్నీ
యంత్రాలకు నెత్తుటి గ్రీసుని
ఆత్మాభిమానం తప్ప
ఎవరి సానుభూతి చినుకులకు
దోసిలి పట్టని వాణ్ణి
ఈ చేతులు పనికి అలవాటు పడ్డాయే కానీ
అడుక్కోవడానికి కాదు
నడుము వంచి బాంచన్ అనడానిక్కాదు
నేను స్వతంత్రుణ్ణి
స్వయం జీవిని.



-డా. ఉదారి నారాయణ
9441413666

ఋషిగా మార్చే దిశలోనే!

ఏ సముద్ర గర్భమూ
నిశ్చలంగా ఉండదు.
మనిషి జీవితంలా
పైన తరంగ సుందరం
లోన సునామీల సందడి.

స్థితప్రజ్ఞత ఓ మిథ్య
'మహాత్మా' ఓ బిరుదు!
వేదికలపై వెలిగినంత కాలమే
ఈ 'మహా.. మహా'లన్నీ
మనిషికి
మెడలను అలంకరించే 'వీర తాళ్లు'
శిరస్సుకు తగిలించే కిరీటాలు!.

పసికట్టలేదు ఏనాటికీ
ఏ మనిషి
మనస్సు లోతుల్ని.
అరిషడ్వర్గాల్ని సంపూర్ణంగా
అణచ గలిగే శక్తి ఉండడం
నూటికి నూరు పాల్లు అతిశయోక్తి.
మనిషి మనిషే ఎప్పుడూ!
సమాధిలోకి వెళ్లే వరకు
మనిషి వెంటే అన్నీ.
జీవితం కాదు
సదా మైదాన యానం.
ఆదర్శ స్థితిగతులు
అందమైన ఊహల ఆరోహణలు.

సాధ్యమా 'ఋషిత్వం'
రక్త మాంసాలున్న మనిషికి?
పురాణాలు ఘోషిస్తున్నాయి
కోప తాపాలు ఋషులకూ సహజమని.
చెట్టు చెట్టే..
వేపదైనా, వెంపలిదైనా.
'నేను' మేల్కొని ఉన్నంత కాలం
మనిషి మనిషే!
ఏ ప్రవచనాల ప్రయత్నమైనా
ఆ 'మనిషి' ని
ఋషిగా మార్చే దిశలోనే!

-ఆచార్య కడారు వీరారెడ్డి
9392447007

మౌనం

ధ్వని రాహిత్యమే మౌనం....
కానీ మౌనంలోనూ
మాటలు ఉన్నాయి...
అవి నిర్దిష్టమైన భాషకు
చెందకపోయినా...
వాటి తరంగాలను ఒడిసిపట్టగల
హృదయానికి వినిపిస్తాయి..

- వి. మంగతాయారు
సెల్: 9949278488

స్నేహదాహం

మీరంతా
నా జీవనబంధానికి మూలాలు
ప్రపంచజ్ఞానమే లేనప్పుడు
ఎడారిలో ఒయాసిస్ లు
మీకు నేను పరిచయమయినంతగా
నాకూ మీరు తెలుసనుకుంటాను
మనం మళ్ళీ కలుస్తామోలేదో కానీ
మీ జ్ఞాపకాలగంధాన్ని హత్తుకుని
ముందుకు నడుస్తాను
నా కంటితడిలోని
ఆనంద విషాదాలను
మీరుగాక ఇంకెవరు అనువదించుకుంటారు
కాలం కమ్మేసే తెరలమధ్య
మీ ఏకాంతక్షణాలలో
ఒక మౌనదృశ్యంలా ఉదయిస్తాను.
ఒంటరిగానే దాటిపోవాలనుకుంటున్నా...
నాఅనుభూతులు..
ఆలోచనలు ఊరుకోవటంలేదు.

రాయటానికి దాహార్తితో ఉన్నానుకదా..
తీరని మిత్ర ఋణం కొంతయినా
తీర్చుకునే ప్రయత్నమే ఈ అక్షర గుచ్ఛాలి
వీటిని ఒక పేజీనిండా విరియజేస్తాను
ఈ పదాలలోంచి
మిమ్మల్నందర్నీ చూస్తుంటాను
నా స్నేహదాహాన్ని ఇలా తీర్చుకుంటాను.

-డా. సి. భవానీదేవి
9866847000

నిజామాబాద్ రైల్వే స్టేషన్!

నిజామాబాద్ రైల్వే స్టేషన్!
ముంబయి తెలంగాణా మధ్య వారధి
పొట్ట కూటికై వెళ్లిన వలస జీవుల పెన్నిధి
శ్రమ జీవులను మాతృరాష్ట్రంతో కుట్టే దబ్బునం
స్టేషన్‌లో స్వాగతం పలికే ఆత్మబంధువు
తమ వారిని చూడాలని ఉవ్విళ్లూరే వారిని
ఆప్యాయతతో అక్కున చేర్చుకునే స్థావరం
అలాగే వారి తిరుగు ప్రయాణంలో
"మల్లెప్పుడస్తావు బిడ్డా" అనే కన్నీటి కడలి
అంతే కాదు ఇతర రాష్ట్రాల వలస పక్షులకు
వారి మాతృరాష్ట్రాల మధ్య అనుసంధాన కర్త
ప్లాట్ ఫారంపై గత రెండేళ్లుగా
మూత బడిన పుస్తకాల షాపును చూస్తూ
మూగగా రోదించే సున్నిత మనస్విని
ఒకప్పుడు మన్మాడ్లో
రైలు మారే తిప్పలు
తప్పించి "దేవగిరి" ని
రప్పించిన ఘనాపాఠి
తెలంగాణ వలస జీవుల జీవనాడి.

-అంబల్ల జనార్దన్
సెల్:8850349858

గుంటూరోలం

మనిషి ఎత్తును చూసి
మురిసిపోతే ఎలా?
మనసులోతును
మధించాలి కదా.

విజయం వరిస్తే
ఊరేగింపు
విధులు ఆరంభిస్తే
ఆరగింపు.

వ్యక్తిగతమైతే
వైరం
సామూహికమైతే
సంగ్రామం.

-గంటా మనోహర్‌రెడ్డి
సెల్:9949992964

అమె అనుభూతుల కొలమానం 'కాలం కదలికలు'..!

కాలం అంటేనే..ఓ నిరంతర ప్రవాహం. విశ్వం ఆవిర్భవించక ముందునుంచే కాలం ఉనికి కదలికా ఉంది. ఇది సమస్త జీవకోటి గతి గమనాలని నిర్దేశించే మహేంద్రజాలం.

కనబడదు గానీ కాలానికి వేన వేల కళ్ళు పుడమిపై జరిగే సమస్త కార్యకలాపాలకు ప్రత్యక్షసాక్షి కాలమే. దాని క్రీగంట లోనే మన కష్టసుఖాలు సిరిసంపదలు వియోగ విలాపాలు మంచిచెడులు ప్రేమాభిమానాలు అన్నింటినీ నింపుకుని అన్నీ మిళితమై ప్రయాణిస్తూనే ఉంటుంది.

ఇంతటి అమూల్యమైన కాలాన్నీ అందలి ఘటనలని ఏర్చి కూర్చి కవిత్వంగా మలిచారు ప్రముఖ కవయిత్రి శ్రీమతి గిడుగు లక్ష్మీదత్ గారు 'కాలం కదలికలు' అంటూ..

మునుపెందరో కవులు కాలాన్ని తమ తమ కలాలతో గాలమేసి పట్టినా ఎవరి ప్రత్యేకతా వారిదే,ఎవరి శైలీ వారిది, ఎవరి అనుభూతీ వారిదే, ఎవరి ఉద్వేగాలు వారివే..

' కాలాన్ని నిద్రపోనివ్వను' అంటూ తన కలాన్ని కాలంతో అనుసంధానించి నిరంతరం కవిత్వీకరిస్తూనే ఉన్నారు ప్రఖ్యాత కవి ఆచార్య యన్.గోపి గారు.

కాలం అనే మాటే తనతో కవిత్వం రాయించింది అంటున్నారు లక్ష్మీ గారు. "లిప్తపాటు కాలాన్ని వృధా పరచకుండా/

ప్రతీ క్షణాన్ని చేతులారా చేదుకోవాల్సిందే" నాంటూ వారి అనుభవాల్లోంచి మృధు మధుర భావాలని వ్యక్తం చేస్తున్నారు. ఇంతకుముందు వీరు వెలువరించిన వారి మూడు గ్రంథాలకు కాలాన్ని ఆధారంగా చేసుకునే అపురూపంగా పేర్లని అద్దుకున్నారు.

కాలం మెరుపులు,కాలం తెరలు, కాలం కానుకలు అంటూ..

ఇప్పుడు వారి అనుభూతులతో కాలాన్ని కదిలిస్తున్నారు లక్ష్మీ గారు.

నిజానికి కాలం మనకు కొత్తదేమీ కాదు, కాలానికే మనం కొత్త,నిరంతరం కాలం ముందు సాగి పోయే బాటసారులం మనం.

"చరిత్రలో చర్విత చరణం
ధరిత్రిలో తరతరాల సంబంధం
అది జన్మజన్మల అనుబంధం
ఇది తల్లి పేగు రాగ బంధం" అన్నారు ప్రఖ్యాత సాహితీవేత్త యక్కలూరి శ్రీరాములు గారు వారి ముందు మాటలో..!

ఈ గ్రంథాన్ని కవయిత్రి వీరికే అంకితమివ్వడం మరింత వెలుగులను పంచినట్ల యింది.

జీవితాలకు స్ఫూర్తి నింపేవి,ప్రేరణ వాక్యాలుగా నిలిచేవి ఈ పుస్తకంలో ఎన్నెన్నో..

ఓ కవితలో లక్ష్మీ గారు ఇలా అంటారు

"స్వప్నాలంటే నిద్రించినప్పుడు వచ్చేవి
మాత్రమే కావు /భవిష్యత్ బాగుకై
కలలుకనే ఆలోచనలు/స్వప్నాలు
బద్ధలైనంతమాత్రాన నువ్వు కోల్పోయేదేమీ
లేదు/ ఏ గ్రహపాటో మనసుని గాయ
పరిచినా /తేరు కొని నిలబడాలం టారు"
ఇప్పుడీ ఉత్తేజకర వచనాల ఆవశ్యకత నేటి రోజుల్లో ఎంతైనా ఉంది.

సాధారణ వాక్యాలకు భిన్నంగా కొంత నిగూఢతని కలిగి మనసును రంజింప చేస్తూ చెప్పేదే కవిత్వం.మన లోకి వెళ్ళిన విషయం మన దైన తనాన్ని అద్దుకుని వినూత్నంగా విడుదల చేస్తే అదే కవిత్వం.

ప్రాచీన కాలం నుంచీ నేటి వరకూ సాహితీ ప్రక్రియల్లో మహిళల సంఖ్య చాలా తక్కువ ఏ సాహితీ సమావేశ వేదికలమీద చూసినా ఒకరో ఇద్దరో అసలు లేకుండానే కనబడతాయి.

మరి దానికి కారణం వాళ్ళకి అంతటి ప్రతిభా పాఠవాలు లేవనీ కావు. వాళ్ళ చుట్టూ అల్లుకున్న ఇల్లూ , ఇంటి పనులూ, భర్త పిల్లలు, కార్యాలయాలు అందులోనే తలమునకలై తనను తాను పట్టించుకునే తీరిక ఆమెకు లేకుండా పోతుంది. కాబట్టేతనను తాను తగిన విధంగా ఆవిష్కరించుకోలేక పోతోంది..

ఇక ప్రతి స్త్రీ అలాంటి ఒక అమ్మనే అమ్మకున్నన్ని పనులూ,బాధ్యతలు ఇంకెవరికీ ఉండవు

'అమ్మ అనేకం' అనే కవితలో.. అమ్మనీ అమ్మ దినచర్యనీ కళ్ళకు కట్టినట్టు ఆర్ద్రంగా అభివ్యక్తం చేశారు కవయిత్రి.

"సూర్య కిరణాల కన్నా మునుపే/ తన కాంతి తోరణాలతో / ఇల్లంతా అలంకరిస్తుంది/ బెత్తం పట్టని గురువైతుంది/ పిల్లల పంటికింద కుర్ కుర్ అవుతుంది / చిదిమిన దీప మవుతుంది/ జాబిల్లయి వెన్నెల పంచుతుంది/ సిరిమల్లెయి పరిమళాలు పంచుతుంది. కాలం గురించి ఎన్ని కథలనీ కదలికలను వినిపించినా మరెన్ని మెరుపులను పూయించినా వారు చెప్పే తీరు ఔరా..! అనిపించక మానదు.

"కాలమా..! మోడయిన చెట్టును చిగురింప చేస్తావు/ ఎండిన బీడుకు హరితవర్ణాలద్దుతావు/ చిట్టి చీమకు నూకలందిస్తావు /మరి నాపై ఎందుకింత కినుక చూపి అకాలాన్నందిస్తావ్ " అంటూ ఆక్రోషంగా ఆవేశంగా అర్థవంతంగా..ని లదీస్తారు

కవులూ,రచయితలకు కాగితమూ కలమూ కనబడితే చాలు వారిలో కదలాడే భావాల విత్తనాలను వెదజల్లేందుకుఉబలాటపడతారు.. లక్ష్మి గారు కూడా ఎంత అందంగా మొదలెట్టారో..

"అవి తెల్ల కాగితాలే కావచ్చు కానీ/ నన్ను రా.. రమ్మని పిలిచే నేస్తాలు/ నా భావాలకి నడకలు నేర్పి నా అక్షరాలని అడుగులు వేయించే రస్తాలు అంటారు. అన్నట్లు ఈ రోజుల్లో ఆ అనుభూతి కొరబడుతుంది కాలంతో వచ్చిన సాంకేతిక పరిజ్ఞానం వల్ల కాగితాలపై రాసే అలవాటు రోజురోజుకూ తగ్గిపోతోంది ఇది ఒకందుకు మంచిదే నేమో! చెట్లను కాపాడిన వాళ్ళం అవుతాం కూడా..

ఇక సంతకాల గురించయితే మనకు బాగా తెలుసు. ఈ తేనె సంతకాలే ఎప్పుడూ విని ఉండం, ఆ పేరే ఎంత మాధుర్యంగా ఉంది ఇక ఆ కవిత్వం కూడా అంతే మత్తుగా గమ్మత్తుగా ఉంది.

"నీరెండల నడుమ ఆకాశంలో ఇంద్రధనస్సు చేసే అద్భుతం/ తేనె సంతకం అంటారు

అవును అది ఎంతటి భావుకత ..!? పసితనాన అమ్మ చేసేది మొదటి తేనే సంతకం/ యవ్వనంలో సహచరుని తొలిముద్దు తేనే సంతకమే/ అంటారు జననమరణాల నడుమ

మిగిలేది /ఆ సంతకాలు జ్ఞాపకాలే అంటారు.

నిజమే కదూ

కొన్ని పరిచయాలు కవితలో వ్యక్తుల నడుమ అల్లుకునే బంధాలు ఎలా సాగిపోతాయి అందంగా చెప్పారు." కొన్ని పరిచయాలు రైలు పట్టాల్లా సాగిపోతాయి/ మరికొన్ని పూపొదల్లా అల్లుకుంటాయి/ మరికొన్ని ఏ సమయానా గతించనివి"అంటారు మన జీవితాలను అవలోకనం చేసుకుంటే తప్పకుండా అవి అగుపిస్తాయి.

ఇకపోతే కాలం గురించి అందులోని మార్పును గూర్చి మనం వెతికేది క్యాలెండర్ లోనే

"క్యాలెండర్ అంటే /రానున్న కాలానికి విషయ సూచిక/ ఆశావగతానికి పీఠిక/ గతాన్ని తుడిచిపెట్టేసే ఓ మధూలిక/ దుర్ముహూర్తాలు దరికి చేరనివ్వని ఓ ప్రహేళిక అంటారు.

ఇలాంటి ఎన్నో సున్నితమైన కొత్తవైనా ఎదను మీటే భావనలను కవయిత్రి అద్భుతంగా ఒడిసి పట్టుకున్నారు. వీరి కవితాశైలి సాధారణ పాఠకులకు కూడా ఇట్టే చేరిపోతుంది.

కవిత్వానికి ఎల్లలూ పరిధులూ ఉండవు రవి గాంచని చోటు కూడా కవి పరికిస్తాడు.

కవి ఏదైతే అనుభూతిస్తాడో ఆ తాత్వికతను కవిత్వంగా విడుదల చేస్తాడు చేయాలి అది ప్రేమ, శృంగారం, విప్లవం, ఉద్యమం ఏదైనా కానీ సమయ సందర్భాన్ని, స్థితిని బట్టి వెలువరిస్తూ ఉంటాడు ఆ అనుభవానికి అక్షర రూపం ఇస్తేనే అది ప్రపంచానికి చేరే అసలైన కవిత్వం.

వీరు కనబడే వస్తువుల కన్నా కనబడని భావనలను అనుభూతించి అక్షరీకరించారు.

దీంట్లోని ముందు మాటలు కవయిత్రి భావాలను ఒడిసిపట్టి 'కవిత్వమే తానై తానే కవిత్వం అయ్యిందంటూ' విశ్లేషిస్తూ పాఠకులను వేలు పట్టి పుస్తకాల్లోకి నడిపించుకునేలా ఉంది.

ఇక కాలం గురించి ఎవరెంత వెళ్లించినా మరెంత వివరించినా ఎంత కవిత్వీకరించినా ,ఇంకా మిగిలే ఉంటుంది చెప్పాల్సింది.

ఇలాంటి రచనలు ఇంకా ఇంకా వ్రాస్తూ తన జీవితాన్ని సాహితీ సేద్యం తో గడపాలని కోరుకుంటూ గిడుగు లక్ష్మీదత్ గారికి అభినందనలతో..!!

ప్రతులకు:
గిడుగు లక్ష్మీదత్
9573993379

-నాంపల్లి సుజాత
9848059893

పుస్తక సమీక్షలు

అన్నదాత వెతలకు అద్దం పట్టే కావ్యం



బహుముఖ ప్రజ్ఞా శాలి .. కవి, రచయిత ,జానపద గాయకులు ,ధ్వన్యనుకరణ కళాకారులు , వ్యాఖ్యాత , గండపెండేరం గ్రహీత , స్నేహశీలి . .. డా. శ్రీనాథ్ గౌడ్ గారు సాహిత్య , సంగీత సామాజిక రంగాల్లో తమ ప్రతిభా పాటవాలతో అందరికీ చేరువైనారు . .. సాహిత్య కిరీటి , కవిగాయక శిరోమణి,తెలుగు భాషా భూషణ్ , బహుకళా కోవిదుడు వంటి బిరుదులను సొంతం చేసుకున్న

శ్రీనాథ్ గౌడ్ గారు నాకు మంచి మిత్రులు... సంగీత సాహిత్య సుధా వాహిని సంస్థ ద్వారా గత ఇరవై ఐదు సంవత్సరాలుగా తమ గ్రంథాలను వెలువరిస్తూ ... సాహిత్య సృజనను చాటుకుంటున్నారు . లఘు కవితలు, దీర్ఘ కవితలు , వచన కవితలు, ఛందోబద్ధ పద్యాలూ .. భక్తి గీతాలు , వ్యాసాలు , గీతాలు వంటి వివిధ రూపాల్లో గ్రంథాలను వెలువరించిన అనుభవం ఆయనకు వుంది . మూడు దశాబ్దాలకు పైగా కళాకారుడిగా ఇరవై ఐదు సంవత్సరాలుగా సాహితీ కారుడిగా...ఆంగ్లం, తెలుగు , హిందీ భాషల్లో పట్టున్న వ్యక్తిగా పేరొందిన శ్రీనాథ్ గౌడ్ గారు విభిన్నమైన రీతిలో రచనలు చేయడంలో నేర్పరి . ఆయన ఆడియోలు, వీడియోలు రూపొందించడం వందలాది కళా ప్రదర్శనలు చేయడం విశేషం .

సామాజిక చైతన్యం కోసం సదా ఆరాటపడే కవి శ్రీనాథ్ గౌడ్ గారు తమ అంతరంగంలో గుట్టుగా , గుట్టగా కదలాడే భావతరంగాలను వివిధ ప్రక్రియల్లో ఇంతవరకు 19 గ్రంథాలను ప్రచురించి.. కవ

రావిశాస్త్రి రచనా ఔన్నత్యం

తెలుగు భాషలో రచనలు చేసిన మహా రచయితల్లో రాచకొండ విశ్వనాథ శాస్త్రి (రావి శాస్త్రి-1922-1993) గారు ప్రముఖులు. తెలుగు సాహిత్యంలో ఆయన సృష్టించిన ఒరవడి, తీరు, తెన్ను సాహిత్యం ఉన్నంత వరకు అజరామరమై నిలిచిపోతాయి. రావిశాస్త్రిగారు ఆంధ్రదేశాన పుట్టటం తెలుగు వారి అదృష్టమని, ఆయన దురదృష్టమని అంటారు. ఇది నూటికి నూరు పాళ్ళు నిజం! యూరోపులో గాని ప్రత్యేకించి ఇంగ్లీషు దేశాన పుడితే ఆయన షేక్సిపియర్ అయ్యేవాడు. మార్క్‌ట్వయినో మరో టాల్ స్టాయి, గోర్కి అయి గౌరవాన్ని అందుకునే వాడు.

కథ, నవల, నాటకం వ్యాసం ఉపవ్యాసం ఆయన ప్రయత్నించని సాహిత్య ప్రక్రియ తెలుగులో లేదు అంటే అతిశయోక్తి కాదు. మనసు ఉప్పొంగో, లేక కృంగో రాసుకున్న ఆయన డైరీలు స్నేహితులతో ఆయన మనసు పంచుకున్న ఉత్తరాలు కూడా తెలుగు సాహిత్యంలో భాగమై మన్ననలందు కుంటున్నాయి. అందుకే ఆయన్ను 'మహా రచయిత అనవచ్చును. సామాన్య ప్రజానీక, శ్రామిక వర్గ ప్రతినిధియై, వారికి జరుగు తోన్న అన్యాయాన్ని, వారు అణచివేయబడే తీరునీ, కన్నులకు కట్టినట్టుగా, నేరుగా గుండెలకు తాకేలా వ్రాసారు. ప్రభుత్వం సంపన్నుల చివరికి విద్యాధికులు కూడా ఈ వర్గ దోపిడికి పూనుకోవటం ఆయన్ను కలిచివేసింది. భూస్వాములు, సంపన్నులు అధికారులు, డాక్టర్లు-వీరందరూ అట్టడుగు వర్గాల వారిని ఎలా దోచుకుంటున్నారో ఎత్తి చూపుతూ నిరసిస్తూ తనదైన తను మాత్రమే వ్రాయగలిగిన సాహిత్యాన్ని రావిశాస్త్రిగారు సృష్టించారు.

రాచకొండ వీర వెంకట విశ్వనాధశాస్త్రి (రావిశాస్త్రి) జననం 30వ జులై 1922న శ్రీకాకుళం వారి జన్మస్థానం తలిదండ్రులు సీతామహాలక్ష్మి, నారాయణమూర్తి. ఒక అన్న ఇద్దరు తమ్ముళ్ళు ఒక చెల్లి. పేద కుటుంబం, పెద్ద కుటుంబం. చిన్న చిన్న కోరికలు అవి తీరకపోవటాలు, చుట్టూ తమ సమాజం లోనే ఉన్న సంపన్న వర్గం వారి జీవన సరళి శాస్త్రిగారి లేత హృదయాన్ని గట్టిగా గాయపరిచింది. Poverty makes people lose right of the larger perspective. gt makes them small, mean,and wreched అని ఒక చోట రాసుకున్నారు. పేదరికానికి కారణమైన ప్రతిదాన్ని అసహ్యించుకున్నారు.

> **తెలుగు సాహిత్యంలో ఆయన సృష్టించిన ఒరవడి, తీరు, తెన్ను సాహిత్యం ఉన్నంత వరకు అజరామరమై నిలిచిపోతాయి.**

ఎత్తిచూపారు. తన అసంపూర్తి కథ 'ఏడో చంద్రుడు'లో ఇది గమనించవచ్చు.

మొదటి ప్రపంచ యుద్ధం ఆయన పుట్టిన్నాటికే ముగిసింది. యుద్ధానంతరం తలెత్తిన స్వార్థం యూరోపు దేశాల్ని అతలా కుతలం చేసింది. ఫలితంగా వలసదేశాల సంస్కృతి మరింతగా ప్రవంచంలో వేళ్ళూను కుంది. బలహీనులు మరింతగా నలిగిపో యారు. 'అలగా జనం' అని పిలవబడే ఈ అట్టడుగు వర్గాల ప్రజలు తెగువ, ధైర్యం కనబర్చితేనే మనుగడ అని విశ్వసించారు. ఇదే విషయాన్ని తన తన నవల 'అల్ప జీవి'లో సుబ్బయ్య పాత్ర ద్వారా చెప్పారు. తర్వాతి కాలంలో రాసిన 'రత్తాలు- రాం బాబు' నవలలో చెప్పారు. జైలుకి వెళ్ళారు. చిన్ననాడే అంటే 13ఏళ్ళ వయస్సులోనే రాయటం ప్రారంభించిన శాస్త్రిగారికి రెండు ప్రపంచ యుద్ధాల మధ్యకాలం, ఆ తర్వాతి కాలంలో వచ్చిన దేశ స్వాతంత్ర్యం, మత కల్లోలాలు ఆయన్ను కలిచివేసాయి. **'దెయ్యాలకు ద్వేషాల్లేవు'** అను కథలో మనుషుల కంటే దెయ్యాలే నయం. వాటికి కోపతాపాలు, ఈర్ష్యా ద్వేషాలుండవు అన్న అభిప్రాయం వ్యక్తం చేసారు. వీరి మొదటి కథ **'దేముడే చేసేడు'**. 1938లో **'వినోదిని'** మాస పత్రికలో ప్రచురించబడింది. స్వాతంత్ర్యానికి పూర్వం మిలటరీ ఎకౌంట్స్ విభాగంలో పనిచేసి దేశంలోని ప్రముఖ పట్టణాలు తిరిగారు. 1949లో 'లా' పాసయ్యారు. 'లా' ప్రాక్టీసులో గడించిన అనుభవాలను ప్రోది చేసుకుని **'కోర్టుకు రాని సాక్షులు', 'విలువలు'** లాంటి కథలు రాసారు. ఈ సమయంలో వ్రాసిన **'మెరుపు మెరిసింది'** కథ ఆయనలోని versatality కి నిదర్శనం. చిన్ని చిన్ని వాక్యాలుతో పడుచు పిల్ల నీరజ టీచర్ బీదరికం, వర్షంలో లిఫ్టు ఇచ్చిన పద్దెనిమిదేళ్ళ పడుచు పిల్లాడితో ఊహలు, పదిహేను ఏళ్ళ తర్వాత అదే కారు ఆగకుండా ముందుకు పొయ్యి ఇద్దరు పడుచు పిల్లలకు లిఫ్టు ఇవ్వటం కథా శిల్పంలో ఓ క్రొత్త ప్రయోగంగా చెప్పుకోవచ్చును.

కారణం తెలీదు కాని రావిశాస్త్రిగారు మొదట తన పేరుతోనే రచనల్ని ప్రచురించు కున్నా, తర్వాతి కాలంలో **'జాస్మిన్', 'కాకి', 'కాంతా కాంత'** అని కలంపేర్లు పెట్టుకు న్నారు.

1950 నుండి 1975 మధ్యకాలం శాస్త్రిగారి సాహిత్య చరిత్రలో చెరగనిదిగా భావించవచ్చును. ఈ సమయంలోనే శాస్త్రిగారు మనిషిలో ఉండే అనవసర భయాలు, సంకోచాలు (కార్నర్ సీటు), ఎంతగానో ఇష్టపడే జరీఅంచుతెల్ల చీరలో విశాలాక్షి పాత్రను సృష్టించారు. బాధ్యతగానే రాయాలనుకుని తన ఆవేశానికి అనుగు ణం గా కళాకౌశలాన్ని ఇనుమడింపచేసే 'ఆరు సారాకథలు' వ్రాసి తన స్నేహితుడు శాతు సింహాచలం అనే పళ్ల డాక్టరుకు అంకిత మిచ్చి తన సహృదయతను చాటుకున్నారు. ఈ దశలో శాస్త్రిగారు పేదరికాన్ని, దైన్యాన్ని, చూపవలసిన ధైర్యాన్ని చాలా దగ్గరగా చూసారు. చూపారు. పేదరికంలోని ఒత్తిడికి మను షులు ఎలాలొంగిపోతారో, నిలద్రొక్కు కోవటానికి మార్గాలేమిటో తెలిపారు. **'ఆరు సారా కథలు'** శాస్త్రిగారి రచనల్లో Magnum Opusగా పేర్కొనవచ్చును.

శ్రీశ్రీగారికి దగ్గరయి, ఆయన కవితలో ప్రకటించిన 9 బుక్కులకు 9 కథలు వ్రాసారు. ఇందులో చివరి కథ గుర్రపు కళ్ళెం. కథగా మొదలయ్యి తర్వాతి కాలంలో **'గోవులొస్తున్నాయి జాగ్రత్త'** నవలగా మారింది. కథను కథగా చెప్పి తర్వాతి కాలంలో మారిన ఆలోచనలకు అనుగుణం గా మార్చటం శాస్త్రిగారికి ఇష్టమైన ప్రక్రియ. కొన్ని కవితలు కూడా వ్రాసినా ఎందు చేతోగాని కవితా ప్రియులను ఆకట్టుకోలేక పోయింది.

ఇదే కాలంలో శాస్త్రిగారు తమ దృష్టిని కమ్యూనిజం వైపు మళ్ళించారు. 1970లో ఏర్పడిన 'విరసం'తో మంచి సంబంధాలు నెలకొల్పుకున్నారు. 'విరసం'కు ఎన్నో కమ్యూ నిస్టు భావజాల కరపత్రాలను వ్రాసారు. తను నమ్మిన సిద్ధాంతాలకు జైలుకు పోవటానికి కూడా వెనుకాడలేదు. తను రాసిన 'రాజు-మనిషి' నవలను అమరులైన నక్సలైటు ఉద్యమ నాయకులకు అంకితమి చ్చారు. అయితే శాస్త్రిగారెప్పుడూ మొహమాటాలకు పోలేదు. ఉద్యమ నిర్ణయాలను వ్యతిరేకించి స్వతంత్ర అభిప్రాయాలు ప్రకటించిన సందర్భాలు కూడా ఉన్నాయి.

1975 నుండి చివరి వరకు అంటే 10 నవంబర్ 1993 వరకు రావిశాస్త్రిగారు **'అలసితి, సొలిసితి'** అను కున్నారేమో.. ఒక్కకథ కూడా రాయలేదు. అయితే వారి కలంలో సిరా ఆరిపోలేదు. స్వాతిలో కార్మూన్ కథలు గూఢచారి మూడార్లు, పిట్ట కథలు ప్రచురించారు. స్వాతి, పత్రికలో శాస్త్రీయ సమాధానమ్ శీర్షికన, 'రచన'లో 'ప్ర.జ' శీర్షికన పాఠకులతో తన అభిప్రాయాలు పంచుకున్నారు. వీరి **'ఏడో చంద్రుడు'** ఆత్మకథ ఒకటి రెండు సంచికలలో వచ్చి వీరి మరణంతో ఆగిపోయింది. ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతుచిన్న కథలు ఓ 50 వరకు రాయాలని ఉందని చెప్పారు. కాని రాయకుండానే చనిపోయారు.

1938లో మొదలిడిన రావిశాస్త్రి సాహిత్య ప్రస్థానం 1993 వరకు సాగింది. 55 ఏళ్ళలో బహుశా మూడువేల పేజీలకు పైనే రాసి ఉంటారు, ఆడవారు, వరకట్నం తో **'అన్యాయమైన కథ'**తో మొదలిడిన వీరి ప్రస్థానం **'చిట్టెమ్మ గారి ఇల్లు'** అన్న చివరి నవలతో ముగిసిందనవచ్చును. ఈ చివరి నవలలో కూడా ఇల్లు లేని చిట్టెమ్మతో ముగుస్తుంది.

రావిశాస్త్రి రచనలపై 15గురు ఎం.ఫిల్, పిహెచ్‌డి చేసారు. వందకు పైగా వీరి రచనలపై మెచ్చికోలులు, విమర్శలు వచ్చాయి. రెంటినీ సమానంగా, Same Spirit తో స్వీకరించారు. బ్రతికున్నన్నాళ్ళూ శ్రీశ్రీని బాల్యమిత్రుడు అబ్బూరి వరద రాజేశ్వ రరావుని అభిమానించారు. న్యాయవాద వృత్తిలో తన దగ్గరకు వచ్చే బీద ప్రజల ప్రవర్తన భాష బాగాపట్టించుకుని తనకంటూ ఒక శైలిని ఏర్పర్చుకున్నారు. దేవుళ్ళకంటే మనిషిని ఎక్కువ గౌరవించేవారు.

"విశాఖపట్నంలోని యారాదకొండ వల్ల ఏమీ లేని జనానికి ఎంతో లాభం వచ్చింది. రోజుకి లక్షలార్జించి వెళ్ళటం కంటే, లక్షమందికి రో జులు వెళ్ళగలగ నివ్వటం, మంచిదని నేను భావిస్తాను. కాబట్టి నాదృష్టిలో ఏడుకొండల కంటె యారాడకొండ ఎక్కువయింది" అన్న కొటేషన్ ఒక్కటి చాలు శాస్త్రిగారి వ్యక్తిత్వాన్ని నిర్వచించేందుకు.

తెలుగు సాహితీలోకంలో దృఢతా రగా నిలిచిపోయిన రాచకొండ విశ్వనాథశాస్త్రి మళ్ళీ పుడితే బాగుంటుంది. తెలుగు సాహిత్యానికి ఆ అవసరం ఎంతో ఉంది.

(30.7.2002 రావిశాస్త్రిగారి శత జయంతి)

సౌజన్యం: మనసు ఫౌండేషన్ వారి 'రాచకొండ విశ్వనాథశాస్త్రి రచనా సాగరం' 'బుక్కులు, గోవులొస్తున్నాయి జాగ్రత్త.



- కూర చిదంబరం
సెల్: 8639338675

కుందేలు తీర్పు

(కథ)



కోతులన్నీ కంగారుగా పరుగులు తీస్తున్నాయి.. వాటిని చూస్తున్న మిగిలిన జంతువులన్నీ ఏంటి ఈ కోతుల కంగారు? అనుకున్నాయి.

"అవి కోతులు కదా? తప్పదు. అలా పరుగులు దీయడం లేదా ఒకదానిపై ఒకటి పడి దెబ్బలాడుకోవడం తప్ప వాటికేం తెలుసు?" అంది అక్కసుగా కుక్క.

"అంటే మీలో కొట్లాటలు రావా? అడిగింది కుందేలు ముందుకొస్తూ..

"ఇదిగో నువ్వు అన్నింటికీ ముందు రాకు. నిన్ను చూడగానే మాకు ఆకలి గుర్తుకు వస్తుంది. దాంతో గుటుక్కున మింగేస్తాము. అంది నవ్వుతూ కుక్క,

"ఆ! మింగేస్తారు మింగేస్తారు. మీకేం తెలుసు? ఎపుడూ తినడం, నిద్రపోవడం.. అంతేగా" అంది కుందేలు ముందుకు ఉరుకుతూ . . .

"అంతకంటే నీకు మాత్రం ఏం తెలుసని? నువ్వూ అంతేగా! మీ జాతి ఏమయినా ఊర్లను ఉద్ధరిస్తున్నాయా?" అన్నాయి కుక్కలు హేళనగా

"అదే వద్దనేది? అసలు కోతులు ఎందుకు పరుగు పెడుతున్నాయో? పెద్దపులి ఎందుకు గాండ్రిస్తోందో? సింహం ఎందుకు వెంటపడి తరుము తోందో? అనే విషయాలు కూడా తెలియకుండా మీరు తిరిగేస్తుంటారు. మానవుల దగ్గర చేరి వారు పెట్టినదంతా తిని, వారి మధ్య తిరుగుతూ చివరికి వారిలానే సోమరిగా తయారవ ్తున్నారు మీ జాతి" అంది కోపంగా కుందేలు కొంత దూరం జరుగుతూ..

"మీ జాతికూడా వారి ఇండ్లలో పెరుగుతోంది కదా?" వెటకారంగా గుర్తుచేసింది కుక్క

"వారు మమ్మల్ని పెంచుతోంది కేవలం తినడానికి. కానీ మిమ్మల్ని తమకు కాపలాగా పెంచుతున్నారు. అందుకే.. సరే! మన గొడవలు ఎపుడూ ఉండేవేలే! మీకు తెలియని విషయాలు కొన్ని ఉన్నాయి మీ మానవుల గురించి.." అంది నిదానంగా కుందేలు

"మాకు మానవుల గురించి తెలియని విషయాలా? ఏమున్నాయి? చెప్పు చెప్పు" అన్నాయి ఆదుర్దాగా కుక్కలు.

"మేధావులమని పిలిపించుకునే మానవులు కొందరు తాము తయారు చేసే మందులను కోతులపై ప్రయోగించి, వాటి అవసరం తీరాక ఏదో ఒక వీధిలో వదిలేస్తున్నారట. పాపం ఆ కోతులు ఏం పాపం చేసాయి? వాటికి సరైన ఆహారం ఉండదు. నీరుండదు. కనీసం నీడ కూడ ఉండదు. కొన్నింటికి జుట్టు ఊడిపోతుంది. చాలా వాటికి జబ్బులు వచ్చేస్తాయి. ఏం జరుగుతోందో తెలియకుండా అవి ఒకరిపై ఒకరు పడి పోట్లాడు కుంటూ చివరకు చనిపోతుంటాయి. చుట్టూ ఇళ్ళ వాళ్లంతా రాత్రి లేదు, పగలు లేదు ఈ కోతుల గొడవేమిటి? అనుకుని ఇంటి బాల్కనీల్లో కనీసం గ్లాసుడు నీరుకూడా అందించకుండా కమ్మీలతో అడ్డగిస్తున్నారు. మరి చెప్పు? ఇది మన జంతు జాతికి జరిగే అన్యాయం కాదా? అని తీవ్రంగా ప్రశ్నించాయి కుందేళ్ళు..

"అవునా? ఇది అన్యాయమే! కానీ మేము మానవులు దేవుళ్ళని వారి చెంత చేరలేదు. మాకు కావాల్సిన ఆహారం, నీరు, నీడ ఇస్తున్నారని చేరుతున్నాము. మనదేశంలోని కుక్కలు రోడ్డున పడి నానాయాతన పడుతుంటే మానవులు వారి గొప్పలకోసం విదేశాలలోని కుక్కల్ని తెచ్చుకుని మరీ పెంచుతుంటారు. మాకేమీ మానవుల విషయాలు తెలియనివి కావు. కానీ మీరు మాటి మాటికీ మీరు మానవుల్లా అయిపోతున్నారు అంటే మాత్రం చాలా బాధగా ఉంటుంది. ఈ ప్రపంచంలో విశ్వాసం లేని వారు ఎవరైనా ఉన్నారు అంటే వారు మానవులే. డబ్బుకోసం ఇంట్లోని వారినే చంపేస్తున్నారు. పేరుకోసం సొంతవారినే మోసం చేస్తారు. మా లాంటి విశ్వాసమైన బతుకుల్ని ఈ దేశం కుక్కలు అనటంతో మమ్మల్ని బలవంతంగా విషం పెట్టి చంపేస్తారు. ఇవన్నీ మాకేం తెలియని విషయాలు కావు" అన్నాయి కుక్కలు ఆవేదనగా..

"అవును..ఆ ప్రపంచంలో మానవులు.. ఈ ప్రపంచంలో మృగరాజు మనల్ని బతకనీయటం లేదు. తిండి లేకపోతే పోయింది కనీసం తన గుహ పక్కన ఉన్న కోనేటిలోని నీరుకూడా తాగనీయటం లేదు అంటూ వాపోయింది తోడేలు.

"నిజమే! ఈ దారుణాన్ని అరికట్టాలి కుందేలు మామా! నీవు బుద్ధిశాలివి. అనుకున్న పనిని సాధించగలవు. అడవిలో ఉన్న నీరు ఏ ఒక్కరి సొంతం కాదు కదా? నీరు, గాలి ఎవరి సొంతం కాదనే విషయాన్ని మృగరాజుకు తెలియజేయాలి.. అన్నాయి అన్ని ముక్తకంఠంతో..

మధ్యాహ్నం అయ్యింది. అడవంతా నిశ్శబ్దంగా ఉంది. ఎండ మండి పోతోందేమో ఎక్కడి కక్కడ ఎవరికి వారు తమకు దొరికిన నీడలో సేదదీరుతున్నాయి. సింహాలన్నీ రాత్రంతా ఆహారం కోసం గాలించి దొరికింది తిని నిద్రిస్తున్నాయి. సింహాలు తినగా మిగిలినది పులులు ఆహారంగా స్వీకరించి బడలిక తీర్చుకుంటున్నాయి. అక్కడక్కడా ఉన్న పచ్చిక బయళ్ళను తింటూ అటూ ఇటూ కుందేళ్ళు సందడి చేస్తున్నాయి..

అది గమనించిన ఏనుగు.. "ఇదిగో కుందేళ్ళూ! మిమ్మల్నే! ఇలా తిరుగుతుంటే ఎవరికో ఒకరికి ఆహారం అయిపోతారు. పులులు, సింహాలు నిద్రలేచే సమయం అయింది. ఇపుడు లేచాయనుకో.. ముందు మీరే బలి... జాగ్రత్త అంటూ హెచ్చరించింది.

"ఆ విషయం నాకు తెలుసు.. నేను చెప్పినట్లు అందరూ వినండి అంటూ ఏనుగు చెవిలో విషయం చెప్పింది. ఈ సలహా ఒక విధంగా పెద్ద ఇబ్బంది. కాదు కాదు ఏకంగా ప్రాణానికే ఇబ్బంది అయినా తప్పదు. ఇప్పటికైనా ఏదో ఒకటి ఆలోచించకపోతే ఆఖరికి తిండిలేకపో వటంతో పాటు, నీరు కూడా లేకుండా అనాధలా చావాలి. తప్పదు కుందేలు సలహా ఇష్టం లేకున్నా చాలా కాలం నుండి పడుతున్న ఈ బాధ తప్పుతుందనే ఆశతో అన్నీ తలూపాయి..

అనుకున్నట్లే కాస్సేపటికి మృగరాజు అలా అడవంతా తిరగడానికి బయటకి వచ్చింది. అక్కడి జంతువులకు వారికి సింహం తిరిగే సమయం తెలుసును కనుక ఎవరి సంరక్షణలో అవి ఉన్నాయి. మృగరాజును గమనించిన పులి కూడా మెల్లగా ఒళ్ళు విరుచుకుంటూ బయట పడింది.

"అబ్బో! పులి రాజా వారు కూడా లేచారా?" అంది వెటకారంగా సింహం

"ఏం లేవకూడదా? మీరే ఈ సమయానికి లేవాలని ఎక్కడా రాసి లేదుకదా మృగరాజా? అంది కోపంగా పులి.

"అలా అని నేను అనలేదే? మీరు కూడా లేచారా అన్నాను అంతే.. అంతమాత్రానికి అంత కోపం ఎందుకో..?" అంది మృగరాజు జూలును విదిలిస్తూ..

"అంటే కోపం మీకు మాత్రమే రావాలా? మీలాగే మమ్మల్ని కూడా చూసి ఈ అడవిలో ప్రతి జంతువు పారిపోతుంది... అంది బింకంగా పులి.

కానీ చంపేది మేము.. మిగిలింది తినేది మీరు.. అది మరచి పోయారు.. మా అంత చాకచక్యంగా మీరు చంపలేరు కదా?" పులిరాజావారు ఆ విషయం మరచిపోయి నట్లున్నారు" అంది వెటకారంగా మృగరాజు.

ఆ మాటలు విన్న పులి ఎదురుగా ఉన్న దృశ్యాన్ని చూసి తమ కళ్లను తామే నమ్మలేకపోయాయి. "సరే సరే మీకూ మాకూ ఎప్పుడూ ఉండే గొడవేలే.. ఒక్కసారి ఎదురుగా చూడు.. ఇది కలా నిజా అన్నట్లుంది.. అంది పులిరాజు ఆశ్చర్యంగా మృగరాజుతో..

ఆ మాటలకు మృగరాజు కూడా ఆ దృశ్యం వైపుకు దృష్టిని సారించింది. ఒక్కసారి ఆశ్చర్యపడేలా జంతువులన్నీ తమ కళ్ళముందే తిరగటం మృగరాజుకు కూడా ఆశ్చర్యం కలిగించింది. తనంటే భయం పోతోందా అనే అనుమానంతో ఒక్కసారిగా అరచింది.. అయినా ఎవరూ ఏమీ పట్టనట్లు తమ కబుర్లు తాము చెప్పుకుంటునన్నాయి..

కోపంతో సింహం ఊగిగోకుందేలూ! ఏం జరుగుతోంది ఇక్కడ? మేము తిరుగుతున్నా కనీసం మర్యాద కూడా లేకుండా, భయం కూడా లేకుండా తిరుగుతున్నారు. అంత విచ్చల విడితనం మీకెక్కడిది? ఇన్నాళ్ళూ నన్ను తలుచుకోగానే చెమటలు పట్టే మీకు ఉన్నట్లుండి ఇంత ధైర్యం ఎక్కడ్నించి వచ్చింది?" అంటూ ఒక్కసారిగా హూంకరించింది

"ఎందుకు భయం? మాకు ఎలాగూ చనిపోవాలని ఉంది. ఇప్పటికే ఆలస్యమయింది. అందుకే మీ చేతుల్లో చనిపోతే చాలనుకుని మేమంతా ఎదురు చూస్తున్నాం.. అన్నాయి జంతువులన్నీ ముక్తకంఠంతో.

"ఎందుకు? ఏమయింది? మీరందరూ ఈ నిర్ణయానికి రావడానికి కారణం తెలుసుకోవచ్చా? అన్నీ ఒక్కసారి చనిపోతే నాకేం ఉపయోగం? ఒక్కరోజే మీరందరినీ నేను తినలేను కదా? అంది మృగరాజు ఆలోచిస్తూ..

"నిజమే కానీ. మాకు కూడా ఆకలి వేస్తోంది. కనీసం నీరు తాగేందుకు కూడా ఉన్న కోనేరు నీ ఆధీనంలో పెట్టుకున్నావు. ఇక తిండిలేక,నీరులేక చనిపోయేకంటే నీకు ఆహారమయిపోదామని మేమంతా నిర్ణయించుకున్నాం. ఒకవేళ నువ్వు చంపకున్నా మేమే ఆత్మహత్య చేసుకుంటాం.. అన్నాయి అన్నీ ముక్తకంఠంతో .

"అంటే ఉన్న ఒక్క కోనేటి నీరును మీరంతా తాగేస్తే మరి మా జాతి ఏమయిపోవాలి? అంది కోపంగా సింహం

"అంటే అడవి మొత్తం మీ జాతిదేనా? మాకు బతికే హక్కు లేదా? మేమే లేకుంటే నీకు బతుకేది? అందుకే మేముంటే ఏదో రకంగా నీకు ఆహారం తెచ్చిపెడతాం. కానీ మీ ఒక్క జాతే బతకాలి అనడం న్యాయంగా లేదు." అని జంతువులు వాపోయాయి..

"నేను మృగరాజుని. నా ఇష్టప్రకారమే ఇక్కడ జీవనం సాగాలి" అంది గర్వంగా..

"బతికుంటేనే కదా ఈ రూల్స్ అన్నీ.. మేము మూకుమ్మడిగా చనిపోతే ఇక్కడ ఎవ్వరూ ఉండరు. అపుడు నీ ఇష్టప్రకారమే జీవించు అంది ఏనుగు కోపంగా ఘీంకరిస్తూ..

"అయినా రాజులంటే ప్రజల కష్టాలు గమనించుకుని వారికోసం త్యాగాలు చేసేవారే అవుతారు తప్ప, నీలా ప్రజలకు ఏమీ అందనీయకుండా తామే అనుభవించి జీవించేవారు కారు" అంది గంభీరంగా గుర్రం గట్టిగా..

విషయం విన్న మృగరాజు ఒక్కసారి ఉలిక్కిపడింది, చుట్టూ కలియజూసింది. పిల్లలతో సహా వందల జంతువులు ఆవేదనతో నిలుచుండటం చూసి తట్టుకోలేక పోయింది. విషయం ఆకళింపు చేసుకుంటే తప్పు తనదే అనిపిస్తోంది.

ఇప్పుడు కాదంటే ఇవన్నీ కలిపి తనని లేకుండా కూడా చేస్తాయేమో అనిపించి లోలోపల భయం ఉన్నా బయటపడనీయకుండా "అయితే ఒప్పుకుంటాను. కానీ ఒక్క షరతు. నీరు అయిపోతే మీరంతా తలో చెయ్యా వేసి నింపాలి. అది మరచిపోకూడదు. ఎందుకంటే మీకు నీరు కావాలంటే ఎక్కడికైనా ప్రయాణం చెయ్యగలరు. కానీ నేను ఈ అడవిని దాటలేను. ఒకవేళ దాటినా అందరూ పారిపోతారు.. అందుకే ఇలా.. అంటూ అందరికీ దారి విడిచింది మృగరాజు.

-శైలజామిత్ర
9290900879

కంటి వెలుగులు!!

అక్షరాన్ని ఇష్టంగా తెలిస్తే
లక్షణం కవన మౌతుంది!
క్షణం విలువ కాస్త తెలిస్తే
లక్ష్యం అదే నెరవేరుతుంది!

గణించలేని మంచి
గుణ గణాలని, ప్రేమించు!
ప్రతి ప్రభాత కిరణ
ప్రతిభలా పరితపించు!!

వెలుగులేని చీకటి కుటిలో
కలుగులోని ఎలుకలా మనిషి!
కాంతిని చూసి భ్రాంతిని వీడి
కాసింత తృప్తి పడని నామోషి!

మదిలో ఏకాంతంగా ఉండకు
గదిలో ఆ కాంతతో మాటాడు!
ఏరు దాటి చేరాలి ప్రేమ తీరం
ఝరులు సెలయేరులు దూరం!

అప్పుడప్పుడు గుండె చప్పుడు
చెప్పకనే చెప్పే సవ్వడి దాటకు!
అనుబంధాన్ని అణువంతైనా
అనుమానించకవమానించకు!!



-మరికంటి
9640407103

తొలకరి చినుకుల అంతరంగం!!

తొలకరి చినుకులు చుట్టపు చూపై
నెర్రబారిన నేలను పలకరించాయి
రోజంతా భానుడి సెగలకు
పొగ సూరిన ఎర్ర "పిసి" అయ్యి
పేదోళ్ళ పెయ్యికి కూలరయ్యింది.

కొమ్మ చాటున రెమ్మలన్నీ సిగ్గుపడుతూ
వయ్యారాలన్నీ వొలకబోస్తూ
జల్సాతో జలకాలాడుతున్నయ్
చల్లని గాలి సరదాగా
కొమ్మలతో కోలాటం వేస్తూ
సరిగమల సరాగాలు
మధురంగా పలుకుతున్నది
గాలితో ఓడిపోయిన ఆకులన్నీ నేలను
ముద్దాడుతూ తనకు తాను
సెలవు పత్రాన్ని రాస్తున్నయ్.

అప్పటి దాకా దుబ్బలో బొర్లిన రోడ్లన్నీ
చిటపట చినుకులతో తన మైలనంతా
కడిగేసుకొని కొత్త పెండ్లి కూతురు బుగ్గ మీద
సుక్కోలే నిగనిగలాడుతున్నయ్
అవనిపై ఊపిరాగిపోతున్న తరువులకు
సంజీవనై శ్వాసలో సాయపడుతూ
పచ్చదనానికి రెక్కలు తొడిగింది.

మామిడి చిగురు తిన్న కోయిల
తన స్వరాన్ని సరిచేసుకొని పల్లవిని పలికిస్తూ
శెవిలో శెక్కర పోస్తుంది
రైతన్న గతకాలం చేసిన గాయాలకు
లేపనాలను రాసుకొని కొత్త చిత్రానికి
కథను సిద్ధం చేస్తున్నాడు
కూలన్న బతుకు కాన్వాయిస్ గుడ్డపై
జీవన వ్యూహ రేఖలను గీస్తున్నాడు .

-తాటిపాముల రమేష్
7981566031

నీడయే నీతోడు

తోడు అంటే రక్త సంబంధం
కన్నవారికి పిల్లలు అనురాగ బంధం
కష్టసుఖాలలో నీ నీడ వారు
చనీదమామగా వెలుగేటి వారు తోడు
చరణములు :
చదువుల గురువులు నీకు నీ తోడు
చెడువాళ్ళ విడువాలి నీయమ్మ తోడు
కుటుంబ సభ్యులు ఒకరికొకరు తోడు
మంచి నేస్తం కూడ నీకెపుడు తోడు -తోడు

వేరు చేయవద్దు కన్నవారి తోడు
తోడును కఠిననీగా శిక్షించ వద్దు

అన్నదమ్ములు అక్కాచెల్లెలు తోడు
తల్లి పేరు మీద ఒట్టేయ వద్దు -తోడు

రైతులు ఆరుగాలంకు ప్రకృతి తోడు
సూర్య చంద్రులకు చుక్కలు తోడు
చెరువు సంద్రంకు భూమియే తోడు
భార్యకు భర్త అండయే తోడు -తోడు

చెట్టుకు గుట్టకు నీడయే తోడు
బ్రతుకు సాగుటకు ఉద్యోగనీ తోడు
మనిషి మాననీ కాపాడ బట్టలు తోడు
మబ్బులో మార్పులకు ఋతువులు తోడు
పుట్టుట గిట్టుటకు ప్రతి జన్మ తోడు -తోడు ?

-దేవనపల్లి ఓగన్న
7972289784

జ్ఞానదీపము !!!

పనిలేని పిల్లి బుర్రలో ఉద్భవించిన
ఒక పిచ్చిమొక్క ఆలోచన
ఎరగామారి
ముఖపుస్తక బోనులో పడితే చాలు
లైకుల ఎలకలు కొన్ని
వలలో పడతాయి.
ఆత్మీయతతో అభినందించేవారొకరు
అభిమానం పంచేవారొకరు.
బాల్యపు లోతుల్ని శృంచి
గతకాలపు స్నేహగీతాలకు
కొత్తరాగాన్ని కట్టి ఆలపించేవారొకరు.
స్ఫూర్తి సందేశాల సమాహారాలు
విజ్ఞాన విషయ వ్యాస పరంపరలు
ఆపాత మృధుమధుర సంగీత
నృత్య చిత్రకళా విన్యాసాలు
అనునిత్యం హృదయరంజకంగా
అలరిస్తూ మురిపిస్తూ జ్ఞాన ఉషస్సులను
పెంచే పడమటి సంధ్యారాగాలే.
ఎప్పటికప్పుడు తాజా ముఖవర్చస్సు
ముఖపుస్తకపు ఆశ్రితులకు వరమే.
ఇన్ని జ్ఞాపకాల అనుభూతుల పేజీలలో
అక్కడక్కడ విసర్జాలను
వదలిన చెదపురుగుల్లా
కొన్ని కొన్ని చిరుగుల ఒయాసిస్సులు.
మనను మనం నియంత్రించుకుంటే
ముఖపుస్తకమెప్పుడూ
అజ్ఞానుల జీవితాల
సుజ్ఞాన దీపమే.!!!

-కొత్తపల్లి ఉదయబాబు
9441860161,
9533756075

పల్లవులు..

నా హృదయంలో దాగున్నవి
ఆలోచనలు మాత్రమే కావు
నిబిడాశ్చర్యాలు..
బయటపడేవి మాత్రం కవిత్వాలే..

ఒకానొక సూర్యోదయాన వంటింట్లో
ఒక వింత అనుభూతి..
వంట చేసే అనేక పాత్రల కంటే
వడ్డించే నా పాత్రే పెద్దదనిపించింది..

అరుస్తున్న నల్ల రంగు పక్షికి
సమయం ఛాయలంటుకున్నట్లుంది..
ఆరవేసిన బట్టలపై
హెచ్చరికలు జారీచేస్తున్నాయి..

గరుకుబారిన డాబా గోడల మీద
నీడల రాక్షసుని పోరాటం
రేపటి
నా జీవిత గమనాన్ని చూపుతూ
దృశ్యమానాలవుతున్నాయి..

తెల్లవారితే ఏదో ఒక
పువ్వు పూస్తుంది
మొగ్గలన్నీ రేపటి ఆనందాన్ని
తలుచుకుంటుంటే
పూచిన పువ్వేమో
తన స్థానానికై ప్రార్థన చేస్తుంది.

గాలి కాలమేమో
ఆకులన్నీ సెలవు తీసుకుంటున్నాయి
ఖాళీ కాడల మధ్య
నేనూ... నా జ్ఞాపకాలు

మొక్కలూ.. సీతాకోక చిలుకలూ
నాకు మిగిలిన బంధాలు
బాధ్యతలన్నీ విద్యుత్ తీగలయ్యాయి.

ప్రకృతి నాకేసి ఒక్కసారి చూస్తే చాలు
ఏదో ఒకనాడు
నేనూ ఒక గాలి తెమ్మెరనై
ఆ తాలూకు పల్లవినైపోతాను..

**-శైలజామిత

ఆపాత మధురం సినారె కవిత్వం

అతని కలం పాళీ నిండా పద బాంధాగారం !
అతని మస్తిష్కమంతా కవితల పూదోటలు !
తరగని భావాల నిధి గాన గజళ్ళ పెన్నిధి !
మాటనూ పాటనూ పుక్కిటబట్టిన శరధి !
మహాకవి ! నవ పథగామి సినారె ! భళారే !!

నేను అప్పుడప్పుడే లేతగా కవిత్వ చిగురులు వేస్తున్నాను. 1970 ల్లో నన్ను అమితంగా ఆకర్షించిన కవిత్వం సినారెది. నాటి నుండి ఈనాటి వరకూ మనిషీ-చిలక, మంటలూ-మానవుడూ, ఉదయం నా హృదయం, ముఖాముఖి కవితా సంపుటాలను మర్చిపోలేదు. కవిత్వమంటే ఏమిటో అది ఎలా రాయాలో, ఉండాలో సినారె కవితా సంపుటాలు చదివితే తెలుస్తుంది. భావవిస్ఫోటనాన్ని ఒడిసి పట్టడం, పదబంధాల కూర్పు, నేర్పుగా కవితామాలికలు అల్లడం, పాఠకులపై అక్షర తొలకరులను చిలకరించడం, కావ్యరసానుభూతిని పంచడం.. వాక్యాన్ని రసాత్మకం చేయడం. ఇవన్నీ సినారెను చదివి నేర్చుకోవచ్చు. భావయుక్తంగా కవిత్వాన్ని చదవడం, గజళ్ళు పాడటం సినారే నుండే నేర్చుకోవాలి.

"నా పేరు కవి / ఇంటిపేరు చైతన్యం / ఊరు సహజీవనం / తీరు సమభావం / నా వచనం బహువచనం / నా వాదం సామ్యవేదం / కవిత్వం నా మాతృభాష / ఇతివృత్తం మానవత్వం."

'ఉదయం నా హృదయం' అంటూ తనేంటో ఎరుక పరిచిన కవి హృదయం పై పంక్తులు.. కవి లలితాకళారూపం తెలుగు కళ్ళకు తెలుసునట, ఆ కలగీతికా దీపం తెలుగు ఇళ్ళకు తెలుసునంట.

"ముక్కోటి గుండెలను / ముడివేసే సూత్రాన్ని / ముల్లోకాలను వడబోసే నేత్రాన్ని / సంప్రదాయాన్ని జీర్ణించుకున్న ప్రయోగాన్ని / ప్రయోగంలో జీవించుతున్న సంప్రదాయాన్ని"... అందరి లాగే తాను సామాన్యున్ని అంటాడీ కవి కానీ తాను చిరంజీవుడు కూడా. నిన్నటి భవితవ్యుడైన రేపటి వర్తమానుడు కూడా కవే.

జీవితం తెలిసిన మనిషికి ఇక తెలియాల్సింది జీవితమే. "నాకు తెలుసు జీవితమంటే / వెన్నపూస కాదని / వేపాకు కంటే చేదని / నాకు తెలుసు జీవితమంటే / అమృతగుళిక కానే కాదని / హాలాహలం పుట్టిన పాదని"... ఇంతటి కటిక వాస్తవసం ఎవరికి అర్థమవుతుంది. జీవితాన్ని పూర్తిగా ఒక్క కవి తప్ప మరెవరూ అర్థం చేసుకోలేరు, ఆస్వాదించలేరు. "వేగుచుక్కలా విజ్ఞానం పొడిచే దిక్కులో / విశ్వోదయం సహస్రఫణాలెత్తే / విమల ప్రభాత రుక్కులో / నిలవగలిగిన మానవునిదే / నిత్య శోధన సత్యసాధన / అతనికి గాని అర్థంకాదు / ఉభయ ధ్రువాల ఉద్వేగ సంఘర్షణ"...

మనిషంటే తిని తొంగొనే పశుప్రాయపు జీవికాదు. కన్నీటినుండీ కలతనుండీ సృజనాత్మకతంగా జీవించేందుకు తనను తాను మరిగించుకునే అంతర్మధనం, సత్యశోధన నిత్యసాధన, జీవన సంఘర్షణ, సాగరఘోష ఉత్తుంగ ఉద్ఘోష.

కవి కవిత్వంతో ముఖాముఖీ మాట్లాడతాడు. ఆ మూలాఖాత్‌లో లోకం తీరును వెల్లడిస్తాడు. తన గోడును వెళ్లబోసుకుంటాడు. "నువ్వూ నేనూ నిచ్చెనలం / ఎవ్వడికో ఏతామెత్తే బొక్కెనలం".. సహనానికి నిచ్చెన / శాంతానికి బొక్కెన / అనాదిగా పేరు మోయడం / అందరికీ తెలుసు.. "నిచ్చెన నిప్పలు చిమ్మడం / బొక్కెన నెత్తురు కక్కడం / ఈ తరానికి మాత్రమే / ఇప్పుడిప్పుడే తెలుసు".. సుమారు యాభై ఏళ్ళ నాటి సమాజం.. ఇప్పటికీ మారని ఆ ప్రమాదం 'ముఖాముఖి' కవితలో నిర్మొహమాటంగా చెప్పాడు కవి. "చిక్కిన ఫలితమంతా / ఒక్కడికే దక్కుతుంటే / ఊర్చిన ధాన్యమంతా/ ఒక్కడే బొక్కుతుంటే / ఉండలేక వెదజిమ్మిన / ఉద్వేగపు సుడిగాడ్పులివి / ఉగ్గబట్టలేక వెలిగక్కిన / అగ్గి సెగల ఊర్పులివి"..

వేడెక్కి సెగలు కక్కే నిట్టూర్పుల నీరసపు రోజులు పోతున్నయి.. ముడుచుకుని పడుకునే రోజులు... భయపడి బిగుసుకుపోయే రివాజులు అన్నీ చెదిరిపోయనయ్.. బురుజుల కంటిన బూజుల్లా.

"పడగెత్తిన చేతనా జ్యోతులు / నడవీధిలో పొడుచుకొస్తున్నయ్ / మృతవీరుల స్మారక చిహ్నాల్లా / స్మృతి సంపుటాలకు శీర్షికలెత్తిన / ప్రతిలేని సమర గాథల్లా"... కాలం మారుతుందనీ, అది అనివార్యంగా మనుషులో మార్పు తీసుకొస్తుందనీ ఉటంకిస్తుందీ కవిత.

ఆకలి గురించీ అన్నార్తుల గురించి రాసినా చెట్టూ - పిట్టా గురించి రాసినా, దేశం, ప్రజలు, పాలకుల గురించి రాసినా సినారె కవిత్వంలో భాషా మధురిమలు పొంగిపొర్లుతుంటాయి. ఈ కవితిలకుని కవిత్వం "అమృతం పంచిపెడుతున్నాను అందరూ రండి'' అంటూ కవితా ప్రేమికులను ఊరిస్తూ కవ్విస్తూ పిలుస్తూ ఉంటుంది. నానా రుచుల కమ్మని కవితలు వడ్డిస్తుంటుంది. ఈ కవి కోకిల అన్ని రుతువుల్లో పాటల రాగాలుతీస్తూనే ఉంటుంది. వలుకుబడిని బడి కట్టి పలుకుతుంది.

ఆకలి గురించీ అన్నార్తుల గురించి రాసినా చెట్టూ - పిట్టా గురించి రాసినా, దేశం, ప్రజలు, పాలకుల గురించి రాసినా సినారె కవిత్వంలో భాషా మధురిమలు పొంగిపొర్లుతుంటాయి

కవి సహజీవనం కవితా బాసలతోనైతే మనిషి సహజీవనం నిత్యం మంటలతో... మానవునిలో నిత్యం చెలరేగే విషాద, దుఖాల అసహన జ్వాలలే మంటలు.

అనేక ప్రమాదాలు జరిగి ఎక్కడో అక్కడ మంటలు పుట్టి దహిస్తూనే ఉంటాయి, ఇళ్లూ, బంగళాలు, గడ్డివాములూ, విల్లాలు, కట్టడాలు, సిమెంటు శిఖరాల నుండి మంటలు లేచినప్పుడు ప్రజలూ పాలకులూ గడగడలాడిపోతారు. నీళ్ళు చిమ్మి నిప్పలను ఆర్పివేస్తారు... మంటలు చల్లారుతాయి...

కానీ "వేడి చల్లబడింది / నాడి చప్పబడింది / వేగం చచ్చిపోయింది / వెలుగు రిచ్చబోయింది / మంటలు కుప్పకూలినై / గప్పున చల్లారినైగాని / మనిషి చల్లారలేదు.. మార్తాండ బింబం వంటి / మహోద్యమం వంటి / మనీషి మనస్వి మనిషి చల్లారలేదు / మార్గండేయునిలాంటి / మారుతి లాంటి / మహోజ్వల భావి చిరంజీవి / మానవుడు చల్లారలేడు"..

మంటలనేవి భౌతికంగానే కాకుండా మనిషి అనే వ్యవస్థలోపల, మనిషి అనే కుటుంబం లోపల, మనిషి అనే మనసు లోపల మంటలు అనునిత్యం ఎగిసిపడుతూనే ఉంటాయి అనే భావన 'మంటలూ మానవుడూ' కవితలోని తాత్విక వాస్తవికత.

మారకుండా ఉన్న ప్రపంచమైనా ఆ ప్రపంచాన్ని నిర్మిస్తూ నడిపిస్తున్న మానవుడైనా చూసీ చూసీ విసుగు కలుగుతుంది, రోతపుడుతుంది. మనిషి తన ముఖచిత్రాన్ని మార్పులతో చేర్పులతో తీర్చిదిద్దుకుంటూ, రంగులద్దుకుంటూ తాజాగా కనిపిస్తుండాలి. కొత్త ముఖాలను తొడుక్కుంటుండాలి. "పాత ముఖం చూసి చూసి / రోతపుట్టింది లోకానికి / ముఖం మొత్తింది అద్దానికి / లాభం లేదు / తిప్పితొడిగినా / తోమి కడిగినా / గుప్పెడు గుప్పెడు పొడరు పులిమినా / గోరంత లాభం లేదు / పాత ముఖాన్ని లాంద్రీలో పారేసి / కాకుంటే దాచేసి / కొత్తముఖం తొడుక్కో".

కొత్త ఆలోచనలే కొత్త ముఖం. మనిషెప్పుడూ కొత్త భావాలతో, ఆలోచనలతో, ఊహలతో, ప్రయోగాలతో చైతన్యశీలిగా ఉండాలి. కొత్త ప్రవాహంలా ఉరకలెత్తుతుండాలి. నిప్పురవ్వల్లాంటి, చురుకు చూపులాంటి కొత్తముఖాలు కావాలి ప్రపంచం సృజనాత్మక కావాలి. ఎందుకంటే కొత్తముఖాలు "దురహంకారాల చీకట్లను / తరిమికొడతాయి / చియ్యపట్టిన మాత్సర్యా లను చిట్లగొడతాయి / ఆ ముఖం వెనకాల ఉండే ఆలోచనలు / కలితీ యెరుగని / కలతల్లేని / సెలయేళ్ళలా దూకుతాయి / శక్తికి విద్యుచ్ఛక్తిని / సంధిస్తాయి / అందుకే ప్రతిపాదిస్తున్నాను / పాత ముఖాన్ని బహిష్కరించి / కొత్త ముఖాన్ని ఆవిష్కరించాలని"...

అగామి మానవునికి ఆహ్వానం పలికేందుకు మనం సంసిద్ధంకావాల్సి ఉంది. కొత్త ముఖాలతో కొత్తదారుల్ని వేసుకోవాల్సి ఉంది. అయితే మొదట ఏ దారైనా కొత్తే. పాతదైనా నీకు కొత్తదైనా నీవు నడవాల్సి వచ్చినప్పుడు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిస్తాడు. 'ఈ దారి నాకు కొత్త' కవితలో కవి "నువ్వు మోస్తున్నది కలల మూట / వెళుతున్నది వెలుతురు పేట / అందరూ రండి'' అంటూ కవితా ప్రేమికులను ఊరిస్తూ కవ్విస్తూ పిలుస్తూ ఉంటుంది. నానా రుచుల కమ్మని కవితలు వడ్డిస్తుంటుంది. ఈ కవి కోకిల అన్ని రుతువుల్లో పాటల రాగాలుతీస్తూనే ఉంటుంది. వలుకుబడిని బడి కట్టి పలుకుతుంది.

కవి సహజీవనం కవితా బాసలతోనైతే మనిషి సహజీవనం నిత్యం మంటలతో... మానవునిలో నిత్యం చెలరేగే విషాద, దుఖాల అసహన జ్వాలలే మంటలు.

అనేక ప్రమాదాలు జరిగి ఎక్కడో అక్కడ మంటలు పుట్టి దహిస్తూనే ఉంటాయి, ఇళ్లూ, బంగళాలు, గడ్డివాములూ, విల్లాలు, కట్టడాలు, సిమెంటు శిఖరాల నుండి మంటలు లేచినప్పుడు ప్రజలూ పాలకులూ గడగడలాడిపోతారు. నీళ్ళు చిమ్మి నిప్పలను ఆర్పివేస్తారు... మంటలు చల్లారుతాయి...

కానీ "వేడి చల్లబడింది / నాడి చప్పబడింది / వేగం చచ్చిపోయింది / వెలుగు రిచ్చబోయింది / మంటలు కుప్పకూలినై / గప్పున చల్లారినైగాని / మనిషి చల్లారలేదు.. మార్తాండ బింబం వంటి / మహోద్యమం వంటి / మనీషి మనస్వి మనిషి చల్లారలేదు / మార్గండేయునిలాంటి / మారుతి లాంటి / మహోజ్వల భావి చిరంజీవి / మానవుడు చల్లారలేడు"..

మంటలనేవి భౌతికంగానే కాకుండా మనిషి అనే వ్యవస్థలోపల, మనిషి అనే కుటుంబం లోపల, మనిషి అనే మనసు లోపల మంటలు అనునిత్యం ఎగిసిపడుతూనే ఉంటాయి అనే భావన 'మంటలూ మానవుడూ' కవితలోని తాత్విక వాస్తవికత.

మారకుండా ఉన్న ప్రపంచమైనా ఆ ప్రపంచాన్ని నిర్మిస్తూ నడిపిస్తున్న మానవుడైనా చూసీ చూసీ విసుగు కలుగుతుంది, రోతపుడుతుంది. మనిషి తన ముఖచిత్రాన్ని మార్పులతో చేర్పులతో తీర్చిదిద్దుకుంటూ, రంగులద్దుకుంటూ తాజాగా కనిపిస్తుండాలి. కొత్త ముఖాలను తొడుక్కుంటుండాలి. "పాత ముఖం చూసి చూసి / రోతపుట్టింది లోకానికి / ముఖం మొత్తింది అద్దానికి / లాభం లేదు / తిప్పితొడిగినా / తోమి కడిగినా / గుప్పెడు గుప్పెడు పొడరు పులిమినా / గోరంత లాభం లేదు / పాత ముఖాన్ని లాంద్రీలో పారేసి / కాకుంటే దాచేసి / కొత్తముఖం తొడుక్కో".

కొత్త ఆలోచనలే కొత్త ముఖం. మనిషెప్పుడూ కొత్త భావాలతో, ఆలోచనలతో, ఊహలతో, ప్రయోగాలతో చైతన్యశీలిగా ఉండాలి. కొత్త ప్రవాహంలా ఉరకలెత్తుతుండాలి. నిప్పురవ్వల్లాంటి, చురుకు చూపులాంటి కొత్తముఖాలు కావాలి ప్రపంచం సృజనాత్మక కావాలి. ఎందుకంటే కొత్తముఖాలు "దురహంకారాల చీకట్లను / సంకల్పం నీ చేతి బెత్తం / సంయమనం నీ దారి బెత్తం".

దారి పొడుగునా ఎన్నో అవాంతరాలు పొంచి ఉంటాయి.. నిన్ను కబళించాలని, నిలువరించాలని, కుప్పకూల్చాలని చెక్కభజనలూ, భుజకీర్తులూ, వింజామరలూ, తీపి పూసుకున్న విషపు నవ్వులూ, తేనెలద్దుకున్న పిడిబాకులు నీ కోసం కాచుకుని ఉంటాయి... ఎదురెల్లి ఆలింగనం చేసుకోకు, పక్కకు తప్పుకుంటూ నేర్పుగా సాగిపో ఓర్పుగా నడిచిపో.. నీ "సంకల్పం పదునుదేరే దాకా / సముజ్వల గమ్యం చేరేదాకా / స్తుతులకూ కుత్సిత / మతులకూ చలించక / తీతువుల అరుపులనూ / పీత నడకలనూ గణించక / సాగించే నీ పయనం జాగ్రత్త / జాగ్రత్త జాగ్రత్త / ఈ దారి నీకు కొత్త"..

దారి చేసేది, దారి దీపమయ్యేదీ కవీ, కవితత్వం. సినారేది విలక్షణమైన కవిమార్గం. ఆయన తెలుగు కవి తేజం. విశ్వ కవిలాక్షణికుడు, విశ్వంభర చుంబితుడు, కవి పరిపూర్ణుడు, నిత్యం కవిత్వాన్ని ప్రభవించే ఉదయుడు. తూర్పు గాలిని ఆహ్వానించే పచ్చని వనాల ప్రాణరాగరంజితుడు. కవిత్వాన్ని మీటిన సంగీత హృదయుడు. సినారే కవిత్వం ఆపాత మధురం. ఆ జీవన ప్రాంగణం నవ మానవుడు నడిచి వచ్చే నవలోకపు ద్వారం ! అమర కవి డా॥ సి.నారాయణరెడ్డిగారికి జోహార్లు !

(29 జూలై 2022 సినారె జయంతి)

– అనిశెట్టి రజిత
9849482462

ప్రజా అక్షరాలు

మండడం నేర్చుకుంటాయి
జెండాలయ్యి మెరుస్తు ఉంటాయి
రక్షణ గా కాపలా కాస్తాయి

ప్రజా అక్షరాలు
అను నిత్యం సాధన లవుతాయి
వేదన మనసుల శక్తు లవుతాయి
పోరాట శిక్షణ పల్లవు లవుతాయి

నీకు తెలియ కుండానే నీ
మనసును చేరి పలకరిస్తాయి
చదివి చూడు నర నరాలు
ఉప్పొంగి పోతాయి

సమస్యల జ్వాలల్లో ప్రాణమయ్యి
నిజాయితీ వాడల్లో నిలబడతాయి
న్యాయాల దారుల్లో నడిచి వెళ్లి
ధర్మ తేజ గగనాలై నిండుకుంటాయి

ప్రజా అక్షరాలు
ఆరి పోని వెలుగుల కోసం
బతుకు లోన ధైర్యం కోసం
నీ చుట్టూ నీకోసం
తోడు గుండె నేస్తమయ్యి
అను నిత్యం పోరాడే శక్తులవుతాయి

ప్రజా అక్షరాలు
చీకటినీ చీల్చేటి కాగడాలు
నీ కలలకు రూపమిచ్చి
మనుగడ లో శక్తినిచ్చి
బలహీనుల బల మయ్యే సాధనాలు

సామాన్యుని అస్త్రాలు
నిజాయితీ దీవెనలు
బలాదూరు బతుకుల్లో
బాధ్యత హోరును పెంచి
మెరిసేటి కర్తవ్య కరవాలాలు

ప్రజా అక్షరాలు
హృదయాన రాయబడి
చేతనమై కదిలించి
ఈ జగాన్ని కాపాడే
జన ఊపిరులు

– సిరిసిల్లా గఫూర్ శిక్షక్
9849062038

నానీలు

కుదిరితే
పొత్తులు
లేకుంటే
ఎత్తులు.

ఆకాశంలో
అభివృద్ధి
బురదలోనే
కొందరి బుద్ధి

సభలో
సముఖత
విడిగా
విముఖత

పెరిగిన
కోరికలు
కోరలు చాచిన
విషసర్పాలు

గుడిలో
ఓంకారం
గుండెలో
మమకారం

విలువ తెలిసిన
వారికి కాలం
సదా చేస్తుంది
సలాం.

అన్నం పెడితే
అన్నదాత
విద్యాదానంతో
విధాత

–డా. శ్రీష్టి శేషగిరి
9290652632

వాన తెచ్చిన జ్ఞాపకాలు

ఎవరో మా
సి హాస్టల్ మీద
వానను వదిలిపోయారు
నాలుగు రోజులుగా ఒకటే కుండపోత
మెస్లో తినడానికి పోదామన్న
బయటకు రానివ్వడం లేదు/

కిటికీ లోంచి చూస్తూ చూస్తూ
బజారులో పోయె నీళ్ళమీద
బాల్యపు కాగితం పడవనై
గంత గుంతలో...
పేలిక రాయిలా
గంతులేస్తూ బయటపడ్డాను.

అవి బడికి పోయె రోజులు
పుస్తకాలు తడవకుండా
సూపర్ సంచి బ్యాగ్ కుట్టిచ్చుకుని
ప్యారగాన్ చెప్పులతో బురదను
తెల్ల అంగీ, బులుగు నిక్కర్ పై
చుక్కలుగా జల్లుకుంటూ జ్ఞాపకమై కదిలాను

నాకు తోడు నలుగురు
రాళ్ళతో చిట్లించుకుంటూ
జారి పడుతూ లేస్తూ, నవ్వుల పువ్వులై
పూస్తూ
వానలో విహరిస్తున్నాము

నేను తడిసి తడిసి చలికి వనుకుతూ
వెచ్చటి దుప్పటి కప్పుకుంటుటే
మా ఊరు గుర్తొచ్చింది
మా ఇల్లు గుర్తొచ్చింది
ఇంటి వెనుక కృష్ణమ్మై పారే
సుంకులమ్మ వాగు గుర్తొచ్చింది
మా అమ్మ గుర్తొచ్చింది

పెన్నంపై వేడి వేడిగా
ఉప్పు శనగలు కాల్చి ఇస్తున్నట్లు
అనప గుగ్గిళ్ళు పోపు పెడుతున్నట్లు
నేను ఆవురావురుమని తింటున్నట్లు
ఒక్కొక్కటిగా గుర్తొస్తుంటే
కండ్లు రెండు తడిసినవి

ఎంత విచిత్రమైనది ఈ వాన
మనసు మూలలో దాగున్న
అనుభూతి చిత్రాన్ని ఇంత కళాత్మకంగా
చెంపల పై కన్నీళ్లతో గీస్తుంది.

–శ్రీతరం
7893613015

అక్షర శరధి దాశరది

ఆత్మధైర్యం,చెదరని విశ్వాసం
ఎదిరించే మనస్తత్వం
చిన్నప్పటి నుండి రాజేసిన
కవితా కణిక దినదిన ప్రవర్ధమానమై
రాజుకున్న జ్వాల!!
కారాగార గోడను చితి చేసి
బొగ్గతో అగ్గి పేల్చి
నిజాం గుండెలో భయం రగిల్చి
ఉప్పొంగే ఉడుకురక్తం
సలసల మరిగిపోతుంటే
అగ్ని ధార కురిపించి
తెలంగాణ కోటి రతనాల వీణ
తెలంగాణము రైతుదే అంటూ
నినదించిన అరివీర భయంకరుడు!!
తరతరాల బూజును దులిపి
నిజాం కోరలు పీక
కవిత్వాన్ని ఆయుధంగా చేసి
పోరాడిన ధీశాలి!!
వామనుడై అవతరించి
రాక్షసులను కలం పోటుతో అణచిన గట్టివాడు
తెలంగాణ కోసం అహర్నిశలు
తపించి జీవితాన్ని తృణప్రాయంగా
భావించి తిమిరంతో సమరం చేసి
రుద్రవీణ మీటిన మహా కవి!!
వెలుగు నేనే తెలుగు నేనే
పులుగు నేనే అన్న
తెలంగాణ జిలుగు
వెండి తెరపై వెలిగిన కవితార
ఎన్నో పురస్కారాలు వరించి
అలంకరించ మురిసిన జనం
దాశరథీ అక్షర శరధి
తెలంగాణ రచయితల సంఘ రథి
అందుకో మా అక్షరాంజలి!!

–డా.చీదెళ్ళ సీతాలక్ష్మి
9490367383

దాశరథి మొగ్గలు

తెలంగాణ ఉద్యమానికి ప్రేరణగా నిలిచి
నిజాం పాలన మీద
కవితాస్త్రాలను సంధించిన వీరుడు
దాశరథి ప్రాతఃస్మరణీయుడు !

ఉపాధ్యాయునిగా పనిచేసి
సాహిత్యంలో అనేక ప్రక్రియలలో
విశేషమైన కృషి చేసిన సాహితీవేత్త
దాశరథి బహుముఖ ప్రజ్ఞాశాలి !

నిజాము పాలన చేస్తున్న
హింసలను తట్టుకోలేక
పీడిత ప్రజల పక్షం వహించినవాడు
దాశరథి పేద ప్రజల గొంతుక !

పలు సభలలో చైతన్యవంతమైన పాత్ర నిర్వహించి
నిజాం ప్రభుత్వం చేత జైలు శిక్ష అనుభవించాడు
దాశరథి మొక్కవోని ధీశాలి !

బావ ప్రేరిత ప్రసంగాలతో
తెలంగాణలో ప్రజల ఆవేశాన్ని కలిగించాడు
దాశరథి గొప్ప ఉపన్యాసకుడు !

తెలంగాణ ప్రజల కన్నీళ్లను
అగ్ని ధారగా మలిచి
నిజాం గుండెల్లో గుబులు పుట్టించాడు
దాశరథి అసమాన కవితా ప్రతిభావంతుడు !

రైతు దే తెలంగాణ
ముసలి నక్కకు రాచరికం
దక్కునా అని గర్జించిన వీరుడు
దాశరథి అన్యాయాలపై ఎక్కుపెట్టిన అస్త్రం !

–బండారు సునీత
9440671530

ప్రముఖ కవి వేణు సంకోజును సత్కరిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

వైతాళికులను స్ఫూర్తిగా తీసుకోవాలి: శ్రీనివాస్‌గౌడ్

ప్రముఖు కవి వేణు సంకోజుకు దాశరథి పురస్కారం

తెలంగాణ వైతాళికుల స్ఫూర్తి ఈ తరానికి అందించే ప్రయత్నంలో భాగంగా వారిని స్మరించుకుంటున్నామని రాష్ట్ర సాంస్కృతిక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమానికి దాశరథి రచనలు స్ఫూర్తిగా నిలిచాయని గుర్తు చేశారు. శుక్రవారం రవీంద్రభారతిలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో దాశరతి కృష్ణమాచార్య 98వ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పేరిట నెలకొల్పిన పురస్కారాన్ని ప్రముఖ సాహితీవేత్త వేణు సంకోజుకు ప్రదానం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్, కవి వేణు సంకోజును సత్కరించి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో మేధావుల పాత్ర గొప్పదని, స్వరాష్ట్రంలోనూ మేధావులు, సాహితీవేత్తలు, జరుగుతున్న మార్పును సమాజానికి అందించే ప్రయత్నం చేయాలన్నారు. పురస్కార గ్రహీత వేణు సంకోజు మాట్లాడుతూ చాలా కాలం తర్వాత తన రచనకు గుర్తింపు లభించినందుకు ఆనందంగా ఉందన్నారు.

విశ్వంభరుడి పై విహంగ వీక్షణం .

"కవిత్వం సహజాతం -- పాండిత్యం అభ్యాసం" అన్న నానుడి మహాకవి సి.నారాయణరెడ్డి జీవితంలో నిజమైంది.తన ఏడవఏటనే నేపథ్య రచన చేసినారు. ఆధునిక కవి, మహాకవి, నిత్య పరిశోధకుడు,, మహావక్త, విప్లవ కవి, ప్రయోక్త ఒకటేమిటి ప్రతిభను చాటే ఎన్ని బిరుదులున్నాయో వాటన్నిటికీ అర్హులు సినారె మాత్రమే. " రాసేవరకు జీవిస్తాను-- జీవితాంతం రాస్తూనే వుంటాను. అని ఎంతోమంది కవులు అంటూనే వుంటారు. కానీ ఆ మాటలు అక్షరాలా నిజం చేసిన వారు మహాకవి సినారె ఒక్కరే అని చెప్పాల్సిందే. వారి సాహిత్య ప్రస్థానం గురించి చెప్పాలంటే వారు బాల్యంలోనే రాసిన గేయపంక్తు

లను ప్రస్తావించవలసినదే. ముఖ్యంగా కులవ్యవస్థను ఖండిస్తూ.... మాలమాలని మచ్చరించి మీసాలు దువ్వేద వదేలా? / మాల మహామంత్రి యైన పూలమాల వేసెద వదేలా?.అన్నారు. విద్యార్థి దశలోనే ' నవ్వని పువ్వు' 'జలపాతం' ' విశ్వ గీతి'ల ను రచించి మంచి కవిగా కీర్తించబడ్డారు. 1953 లోనే ' సినీ కవి' అనే నాటికను రచించి నటించి ' పాత్రోచితం కాని పాటలను నిర్మాతలు ప్రోత్సహించినా రాయకూడదనే సందేశాన్నందించారు. నాలుగు సంగీత రూపకాలను ప్రకృతి అంశాలుగా చేసి పాత్రలను సృష్టించిన ' నవ్వని పువ్వు' అనే రూపకాన్ని అమ్మ కు అంకితమిచ్చి తల్లి ఋణానికి అక్షరాంజలి ఘటించారు సినారె. వారి సాహిత్యాన్ని కూలంకషంగా ప్రస్థావించడం అంటే ఎవ్వరికైనా అసాధ్యం. బింధువు లో సింధువును ఆవిష్కరించినట్లే. అందుకే మచ్చుకు కొన్ని కావ్యాలను ప్రస్థావించడం మాత్రమే సంభవించింది. అది కూడ విహంగ వీక్షణంగా. ఈ నల్లని రాలలో / ఏ కన్నులు దాగెనో/ ఈ బండల మాటునా/ ఏ గుండెలు మ్రోగెనో.. అంటూ ' రామప్ప' కోసం కాకతీయ కళావైభవాన్ని శిఖరాయమానం చేస్తూనే బండరాతికి కన్నులూ, గుండెలూ వున్నాయంటున్నారు సినారె. ఆ తరువాత అదే పాటను ఒక సినిమా లో వాడినారు. అది నేటికి సామాన్య శ్రోతల గుండెల్లో తిష్టవేసింది. నారాయణరెడ్డి తొలి కథగేయ కావ్యం ' నాగార్జున సాగరం ' కృష్ణానది పరిసరాలోని బౌద్ధారామాల నేపథ్యంలో కథసాగించినందున ఈ ప్రణయ కావ్యం చారిత్రకతను సంతరించుకొన్నది.... కృష్ణవేణీ తరంగిణీ పయః కింకిణులు త్రిశరణ క్వాణాల/దిసల నింపిననాడు శ్రీపర్వతాగ్రమ్ము/సింహలాగత బౌద్ధ బిక్షువుల/ విజ్ఞాన పీఠకమ్మగునాడు/....అన్న గానయోగ్యమైన గేయాన్ని అద్యతీయంగా కవిత్వీకరించి తన తెలుగు ప్రజలకే అంకితమిచ్చినారు. ఈ 'నాగార్జున సాగరం' గురించి తన ముందుమాటలో బహుముఖ సాహిత్య వేత్త, ప్రముఖ విమర్శకులు రాళ్లపల్లి అనంతకృష్ణ శర్మ ఇలా అన్నారు ' నారాయణరెడ్డి గారి కావ్యం తెలుగు నందున్న ఉత్తమ చారిత్రక కావ్యాలలో ఒకటియని నిస్సందేహంగా జెప్పవచ్చును. ఈ విధముగా వారు చరిత్రకొనర్చిన సేవ పాశ్చాత్య దేశములందు షేక్సుపియరు మొదలగు రచయితల మహాకావ్యములను జ్ఞప్తికి దెచ్చుచున్నది" అని వక్కాణించారు. మరొక ప్రముఖులు గొప్ప సాహితీ వేత్త పుట్టపర్తి శ్రీనివాసాచార్యులు తన ముందుమాట లో ' ఆనకట్ట వలన నాగార్జున కొండ మునిగిపోవుచున్నదే అన్న విచారము అవసరము లేదు, శ్రీ నారాయణరెడ్డి గారు నాగార్జునకొండకు ఒక శాశ్వత కాయము సృష్టించి యున్నారు" అని కితాబునిచ్చినారు. ప్రగతిశీల దృక్పథంతో విరచించిన సినారె దీర్ఘ కావ్యాలలో " విశ్వగీతి' సుప్రసిద్ధమైనది. ఇది శ్రమజీవుల బాగోగులను , సమాజ సంస్కరణ భావాలను వెదజల్లే 425 పంక్తులు గలిగిన సుదీర్ఘ కావ్యం. ఇంకొక చారిత్రక గేయకావ్యం " కర్పూర వసంతరాయలు". ప్రముఖ చారిత్రక పరిశోధకుడు మల్లంపల్లి సోమశేఖర శర్మ రచించిన "History of Reddys Kingdoms'లోని వస్తువుకు స్పందించిన సినారె కలం నుండి వెలువడిన మహత్తర చారిత్రక ప్రణయ కావ్యం. ఇది రెడ్డి రాజులలో ఒకరైన కుమారగిరిరెడ్డి కాలం నాటిది ఇందలి పాత్రలు చారిత్రకం, కథ మాత్రం కాల్పనికం. అబ్బురపరచే పద విన్యాసాన్ని ఝుళిపించే వైనం ఒక్క సినారె కలానికే వుంది. అది నర్తనసభాంగణం.ఆస్థాన నర్తకి లకుమ నాట్య విన్యాసం. ...అంతట మ్రోగెను అలలై సాగెను/పంచమ తాళం వసంతరాగం/ జడప్రకృతికే యిదె గిలిగింతలు/సమస్త వాద్యక్రమ సంయోగం/... అలా నర్తించే నర్తకి కూడ అవసమైనప్పుడు దేశం కోసం దేహత్యాగం చేసుకున్నదన్న గొప్ప సందేశాత్మక కావ్యం కర్పూరవసంతరాయలు .1977లోని రచన ' భూమిక. మనిషి నాగరికధాపరిణామాన్నీ, సంస్కృతి వికాసాన్ని గ్రహించిన దార్శనికుడు సినారె ఈ కృతిలో ఇలా అంటారు.... ఆ మనిషి పల్లవి ఈ గీతికి/ఆరిపోని పరిణామ జ్యోతికి/ ఆ చైతన్యమే ఆకృతి ఈ కృతికి/ అది భూమిక సకల జీవ సంస్కృతికి/ సినారె 'భూమిక 'కు విస్తరణ రూపమే ' 'విశ్వంభర' అంటారు. దేశ అత్యున్నత శిఖరాయమానమైన ' జ్ఞానపీఠ' పురస్కారమును పొందిన రెండవ తెలుగు కవి సినారె. అందుకున్నది 'విశ్వంభర' కావ్యానికి.. విశ్వంభర కావ్యం గురించి ఎంత చెప్పుకున్నా ఇంకా చెప్పుకోవలసినది ఎంతో మిగిలి వుంటుందంటారు విజ్ఞులు. ఈ కావ్య కథానాయకుడు --మనిషి, రంగ స్థలం --విశ్వం, ఆట స్థలం--ప్రకృతి, పరికరాలు-- ప్రకృతిలోని పరిసరాలు. తేదీలు, పేర్లు లేని కాలజ్ఞానానంతర్వాహికలు.ఈ కావ్యాన్ని చదవడం మొదలుపెడితే చివరిపేజీని చేరుకోగలం కాని , ఆవలి ఒడ్డును చేరుకోలేము. మచ్చుకు కొన్ని ...

ఆకృతిలోని వికారాలు/ఆత్మ కెందుకంటవు/అగుపించనిది నిత్యమా?/ అగుపించేది మర్త్యమా?./

ఎవరు చేసిన సృష్టి ఇది/చివరికి మృత్యువే సత్యమా?/నిరంతర జీవయాత్ర మరణానికి నేపథ్యమా/ఆకులు రాలక తప్పదంటే/ అంకుర దశ ఎందుకో?/ మరణం రాకతప్

కవి హృదయం స్పందిస్తే కవిత్వమే కాదు, కొత్త ప్రక్రియ కూడా పురుడుపోసుకుంటుంది. సాహితీ ప్రపంచంలోకి వచ్చిన ఎన్నో ప్రక్రియలు. కవుల కలాలను కదిలించాయి. నానీలు, నానోలు, రెక్కలు, వ్యంజకాలు, మతిపూసలు, హైకూలు, మొగ్గలు రన్నింగ్ కామెంట్రీ, శ్రీనిజాలు, రుబాయిలు, చుక్కలు, టుమ్రిలు ముక్తకాలు, గజల్స్, ఇలా ఎన్నో ప్రక్రియల్లో వేలాది మంది కవులు తమ కలాలను పదునుపెట్టారు. ఇన్ని ప్రక్రియల్లో డా॥ఎన్.గోపి సృష్టించిన 'నానీ' ప్రక్రియ సంచలనం సృష్టించింది. అన్ని వయసుల వాళ్లు ఈ ప్రక్రియను భుజాన వేసుకోవడం ఒకింత ఆశ్చర్యం. వందలాది 'నానీ' పుస్తకాలు వెలువడ్డాయి. నిన్న మొన్న కలం చేపట్టిన కవితో పాటు ప్రముఖ చలన చిత్రనటుడు కవి, రచయిత, కీ॥శే॥ రంగనాథ్ వరకు 'నానీల' ప్రక్రియలో పుస్తకాలు వెలువరించారు. అన్నిరకాల ప్రక్రియల్లో లక్షణాలు కన్పిస్తాయి. కానీ, ఇటీవల మరో ప్రక్రియ "సూక్ష్మ కావ్యం" పరుగులు తీస్తోంది. ఈ ప్రక్రియ సృష్టికర్త ఐ.ఎ.ఎస్. అధికారి బుర్రా వెంకటేశం.'సెల్ఫీ ఆఫ్ సక్సెస్" "గెలుపు-పిలుపు" వంటి రచనలతో సాహిత్య రంగంలో తనదైన ముద్ర వేసుకుని పాఠకుల మన్ననలు పొందారు. సాహిత్యం పట్ల మక్కువ వున్న అధికారులు కొందరే కన్పిస్తారు. అందులో బుర్రా వెంకటేశం ఒకరు. ఇపుడు తాను సృష్టించిన ఈ "సూక్ష్మ కావ్యం"ప్రక్రియలో నెగెటివ్ షేడ్స్ వుండవు. హాయిగా, పదాల పొందిక వుంటుంది. బందాలు బలవర్ధకమయ్యే స్థాయిలో కవిత్వం కన్పిస్తుంది.

-సంపాదకులు

అమ్మ- నాన్న

అమ్మ గీసిన బొమ్మను నేను
నాన్న కన్న కలల రూపం నేను.

అమ్మ చెక్కిన శిల్పం నేను
నాన్న మదిలో ఉన్న భావన నేను.

అమ్మ చెప్పిన కథను నేను
నాన్న చేసిన ప్రకటన నేను.

అమ్మ పాడిన పాటను నేను
నాన్న రాసిన గీతం నేను.

అమ్మ చేసిన ప్రతిమ నేను
నాన్న మెచ్చిన ప్రతిభ నేను.

అమ్మ నడుస్తున్న బాటను నేను
నాన్న వెళ్లాలనుకున్న గమ్యం నేను

అమ్మలోని ఆత్మవిశ్వాసం నేను
నాన్నలోని ఆత్మ గౌరవం నేను

అమ్మలోని దీక్షను నేను
నాన్నలోని దక్షత నేను.

అమ్మ ప్రేమకు ప్రతిబింబం నేను
నాన్నకు ప్రతిరూపం నేను.

అమ్మలోని శ్రామికుడి నేను
నాన్నలోని స్వాప్నికుడిని నేను .

అమ్మ చదివిన చదువు నేను
నాన్న పొందిన జ్ఞానం నేను

మొత్తంగా... అమ్మ లోకానికి ఇచ్చిన కానుక నేను
మొత్తంగా... నాన్న లోకానికి చేసిన వాగ్దానం నేను.

-బుర్రా వెంకటేశం,
9603804999

ఈ ప్రక్రియ లక్షణాలు..

1.ఏదైనా ఒక బంధం గూర్చి, అనుబంధం గూర్చి దైవం, ప్రకృతి, దేశం , తల్లి పిల్లలు .. భార్య భర్తలు. అక్క చెల్లెలు అన్నదమ్ములు ఇలా combination తో రాయాలి.
2.అమ్మ మరియు నాన్న .. దేశ భక్తి లో దేశం.. సైనికుడు లేదా దేశం.. దేశ వాసి..పార్వతి పరమేశ్వరుడు లక్ష్మి..విష్ణువుఅతామామ..భార్యాభర్త.. తల్లీ బిడ్డా..గురు శిష్యులు ఏదైనా సరే
3.పై శ్రీతినివ ఒక బంధం గూర్చి చెబితే.. కింద లైన్ దానికి జోడి తో.. మొదటి లైన్‌కి rhyme లా ఉండాలి..
4.పై లైన్‌ని కింది లైన్ contradic చేయవద్దు
5.మొత్తంగా 12 పాదాలు ఉండాలి..
6. కేవలం positive nature చివరలో ఒక profound statement ఉండాలి
7.ఆ అనుబంధం గూర్చి.. పూర్తి స్థాయి అవగాహన రావాలి అంటే ఒక కావ్యం చదివిన అనుభూతి రావాలి
8.బాధ .. దుఃఖం.. మోసం లాంటివి ఉండకూడదు హాయిగా .. మనస్సు తేలికవ్వాలి
9.ప్రతి లైన్‌లో నాలుగు లేదా ఐదు కు మించి పదాలు ఉండవద్దు
10.12 వ పాదం కొన్ని ఎక్కువ పదాలు ఉండవచ్చు.. కానీ ఎట్టి పరిస్థితుల్లో కూడా లైన్ కి 10 పదాలు మించవద్దు

రాధా కృష్ణులు

సువిశాల ఆకాశం లో హరివిల్లు కృష్ణ ప్రేమ
భూలోకంలో విరబూసిన అక్షర పూతోట రాధ ప్రేమ.
వీచే గాలిలో చల్లని సుగంధం కృష్ణ ప్రేమ
మువ్వల సవ్వడిలో మధుర సంగీతం రాధ ప్రేమ.
ఒంటరి ఊహల్లో తుంటరి ఆలోచన కృష్ణ ప్రేమ
నడిచే దారుల్లో తగిలే తడి జ్ఞాపకం రాధ ప్రేమ.
నింగిన చంద్రుడు నేలపై ఒంపిన వెన్నెల కృష్ణ ప్రేమ
చెంగుచెంగున ఎగసిపడే తుంటరి అలలు రాధ ప్రేమ.
నిదురకు చోటు లేని కాలువ కన్నుల్లా కృష్ణ ప్రేమ
మనసు కుదుటపడనివ్వని తలపుల మూగవీణ రాధ ప్రేమ.
వేదం మంత్రాల స్వర్ణ వర్ణ చరణాల్లా కృష్ణ ప్రేమ
నిత్య ప్రేమానురాగాల ఆకుపచ్చని ప్రమాణాల్లా రాధ ప్రేమ.
ప్రేరణ పూర్వక సువిశాల శాంతి ప్రపంచం కృష్ణ ప్రేమ
చింతలు లేని కమనీయ పరిమళ పుష్పగంధం రాధ ప్రేమ .
శిఖరమంత ఎత్తు, సముద్రమంత లోతు కృష్ణ ప్రేమ
ఏకాంత వాసన మర్మమెరుగని మట్టి గుడిసె రాధ ప్రేమ.
విశ్వమంతా ఊసులాడే వలపు ఉయ్యాల కృష్ణ ప్రేమ
దశదిశల రంగుల మేఘాల చెలిమి రాగాల రాధ ప్రేమ.
నూరు బాహువుల బంధాల పాదధూళి స్పర్శ కృష్ణ ప్రేమ
మహదానందంలో కరిగి ప్రవహించే కాంచన వరద రాధ ప్రేమ.
దేవాలయాల్లో నిత్య శంఖం పూరించేది కృష్ణ ప్రేమ
మహోన్నత కాంతి పుంజాల్ని వెదజల్లేది రాధ ప్రేమ
ప్రేమంటే పదేపదే తలుచుకోవడం కాదనేది కృష్ణ తత్త్వం..
ప్రేమంటే నిత్యం ఆంతర్యాల అల్లికలే అనేది రాధ తత్త్వం..

-శైలజామిత్ర
9290900879

నేను- నాన్న

నడిచే విజ్ఞాన సర్వస్వం నాన్న
ఆసర్వస్వపు ఆనవాలు నేను

హిమనగపు వ్యక్తిత్వం నాన్న
ఆ హిమం కరిగి పారే నది నేను

మేరు పర్వత ధీరత నాన్న
ఆ మేరువు నీడన పెరిగే తరువు నేను

ఆకాశమంత ఎద వాకిలి నాన్న
ఆ వాకిలి ముత్యాల ముగ్గు నేను

ఓరిమిలో భూమాత ప్రతిరూపం నాన్న
ఆ మట్టిలో పుట్టిన భూమిజ నేను

చైతన్య దీప్తి వెలయించు జ్వాల నాన్న
ఆ జ్వాల ప్రసరించే కాంతి నేను

చంద్రుడు కురిపించే వెన్నెల నాన్న
ఆ వెన్నెలలోని అమృతపు ధార నేను

సూరీడు ప్రభవించు కాంతి నాన్న
ఆ కాంతి రేఖల కిరణం నేను

చల్లని మలయమారుతం నాన్న
ఆ మారుతపు వెచ్చని స్పర్శ నేను

అంతులేని హృదయ వైశాల్యం నాన్న
ఆ మైదానంలో క్రీడాకారిణి నేను

మూర్తీభవించిన మానవత్వం నాన్న
ఆ మూర్తిమత్వపు స్మృతి నేను

నాన్నే నేనై నేను నాన్నకు అమ్మనై
నా పిల్లల్ని నాన్నా అని నోరారా పిలుచుకోనా
మనసంతా నాన్నని తలచుకోనా

-వేలేటి శైలజ
9441544806

దేశం..సిపాయి

నీ దేశం పేరేమిటన్నారు
సత్యమేవ జయతే అంటూ నా పేరు చెప్పాను

దేశం నీకెమిచ్చిందన్నారు
గుండె పై నిండుగా ఉన్న మూడు సింహాలు చూయించాను

దేశం ఇచ్చిన ఆస్తులు ఏమిటన్నారు
తరగని అహింసా..సత్యాగ్రహం ముందుకొచ్చి నిలిచాయి

దేశంకి మతముందా అన్నారు
అందరి అభిమాతమే మతం మన్న వేదం చూపించాను

మీరు పూజించే దేవుడి రూపం ఏమిటన్నారు
నాగలి పట్టిన రైతును చూపించాను

దేశంలో ఏమి చూసి గర్వపడాలన్నారు
భిన్నత్వం లో ఏకత్వం చూపించాను

దేశం ఏమి చేసింది అన్నారు
విశ్వ విపత్తులో ఆపన్న హస్తం మనదే అన్నాను

దేశానికి సంపద ఉందా అన్నారు
పరమత సహనం మించిన సంపద లేదన్నాను

దేశ గురువు ఎవరన్నారు
తరతరాల సంస్కృతి గురు పరంపరగా చూపించాను
దేశ నినాదం ఏమిటన్నారు
జైజవాన్ జై కిషాన్ చూపించాను

దేశ ముఖ చిత్రం ఏమిటన్నారు
దిశ మొల తో నిలబడ్డ
బోసి నవ్వులబాపుని చూపించాను
తెల్ల పావురాలను గాల్లో ఎగరేయ్యటం నీ ఇజం
నిత్య నిఘా నేత్రాలతో కాపాడుకోవటం నా నైజం
(బుర్రా వెంకటేశం గారి సూక్ష్మ కావ్య స్ఫూర్తి తో)

-సుధాశేఖర్..మిల్వాకీ..
అమెరికా 6306216815

సంగీతం -సాహిత్యం

సప్త స్వరాల కార్యం నీవు
నవరస భావాల కావ్యం నేను

'సరిగమపదని' శ్వాసవు నీవు
సరిపడు పదాల ధ్యాసను నేను

వీనుల విందగు గానం నీవు
విశ్వ శ్రేయస్సు భావం నేను

శృతి-లయ మీటే తాళం నీవు
ఎద -మది నాటే విషయం నేను

వివిధ తాళాల రాగం నీవు
విశిష్ట భావాల రంగం నేను

మధుర కూజితాల కోకిల నీవు
మంచి స్తోత్రాల కోవెల నేను

త్యాగరాయ కృతి సాధన నీవు
అన్నమయ్య పద కీర్తన నేను

అనేక స్వర విన్యాసం నీవు
నానార్థాల పదకోశం నేను

పశు పక్ష్యాది పారవశ్యం నీవు
పండిత పామరాది చైతన్యం నేను

సుందర రూపమగు దేహం నీవు
అందలి కదలాడు ప్రాణం నేను.

-వడ్డేపల్లి కృష్ణ
9246541699

గురు శిష్యులు

గురువు దగ్గర సాధకుడు శిష్యుడు
శిష్యుని బోధకుడు గురువు

గురువుకు హాయినిస్తుంది శిష్యుని సన్నిధి శిష్యుని వెలుగు గురువు
శిష్యునికి గురువే ఒక పెన్నిధి

గురువు కష్టానికి ఫలితం శిష్యుడు
శిష్యుని పుణ్యానికి ప్రతిఫలం గురువు

గురువు దృష్టిలో బంగారం శిష్యుడు
శిష్యుని దృష్టిలో పరసువేది గురువు

గురుని స్పర్శకు పులకరిస్తాడు శిష్యుడు
శిష్యుని ప్రేమకు పరవశిస్తాడు గురువు

గురుని భావనలో శిష్యుడు మహారథి
శిష్యుని భావనలో గురువు పార్థసారథి

గురువు ఆశించేది శిష్యుని మన్నన
శిష్యుడు ఆశించేది గురుని దీవెన

గురువు ఆశాదీపం శిష్యుడు
శిష్యుని జ్ఞానదీపం గురువు

గురువు ధీమా శిష్యుడు
శిష్యుని చిరునామా గురువు
గురువు మెరుపు శిష్యుడు

గురువు గర్వం శిష్యుడు
శిష్యుని సర్వం గురువు

గురువు భవిత శిష్యుడు
శిష్యుడి ఘనత గురువు

గురువు మలచినబొమ్మ శిష్యుడు
శిష్యుని అమ్మకాని అమ్మ గురువు

గురువు శ్రమకు ఫలం శిష్యుడు
శిష్యునికి దొరికిన వరం గురువు

-వేంకటలక్ష్మీ గాయత్రి రేగులగెడ్డ,
అనకాపల్లి.

తను-నేను

తను మలచిన శిల్పం నేను
నే రాసిన ప్రేమకావ్యం తను

దారిచూపే కిరణం తను
తనవెంట ఉండే నేస్తం నేను

నా మనసుపై గీసిన చిత్రం తను
తన హృదయస్పందన నేను

నా భావనలకు ప్రతిరూపం తను
తన కలలను నిజంచేసేది నేను

ఆలోచనలను కలిగించేది తను
వాటిని అక్షరరూపంలో బంధించేది నేను

గుండె గూటిలో కొలువుండేది తను
గూటిని గుడిగా మార్చింది నేను

స్వప్నలోక రారాణి తను
తన రక్షణ కవచాన్ని నేను

నా ఊహల్లో విహరించేది తను
తన ధ్యాసలో బతికేది నేను

నా తలపులలో నిలుచుండేది తను
తన నీడై వెంటనడిచేది నేను

శ్వాసలో శ్వాసగా కలిసేది తను
బద్రంగా మదిలో దాచేది నేను

అందంతో ఆకర్షించేది తను
బంధంగా మార్చుకుంది నేను

.ఎప్పటికీ కూడా నేనే తను
తను లేకుండా ఉండలేను నేను...

-వలిపే సత్యనీలిమ
9502156813

నువ్వూ-నేనూ

మిత్రమా! నేనేమో మా ఇంటి మహారాణిని!
నువ్వేమో మా పక్కింటి విరిబోణివి!

ప్రేమా స్నేహం కలగలిపిన మన అభిరుచులు
జీళ్ళూ పిప్పరమెంట్ లు కాకెంగిలి రుచులు

పెరట్లోని మల్లె పందిరి కింద మన ముచ్చట్లు
కట్టిన మాలలోని విరులన్నియు వినేటట్లు

ఇంటి ముంగిట చింత చెట్టు ఊయల ఒడి
ఇరువైపులా కూర్చుని పాడుకున్న పాటలసందడి

చేతిలో చేయి వేసుకుని కలిసి నడిచే వేళలు
ఇరువురి మోమున విరిసే హాస రేఖలు

లక్ష్మీ సరస్వతులని ఊరంతా పొగడ్తలు
ఉప్పు మిరపకాయలతో అమ్మ దిగదుడుపులు

సంగీతం నేనైతే నా పాట నీకు జోలపాట
సాహిత్యం నీవైతే నా వీనుల వెన్నెలపాట

కల్లోల సాగరాలు కలత పెట్టిన వేళల కన్నీరు
చల్లని నీమాట సేదదీర్చి కురిపించె పన్నీరు

నీ విజయానికి వెనుబలిమి నేనై నిలచి
నా గమనానికి ప్రేరణ నీవై నడిపించి

నేస్తమా! అని మధురంగా పిలిచే నా పిలుపుకి
ప్రాణమా! అనే మధురమైన నీ ప్రతి రవళి

ఉన్నది ఒక్కటే బుద్బుద జీవితం
జీవితాన ఒక్కరే నేస్తం అమూల్యం

బాల్యాన చిగురేసిన మన స్నేహలతా బీజం కడవరకూ
నిలవాలి ఊడలూనిన వటవృక్షమై

-చివుకుల శ్రీలక్ష్మి
9441957325

అక్షరం -కావ్యం

అకార మాత్రాన అల్పం నేను
అనంత భావాల శిల్పం తాను

అవ్యక్తమైన ఆనందం నేను
సువ్యక్తమైన అనుబంధం తాను

ఉర్విని నడిపించే శబ్దం నేను
ఊహాలోక పయనానికి అద్దం తాను

చదువుల తల్లి రూపం నేను
కళామతల్లి గుండెగుడి దీపం తాను

విద్యార్థుల నిత్య శ్వాస నేను
శోధకుల సత్య ధ్యాస తాను

సరస్వతీ పుత్రుల చిత్తం నేను
చెరగని జ్ఞాపకాల పొత్తం తాను

ఆశాసౌధ పటిష్ఠ పునాది నేను
అశయాల ప్రతిష్ఠకు అనాది తాను

చీకటిమాటున వెలుగుబీజం నేను
చిగురించిన కాంతిపుంజం తాను

విజ్ఞాన నేత్రానికి సవ్య మార్గం నేను
సుజ్ఞాన మార్గానికి దివ్య గమ్యం తాను

తిరుగులేని ఆయుధ వలయం నేను
తిర్యక్ తరంగ సమరాలయం తాను

నేను కావ్యకన్నియ హృదయద్వని..అక్షరం
తాను అక్షరామృత కలశనిధి..కావ్యం

- విశ్వైక
9550183143

పలక - బలపం

నల్లని నవ్వుల కలువవు నీవు
తెల్లని పరిమళ నడకను నేను

హృదయం పరచిన ఉదయం నీవు
పొడిచిన కులుకుల కిరణం నేను

కన్నులు తెరచిన జాబిలి నీవు
వెన్నెలలొలికెడు పున్నమి నేను

సాధన చేసిన గొంతువు నీవు
చక్కగ పలికే పాటను నేను

వానకు తడిసిన వాకిలి నీవు
పూసిన చిత్తడి వాసన నేను

నాలుగు చేతుల మట్టివి నీవు
నవ్వులు చిలికే మొలకను నేను

పసితనం ఒడిలో పాపవు నీవు
నొసటను పెట్టిన ముద్దును నేను

బాల్యపు బడిలో తొలినేస్తం నీవు
నేస్తం చేతికి వేలును నేను

అక్షరాలు దాచిన శిలవే నీవు
శిల్పాలను పొదిగే ఉలినే నేను

చదువులమ్మ చేతి వీణవు నీవు
మీటిన రాగపు సొగసే నేను

జ్ఞానశిఖరాలకు నీవు పునాదివి
నీ జంట గా నేను అందరి మనాదిని!.

-డా.కాసర్ల నరేశ్ రావు
9441406252

భూమి-ఆకాశం

జగతికి జనకుడు నీవు
సర్వస్వానికి జననిని నేను

నింగిన రాజువు నీవు
నేలన రాణిని నేను

అనంత విశ్వానికి ఆదరణ నీవు
సకల ప్రాణులకు ఆధారం నేను

రవి కిరణాలు జన్మస్థానం నీది
చైతన్యం పొందే అదృష్టమే నాది

చల్లని లోగిళ్ళకు వాకిలి నీవు
వెన్నెల స్పర్శకు పరవశించేది నేను

జగానికి రక్షణ శిబిరం నీవు
సృష్టికి కారణభూతిని నేను

అల ఆకసాన ఆలయం నీవు
ఇల వెలసిన దేవతను నేను

దప్పిక తీర్చే తండ్రివి నీవు
పంటను పండించే తల్లిని నేను

ఓజోన్ నిలయం అధిపతి నీవు
పర్యావరణానికి పెన్నిధి నేను

జీవ చరాలకు ఛత్రం నీవు
జనన మరణాలకు మహాప్రస్థానం నేను

భువనమున ఇంద్రధనస్సు అందాలు నీవి
ధరిత్రిన ముగ్గుల హరివిల్లులు నావి

ఇరువురి ధ్యేయం గమ్యం లక్ష్యం ప్రాణుల సంక్షేమం
కలిసిమెలిసి ఉంటేనే సర్వసౌభాగ్యలన్నది.

-అనూరాధ యలమర్తి
9247260206

జననీ జన్మభూమి

జన్మ ఘణంగా పెట్టి జన్మ నిచ్చును జనని
జన్మంత మనను మోసి అవాసమిచ్చు జన్మభూమి

రక్తాన్ని పాలుగా మార్చి పోషించు జననీ..
గుణాపాలు దించినా నీరిచ్చి ప్రాణాలు రక్షించు జన్మభూమి

తన జన్మంత మనకై ధారబోయును జనని
మన జన్మ సార్థకతకు ఆధార మవును జన్మ భూమి

కలత లెన్నున్నా దాచుకుని కాపాడు జనని
అలజడులెన్నున్న అక్కున చేర్చుకొని రక్షించు జన్మభూమి

అనంత స్వర్గమై హాయి నిచ్చు తన వడిలో జననీ
అలసిసొలసిన మనకు అన్ని తానై సేద దీర్చు జన్మభూమి

నీవు చెంతనుంటే పండుగల భావించు ప్రతిక్షణం జనని
నీ అండ తన ఆవేదనలుతీర్చే అస్త్రంగా భావించు జన్మభూమి.

అనుబంధాల అమృతం తాగించు జననీ
అడుగడుగునా నీ ఆత్మస్థైర్యాన్ని పెంచు జన్మభూమి

నీ ప్రతిభకు పదునుబెట్టును జనని
నీ ప్రతిభకు పట్టం కట్టును జన్మభూమి

నీ కీర్తి కిరీటం కు ఇంటి పేరిచ్చి పొంగిపోవును జనని
స్వర్ణాక్షరాలతో కూర్చి నీ కీర్తి ఆచంద్రతారార్కం చేయు జన్మభూమి

రెక్కలొచ్చాక పిట్టల్లా ఎగిరిపోకుంటే ఈ జన్మకిది చాలంటూ పొంగిపోవు జనని
ప్రతిభతాకట్టు బెట్టి పరుగెత్తకుంటే మేటి అయి వెలుగు జగతిలో జన్మభూమి

ఏ తల్లి కన్న బిడ్డవని పొగిడితే ఎవరెస్టనీత ఉప్పొంగు జననీ
ఏ దేశంలో నైనా నీ గెలుపుకు గర్వంగా నింగిలో విహరించు జన్మభూమి.

ఋణం తీర్చుకోలేము
ఉనికి నిచ్చే జనని,
ఉనికి కాపాడే జన్మభూమిది
అందుకే ... 'జననీ జన్మ భూమిశ్చ స్వర్గాదపి గరీయసి అన్నది వేదవాక్కు'

-డా.మంగళ మక్కపాటి.
స్వర్ణపుష్పం ఎడిటర్ & పబ్లిషర్
హృదయ భారతి చైర్పర్సన్..
రచయిత .కవయిత్రి.

జమీన్..జవాన్

సకల జనుల కోవెల నువ్వు
దేశభక్తితో వెలిగే కొలువు నేను
సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతి రూపం నువ్వు
భిన్నత్వంలో ఏకత్వపు ఆకృతి నేను
త్యాగానికి వీలునామా నువ్వు
నిస్వార్థానికి చిరునామా నేను
సాంచీ స్తూపం సంకేతం నువ్వు
సామరస్యపు సందేశం నేను
మానవీయ చరిత్ర పుటవి నువ్వు
మాననీయ చైతన్య పతాకం నేను
ప్రగతి రథపు ఇరుసువు నువ్వు
పరిపూర్ణ వ్యక్తిత్వపు దినుసును నేను
పూర్ణ కుంభపు ఆకారం నువ్వు
సరిహద్దుల్లో పల్లవించే ప్రాకారం నేను
విశ్వానికి సజరానా నువ్వు
భద్ర జీవితాలకు చిరునామా నేను
దుర్భేద్య రక్షణ హస్తం నువ్వు
ప్రజల్ని కాపాడే నిఘా నేత్రం నేను
నైతిక బలం. కోట్ల సేద్య బలగం నువ్వు
ధైర్యం.. స్థైర్యం కలగలిసిన స్వేదం నేను
విజయ గీతం నువ్వు
ఆత్మ విశ్వాస స్తోత్రం నేను
దేశమంటే ఎగిరే త్రివర్ణ జండాకు అడ్రస్
అది మరణానంతరం మా దేహం చుట్టుకునే గౌరవ డ్రెస్

- అయినంపూడి శ్రీలక్ష్మి
సెల్: 9989928582

అత్త - మామ

నా మెట్టినింటిని అల్లుకున్న తీగమల్లి మా అత్త
మా నట్టింటిని పేనుకున్న కల్పవల్లి మా మామ.

అమ్మను మరిపించిన లాలన మా అత్త
నాన్న తలపించిన ప్రేరణ మా మామ.

ఆనందాల పొదరిల్లు మా అత్త
మమతానురాగాల హరివిల్లు మా మామ.

మా ఇంటి గౌరవం మా అత్త
మా అందరి గర్వం మా మామ.

మా ఇంటి దీపం మా అత్త
మా కంటి వెలుగులు మా మామ.

అలసటలో ఉత్సాహం మా అత్త
అలజడిలో ప్రశాంతత మా మామ

విరామంలో నా నేస్తం మా అత్త
విపత్కరతలో మా అభయం మా మామ

మా పిల్లలకు చందమామ కథ మా అత్త
మా పిల్లలకు పెదబాలశిక్ష మా మామ

మా వంశ వన్నె మా అత్త
మా వంశ ప్రతిష్ట మా మామ.

నా ఆశలకు ఊపిరి నింపెను మా అత్త
నా ఆశయాలకు ఊతం ఇచ్చెను మా మామ.

మా అందరి దూరదర్శిని మా అత్త
మా అందరి మార్గదర్శి మా మామ.

ఎప్పటికీ నేటి నా స్థితికి కారణం మా అత్త
ఎప్పటికీ రేపటి నా ఉన్నతికి కారణం మా మామ

-జ్యోత్స్న దేవి
8374326210

భర్త - భార్య

అంబరమంత అనురాగం నువ్వు
అర్ణవమంత మమకారం నేను

భరించేటంత ఓపిక నువ్వు
సహించేటంత సహనం నేను

పలకరింపుల ప్రసన్నం నువ్వు
పులకరింతల పరమాన్నం నేను

మాన ప్రాణ జీవన రక్షణ నువ్వు
వినయ విధేయ ధైర్య సలక్షణ నేను

జీవితం తొలి నేస్తం నువ్వు
విజయం వెనుక హస్తం నేను

బహిరంగ భాగస్వామి నువ్వు
అంతరంగ కార్యదర్శి నేను

కష్ట సుఖాల కడలి నువ్వు
బరువు బాధ్యతల బుడమి నేను

పిల్లల ఆశయాలు తీర్చేది నువ్వు
నీతికథలు చదువు చెప్పేది నేను

అలలై ఎగసిపడే ఆవేశం నువ్వు
కలలై తపనపడే ఆలోచన నేను

రాజదర్పం నిండిన ఆత్మగౌరవం నువ్వు
ఆత్మీయత కూడిన ఆత్మాభిమానం నేను

అన్యోన్య దాంపత్యానికి నిదర్శనం నువ్వు
అంతులేని ఆనందానికి ఆదర్శం నేను

చివరి వరకు తోడుగా నడిచేది నువ్వు
చివరి వరకు నీడగా వచ్చేది నేను.

- డా. గుమ్మడి రామలక్ష్మి,
9025540435.

ప్రకృతి-సుకృతి

అంతా తానే అయినా ఎక్కడా కనబడనీయదు అహం
అది తలుచుకొని కరిగిపోతుంటాం అహరహం.
తన, సమస్తం పరార్థం కావాలనుకుంటుంది తాను
మనకోసమే ఈ సమస్తం ఉందనుకునే వెర్రివాళ్ళం మనం.
వెన్నెల జలపాతాలు వేకువ కువకువ లక్కడ అనంతం
చిరునవ్వులు మోస్తూ తిరగగల్గితేనే మన సొంతం.
గర్జించే మేఘాలు ఝంఝామారుతాలు వచ్చేపోయే అతిథులు
హృదయగతులు అతలాకుతలం కాగానే చూసుకుంటాం
మనం తిథులు.
గడ్డ కట్టించే చలిని గుండెల్లో దాచుకొస్తుందా దొరసాని
కోరికల చలిమంటలతో సమన్వయం సాధించే
ఆరాటం మన భేయిమాని.
పగటి శ్రమఘర్మజలాన్ని జాస్మిన్‌లా పరిమళింపజేస్తుంది రేయి
శ్రమజీవన సౌందర్య దర్శనం ఐనప్పుడే మనకు అది హాయి.
తన నవ్వు చంద్రహాసం
మన అవివేకం మిగులుస్తుంది పరిహాసం.
ఆగ్రహంలోనూ అనుగ్రహం ఆమె నైజం
నిగ్రహాన్ని సాధించలేని బలహీనత మనలోని నిజం.
సహజ సౌందర్య బృందావనం ఆమె
కృత్రిమ సౌకర్యాల ఆరాటాల పోరాటఫలం మనం.
కనుసన్నతో మనల్నైల గల మహిమాన్వితం ఆమె శక్తి
ఎన్ని వేషాలయినా నిలువజాలదు మన కుయుక్తి.
ఇవ్వడమే తెలిసిన దాతృత్వ మాతృత్వపు మమకారం ఆమె
తీసుకోవడం కోసం ఎంతకైనా దిగజారగల
సమర్థులం మనం.
అందుకే..
సమస్తాన్ని ధరించి భరించి వరించేది ప్రకృతి
అందులో సజీవంగా జీవించ గల్గడమే మన సుకృతి.

-దోరవేటి
సెల్:9866251679

అమ్మమ్మ -మనుమరాలు

అమ్మమ్మ తలంటు పోసి సింగారించింది !
అద్దంలో చూసుకుంటే అచ్చం చదువుల తల్లిలాగే నేను !

అమ్మ ముఖం అమ్మమ్మ లాగే !
హాయ్ ! నా ముఖం కూడ అమ్మమ్మ పోలికే !

అమ్మమ్మ పెద్ద బుక్కలు నోట్లో పెడుతుంటుంది!
కమ్మగా కరిగి తిన్నట్లే ఉండదు మరి

అమ్మమ్మ చెప్పే కథలలో నేనే మహా రాణిని !
పెద్ద పెరిగి రాజ్యాలు ఏలుతాను !

సెలవులలో అమ్మమ్మ ఊరే ఊటి కాశ్మీరు !
పెరటి చెట్ల గాలి చల్లగా ఆరోగ్యం !

అమ్మమ్మ జోకొడుతుంటే నిద్ర నిండార వస్తుంది !
తెల్లారినట్లే తెలియదు !

అమ్మమ్మ చేయి పట్టుకుని వాకింగ్ వెల్తాను !
కోసు కోసైనా దూరమే అనిపించదు

అమ్మమ్మ దగ్గర వంట నేర్పుగా నేర్చుకుంటున్నాను !
రేపు అమ్మ నాన్నకు కమ్మగా వండి పెడతాను బ్రేవు !

గుండ్రటి తెలుగు అక్షరాలు దిద్దించింది అమ్మమ్మే !
అందుకే నా అక్షరాలు ముత్యాలు !

.ఏ పంక్షన్ కు వెళ్లినా సందడిగా అమ్మమ్మ అమ్మ నేను !
మేం లేకుంటే ఆ పంక్షన్ కు కళనే ఉండదట!

ఆల్బమ్ నిండా అమ్మమ్మతో నా ఫొటోలెన్నెన్నో
తిప్పి చూస్తుంటే కాలమే తెలియదు
కొలవలేని ప్రేమ అమ్మమ్మది !
మా అమ్మమ్మకు తెలియని విషయమే లేదు
ఎన్ని డాక్టరేటులు ఇచ్చినా తక్కువే.

-కందాళై రాఘవాచార్య
8790593638

టీచర్ - నేను

పెన్సిల్ పడితే మురిసింది టీచర్
నాకు అక్షరాలు నేర్పి గెలిచింది టీచర్

అందమైన దస్తూరి రాయించింది టీచర్
నాకు గుడ్ వేసి మురిసింది టీచర్

ఆటపాటలు యోగ నేర్పింది టీచర్
నాకు ఆరోగ్య సూత్రాలు చెప్పింది టీచర్

ఆలస్యమొస్తే కసిరింది టీచర్
నాకు మొట్టికాయలు ఎన్నో వేసింది టీచర్

అన్నింట్లో నేనే ముందుడాలంది టీచర్
నాకు ప్రైజులొస్తే గర్వించింది టీచర్

పెరిగి గొప్పవాడివి అవ్వాలంది టీచర్
నాకు ఐఏఎస్ గోల్ అంది టీచర్

విజ్ఞానము, విలువలు తెలిపింది టీచర్
నాకు భారతీయత అంటే చెప్పింది టీచర్

పది జి పి ఏ కోసం కొట్టింది టీచర్
నాకు పదిపాయింట్లు వస్తే పొంగింది టీచర్

బతుకు విలువ ఏమిటో చూపింది టీచర్
నాకు అమ్మా నాన్న దైవమని తెలిపింది టీచర్

నన్నొక జ్ఞానిగా మార్చింది టీచర్
నాకు బతుకు బాటను వేసింది టీచర్

గొప్ప అధికారి నేనని టీవీలో చూసింది టీచర్
నాకు చిన్నప్పటి గురువు తానని మురిసింది టీచర్

తనను వెతుక్కుంటూ వెళ్లిన నన్ను ముద్దాడింది టీచర్
నాకు ఈ పదవి తన కృషే అంటే
చాలు తనకని సంతృప్తి పొందింది టీచర్...!!

-రమాదేవి కులకర్ణి
8985613123

అతను...ఆమె

అతని బతుకు చిత్రం ఆమె
ఆమె రంగుల ప్రపంచం అతను

అతని జీవన యానం ఆమె
ఆమె బతుకు బాట అతను

అతని కంటి పాప ఆ సీఎంమె
ఆమె కలల రూపం అతను

అతని హృదయ స్పందన ఆమె
ఆమె ఊపిరి దీపం అతను

అతని ఆశల సౌధం ఆమె
ఆమె ప్రేమ గవాక్షం అతను

అతని పాటకు శృతి ఆమె
ఆమె ఆటకు లయ అతను

అతని హృదయాకాశంలో తార ఆమె
ఆమె ఎద గగనాన చంద్రుడతడు

అతని జీవిత పుష్పానికి తావి ఆమె
అతని హృదయ లతకు ఆధార మతడు

అతనికి వెలుగునిచ్చే దీపం ఆమె
ఆమె ని వెలిగించే ఇంధన మతడు

అతని సంపద సర్వస్వం ఆమె
ఆమె సౌఖ్యం సౌభాగ్యం అతడు బి

అతని గెలుపు తీరం ఆమె
ఆమె వలపు గీతం అతను

అతనికి చెలిమి కలిమి ఆమె
ఆమెకు తోడు నీడ అతను

-చెళ్లపిల్ల శ్యామల
విజయనగరం

ఊర్కొండలో ఘనంగా జరిగిన మహాకవి డా॥సినారె 91వ జయంతి ఉత్సవాలు, సాహిత్య పురస్కారాల ప్రదానం

తెలుగు జాతి ఎన్నటికీ మరువలేని మహాకవి డా॥ సి. నారాయణరెడ్డి

విశిష్ట అతిథిగా పాల్గొని మాట్లాడుతున్న ప్రముఖ కవి డా॥నందిని సిధారెడ్డి

తెలుగు జాతి ఉన్నంత వరకు ఎప్పటికీ మరువలేని, మరపురాని మహాకవి డా॥సి. నారాయణరెడ్డి అని జడ్చర్ల ఎమ్మెల్యే, మాజీ మంత్రి డాక్టర్ సిహెచ్. లక్ష్మారెడ్డి అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా ఊర్కొండ మండల కేంద్రం ప్రౌఢమికోన్నత పాఠశాల ఆవరణలో మహాకవి సినారె కళాపీఠం ఆధ్వర్యంలో జరిగిన డా॥సి. నారాయణరెడ్డి 91వ జయంతి వేడుకలు, సాహిత్య పురస్కారాల ప్రదానం, సంస్థ 3వ వార్షికోత్సవ వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. హనుమాజీపేట గ్రామంలో జన్మించి ఒక్కోమెట్టు ఎక్కివస్తూ జ్ఞానపీఠం అధిరోహించి తెలుగు వాళ్లకు తరగని కీర్తిని తీసుకువచ్చారని ఆయన అన్నారు. ఒకటి రెండు సందర్భాలలో కలిసినప్పటికీ ఆ జ్ఞాపకాలు నా మనస్సులో శాశ్వతంగా నిలిచిపోయాయన్నారు. అలాంటి గొప్పవని అని అన్నారు.

తెలంగాణ భాషా సాంస్కృతిక మండలి అధ్యక్షుడు, ఖైరతాబాద్ డిగ్రీ కళాశాల తెలుగు శాఖ అధ్యక్షుడు డా॥ గంటా జలంధర్‌రెడ్డి ప్రసంగిస్తూ ఇలాంటి కార్యక్రమం చేయాలంటే ఆసక్తితో పాటు కుటుంబ సభ్యుల సహకారం కూడా ఎంతో అవసరం అన్నారు. ఇందుకు రాములుతో పాటు అతని భార్య సుమిత్ర, ఇద్దరు కొడుకులు కూడా కార్యక్రమంలో భాగస్వాములు కావడం సంతోషం కలిగించిందన్నారు. సాహిత్య కార్యక్రమాలు కేవలం నగరాలకే పరిమితం కాకుండా ఇలా మండల కేంద్రాలలో, గ్రామాలలో జరగటం, ఎంతో శుభ పరిణామం అని అన్నారు. ఎం.పి.పి. బక్కరాధ జంగయ్య మాట్లాడుతూ గొప్పకవి జయంతిని మా మండల కేంద్రంలో జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. జడ్.పి.టి.సి. బచ్చలకూర స్థాపించిన **సినారె జీవన సాఫల్య తొలి పురస్కార్ని** నేటినిజం దినపత్రిక సంపాదకులు బైస దేవదాసుకు అందజేశారు.

సాహిత్య పురస్కారాలను డా॥ తుమ్మల దేవరావ్ (ఉమ్మడి ఆదిలాబాద్) డా॥ వైరాగ్యం ప్రభాకర్ (ఉమ్మడి కరీంనగర్), సి.వి. శ్రీనివాస్ (ఉమ్మడి నల్లగొండ), సిహెచ్. ప్రకాశ్ (ఉమ్మడి నిజామాబాద్), పుట్టి గిరిధర్ (ఉమ్మడి మహబూబ్‌నగర్) డా॥ బెల్లంకొండ సంపత్‌కుమార్ (ఉమ్మడి మెదక్) వెన్నెల సత్యం (ఉమ్మడి రంగారెడ్డి) డా॥ భేరి సునితా రామమోహన్‌రెడ్డి (ఉమ్మడి వరంగల్)లకు ఎమ్మెల్యే డా॥ లక్ష్మారెడ్డి, ప్రముఖ కవి డా॥నందిని సిధారెడ్డి, తెలంగాణ సాహిత్య అకాడమీ ఛైర్మన్ బాద్ని శివకుమార్ చేతుల మీదుగా అందుకున్నారు. కార్యక్రమాన్ని తేజ సాహిత్య సేవా సంస్థ అధ్యక్షుడు డా॥ పోరెడ్డి రంగయ్య వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సాహితీ ప్రముఖులు మౌనశ్రీ మల్లిక్, కందు కూరి శ్రీరాములు, గుడి పల్లి వీరారెడ్డి, దేవినేని అరవిందరాయుడు, డా॥ మంగళం పల్లి శ్రీనివా సులు, సంస్థ కార్యదర్శి సుమిత్ర, సాయిచరణ్, సాయికృష్ణ, రఘు రాములు గౌడ్,సర్పంచులు తల సాని అనిల్‌రెడ్డి, రాజయ్య, అనంత, సునీత శివరాణి మాట్లాడే అంశంపై పూర్తి సాధికారతతో ప్రసంగించేవారన్నారు. అలాంటి మహాకవి, మహావక్త పేరిట పురస్కారాలు ఏర్పాటు చేసి ఇలా ఇంత చక్కని వాతావరణంలో సాహిత్య కార్యక్రమం చేయడం ప్రత్యేకంగా అనిపిస్తుంది అన్నారు. సినారె పేరిట ఏర్పాటు చేసిన తొలి జీవన సాఫల్య పురస్కారం నాకు ఇవ్వడం మరింత ఆనందం కలిగిస్తుందన్నారు.

నేటినిజం సంపాదకులు బైస దేవదాసకు 'జీవన సాఫల్య పురస్కారం' ప్రదానం చేస్తున్న శ్రీమతి బచ్చలకూర శాంతకుమారి రవి, డా॥నందిని సిధారెడ్డి, డా॥సి. లక్ష్మారెడ్డి, శ్రీమతి బక్కరాధ జంగయ్య, బాద్మి శివకుమార్, డా॥ గంటా జలంధర్‌రెడ్డి, మల్లేకేడి రాములు.

రథ చోధకుడిగా పుష్కరకాలము జ్ఞాన పీఠం తో సహచర్యం చేసిన ఘనుడు రాములుగారు, స్వామి భక్తి తో పీఠాన్ని ప్రారంభించి,చేస్తున్న సాహిత్య యజ్ఞం నిరంతరం కొనసాగాలని, ఆ భగవంతుడు రాములు గారిని చల్లగా చూడాలని కోరుకుంటూ ...

డా. సునీత రామ్ మోహన్ రెడ్డి
9848283208

ముఖ్య అతిథిగా విచ్చేసిన జడ్చర్ల ఎమ్మెల్యే డాక్టర్ సి. లక్ష్మారెడ్డి.

ఎంతో ప్రభావితం చేశాయి. వారి సాహిత్య గంధం కొంతైనా మనకు సోకుతుందని అనుకుంటున్నాను. ఈ పురస్కారం నన్ను మరింత మంచి కవిత్వపు దారిలో నడిపిస్తుంది, బాధ్యతను పెంచుతుంది. ఎంతో ఆత్మీయంగా సాగిన సభ ఎప్పటికీ గుర్తుంటుంది. రాములు, పోరెడ్డి గార్ల ఆధ్వర్యంలో నాయకులు, పుర ప్రముఖులు, సాహితీ వేత్తల నడుమ ఆహ్లాదకరంగా నడిచింది.

– పుట్టి గిరిధర్
మహబూబ్ నగర్

మహాకవి సినారె సాహిత్య పురస్కారానికి నన్ను ఎంపిక చేయడం ఆనందం కలిగించింది. సంస్థ అధ్యక్షులు మల్లేకేడి రాములు గారికి కృతజ్ఞతలు. ఈ పురస్కారం కవిగా నాకు మరింత బాధ్యతను పెంచింది. సినారె గారిని స్వయంగా చూడకపోయినా ఇవాళ కళ్ళ ముందు సాక్షాత్కారం అయినట్టుగా ఉంది. ఇటువంటి ఆత్మీయసభ ఎంతో వైభవంగా నిర్వహించిన మహాకవి సినారె కళాపీఠం వారికి ధన్యవాదాలు.

–వెన్నెల సత్యం
రంగారెడ్డి జిల్లా

తేలికైన పదాల అల్లికతో పాటలు కూర్చి,కొంగ్రొత్త సొగసులను వాటికి అద్ది,అనుభూతుల ఆకాశంలోకి మనల్ని నెట్టి,తన కవితాధారల్లో మునకవేయించిసినీ తెలుగుజాతి గర్వించదగ్గ మహాకవి, జ్ఞానపీఠ అవార్డు గ్రహీత డాక్టర్ సి.నారాయణరెడ్డి గారి పేరు మీద ఏర్పాటైన సినారే కళాపీఠం పురస్కారానికి నన్ను ఎంపిక చేయడం ఎంతో మహదానందం కలిగించింది. ఈ అవార్డు రచయితగా నా సామాజిక బాధ్యతను మరింతగా పెంచింది. కార్యక్రమం ఆద్యంతం ఎంతో ఉత్సాహభరితంగా కొనసాగించిన సినారె కళాసంస్థ అధ్యక్షులు మల్లేకిడి రాములు గారికి, అన్నీ తానై ముందుండి నడిపించిన సభాసామ్రాట్ శ్రీ పోరెడ్డి రంగయ్య గారికి ధన్యవాదాలు. నాతోపాటు ఎంపికైన పురస్కార గ్రహీతలం దరికీ అభినందనలు.

–సి.వి.శ్రీనివాస్
యాదాద్రి జిల్లా

బహుముఖ ప్రజ్ఞాశాలి, డాక్టర్ సి.నారాయణరెడ్డి పేరిట ఒక కళా పీఠాన్ని ఏర్పాటు చేసిన మల్లెకెడి రాములు సాహితీ కృషి తెలుగు సాహిత్య చరిత్రకు గర్వకారణం.ఆయన తెలుగు సాహితీ ప్రపంచానికి కుందుర్తి అవార్డ్ స్వీకరించిన యాది మరిచిపోలేనిది. వారి అందుకున్న ఉత్తరం పుస్తకాల్లో భద్రపర్చుకున్న నెమలీక ల మనసుపుస్తకం లో భద్రపర్చుకున్నాను. వారి పేరిట పెడికే రాము పురస్కారాలు ఇవ్వడం సామాన్యుడు కవి ఇచ్చిన గొప్ప భూషణం. వారి ప్రేమకు అసలు చిరునామా!! గతంలో సినారె పురస్కార్ని మట్టి పాదాలు కవిత్వానికి అందుకున్నానుమళ్ళీ మహాకవి సినారె కళాపీఠం ద్వారా సాహితీ పురస్కార్ని అందుకోవడం జీవిత చరమాంకం వరకు నిలిచే స్మృతి!!ఉమ్మడి పాలమూరు జిల్లా కొండలు. రాళ్ల సోయగాలు. చెలుకల మట్టిపరిమళం;తేజోమూర్తుల స్మృతులు; జానపద జావళులు;తుంగభద్ర–కృష్ణ నదీ తీర చరితలు; ఆచల మార్మికతత్వాలు; ఆత్మీయ కవిమిత్రుల పలుకరింపులు; అతిథుల ప్రసంగాలు; కుటుంబ సభ్యుల అలవికాని ప్రేమ; పుస్తకాలు పంచుకోవడం; ఛాయా చిత్రాలు తీసుకోవడం;కలిసి సామూహిక భోజనం చేయడం ఒక్కటేమిటి ఆద్యంతం గుర్తుండిపోయే ఈ పురస్కారం అందుకోవడం మరిచిపోలేనిది.సంస్థ నిర్వాహకులకు; సహచర అవార్డ్ గ్రహీత లకు; అతీథులకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు; ధన్యవాదాలు

–తుమ్మల దేవరావ్,

మహాకవి సినారె గారితో నా ప్రయాణం "బాపు" అనే పిలుపుతో ప్రారంభమైంది. ఆనాటి నుండి ఆయనతో అనేక మధురానుభూతులు, ఎన్నెన్నో జ్ఞాపకాలు, వేదికల మీద సినారె అందజేసిన, సారస్వత పరిషత్తులో నాతో మాట్లాడిన సంభాషణలు అన్నీ ఇన్నీ గావు అయినప్పటికీ అన్న డా॥ పోరెడ్డి రంగయ్య ఆధ్వర్యంలో జరిగిన 'మట్టిని మరువలేను" పుస్తకావిష్కరణ సభలో "ప్రకాశ్ మనమధ్య అనుబంధం దశాబ్దమైంది కదా" అని సినారెగారు చెప్పడం సంతోషాన్నిచ్చింది. అలాంటిది ఆయన పేరుతో "మహాకవి సినారె సాహిత్య పురస్కారం అందుకోవడం అనేది ఎంతో అదృష్టం వుంటేతప్ప జరిగేది కాదు.

సినారె కళాపీఠం వ్యవస్థాపక అధ్యక్షులు రాములన్నతో కూడా నా అనుబంధం ప్రారంభం నుండే ఉంది. ఈ సినారె సాహిత్య పురస్కారానికి నన్ను ఎంపిక చేసిన కమిటీకి మరియు నన్ను, అన్ని సందర్భాలలో వెన్నుతట్టి ప్రోత్సహించిన "నేటినిజం" పత్రిక సంపాదకులు, ఆత్మీయులు బైస దేవదాసు గారికి, మౌనశ్రీ మల్లిక్ గారికి వినమ్ర నమస్సులు కృతజ్ఞతలు..

–సి.హెచ్ ప్రకాశ్, కామారెడ్డి.

పురస్కార గ్రహితలు

డా॥ వైరాగ్యం ప్రభాకర్

డా॥ తుమ్మల దేవరావ్

సి.వి. శ్రీనివాస్

సి.హెచ్.ప్రకాశ్

పుట్టి గిరిధర్

టి గొప్ప వ్యక్తి దగ్గర డ్రైవర్‌గా పని చేసిన డ్రైవర్ మల్లెకేడి రాములు ఇలా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉమ్మడి జిల్లాకు ఒకరి చొప్పున పురస్కారం అందచేయడం గొప్ప విషయం అన్నారు. వచ్చే సంవత్సరం నేను కూడా ఈ కార్యక్రమంలో భాగస్వామినై మరింత గొప్పగా నిర్వహించే ప్రయత్నం చేస్తానన్నారు.

విశిష్ట అతిథిగా పాల్గొన్న ప్రముఖ కవి, తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి అధ్యక్షుడు డా॥ నందిని సిధారెడ్డి మాట్లాడుతూ, పాఠశాల స్థాయి నుంచే కవిగా తనను తాను రుజువు చేసుకున్న ప్రతిభావంతుడు సినారె అని, ముఖ్యంగా ఆయన మనిషిని అమితంగా గౌరవించాడని, ఆయన తెలంగాణ నేలపై పుట్టడం మనందరికీ గర్వకారణమని అన్నారు. తెలంగాణ రచయితల సంఘం స్థాపించి మహాకవి దాశరథితో కలిసి తెలంగాణ అంతటా తిరుగుతూ ఒక చైతన్యం తీసుకువచ్చారన్నారు. దేవుడు మనిషి ఇద్దరిలో ఎవరో ఒకరిని ఎంచుకోవలసి వచ్చినపుడు మనిషివైపే మొగ్గుచూపిన నిలువెత్తు మానవతామూర్తి సి॥నారాయణరెడ్డి అని అన్నారు. ఇప్పటివరకు ముగ్గురు తెలుగు కవులకు జ్ఞానపీఠ పురస్కారాలు వస్తే అందులో తెలంగాణ నుంచి ఈ పురస్కారం అందుకున్న ఏకైక సాహితీవేత్త సినారె అన్నారు. ఆయన మనమధ్య లేకున్నా ఆయన కవితాక్షరం మాత్రం శాశ్వతమైం దన్నారు. **"నన్ను దోచుకుందువటే"** అంటూ ప్రణయ గీతం రాసినప్పటికీ, తెలుగు భాషా సాహిత్య ప్రేమికుల హృదయాలను గెలుచుకున్న ఘనత ఆయనకు దక్కిం ్నారు. అలాంటి సాహితీమూర్తి పేరిట సాహిత్య పురస్కారాలు ఇవ్వటం రాములు చేస్తున్న శాంతకుమారి రవి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమం విద్యార్థులు ముందు జరిపినట్లయితే వారికి సాహిత్యంపట్ల కవిత్వం పట్ల మరింత ఆసక్తి పెరిగే అవకాశం ఉంటుందన్నారు. గ్రామ సర్పంచ్ కొమ్ము రాజయ్య ప్రసంగిస్తూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా గ్రామాలలో ఉన్న యువకులు కవిత్వం పట్ల అవగాహన పెంచుకొని సృజనవైపు వచ్చే అవకాశం మెండుగా ఉంటుందన్నారు.

కార్యక్రమ నిర్వాహకుడు, సంస్థ అధ్యక్షుడు మల్లెకేడి రాములు మాట్లాడుతూ డా॥.సి. నారాయణ రెడ్డి దగ్గర నేను డ్రైవర్‌గా పని చేయడం నా పూర్వజన్మ సుకృతమన్నారు. సమయపాలనకు పెట్టింది పేరన్నారు. ఎంత చిన్న కవి వచ్చినా వాళ్లను ప్రోత్సహించేవారే తప్ప ఎన్నడూ కించపరచని గొప్పగుణం ఆయనది అన్నారు. ఆ మహానుభావుని పేరు మీద పురస్కారాలు ఇవ్వడం నాకు చాలా తృప్తిని కలిగిస్తుందన్నారు.

అనంతరం మహాకవి డా॥సి. నారాయణరెడ్డి పేరిట ఏర్పర్చిన సాహిత్య పురస్కారాలను అందజేశారు. ఈ సంవత్సరం ఎం.పి.టి.సి. లావణ్య గ్రామ ప్రముఖులు, సాహిత్యాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అదే విధంగా 2021-22 విద్యా సంవ త్సరానికి 10వ తరగతి లో ఉత్తమ గ్రేడులు (జిపిఎ) సాధించిన మాదారం, రాచల పల్లి, ఉర్కొండ గ్రామ విద్యార్థులకు నగదు పురస్కారం, ప్రశంసాపత్రం అందజేశారు.


డా॥భేరి సునితా రామమోహన్‌రెడ్డి

డా॥ బెల్లంకొండ సంపత్‌కుమార్


వెన్నెల సత్యం

జీవన సాఫల్య పురస్కార గ్రహిత బైస దేవదాసు స్పందన

నేను డా॥.సి. నారాయణరెడ్డి గారితో కలిసి దాదాపు వందపైచిలుకు కార్యక్రమాలలో పాల్గొన్న సందర్భాలు ఉన్నాయి. సభలకే ప్రత్యేక ఆకర్షణగా నిలిచేవారు. సమయపాలనతో పాటు మహాకవి సినారె సాహిత్య పురస్కారాన్ని అందుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నాను..

–డా.మైాగ్యం ప్రభాకర్
కరీంనగర్.



సభకు స్వాగతం పలికిన డా॥ పోరెడ్డి రంగయ్యను, 'మహాకవి సినారె కళాపీఠం' అధ్యక్షులు మల్లేకేడి రాములును సత్కరిస్తున్న డా॥సి. లక్ష్మారెడ్డి, డా॥నందిని సిధారెడ్డి.

పురస్కార గ్రహితల స్పందన...

మహా కవి సి నా రె పేరిట నాకు పురస్కారం అందించిన రాములు గారికి, ఎంపిక చేసిన పోరెడ్డి గారికి ధ్యవాదములు,

మహాకవి సినారె పేరు మీద పురస్కారం అందుకోవడమంటే వారి చల్లని దీవెనలు ప్రత్యక్షంగా మనకు అందించి నట్లేనని భావించవచ్చు. వారి జ్ఞాపకాలు వినీలాకాశంలో ధృవతారలా నిలిచిన, విశ్వవ్యాపితమైన నరుడు, విశ్వంభరుడు సినారె గారు. వారి పేరుమీదుగా మల్లేకేడి రాములు గారు ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి చేస్తుంది. నాకు ప్రేరణ నిచ్చింది స్ఫూర్తినిచ్చింది. ఎంపిక చేసిన కమిటీకి నిర్వాహకులకు కృతజ్ఞతలు.

–డాక్టర్ బెల్లంకొండ
సంపత్ కుమార్,99085 19151

కవిత్వానికి గుర్తింపు...మహాకవి సినారె కళాపీఠం వారి సాహితీ పురస్కారం అందుకోవడం జీవితంలో మరిచిపోలేనిది. తెలంగాణ మాగానీలో పుట్టిన సినారె అక్షరాలతో విశ్వ అంబరాన్ని ఏలినారు. హనుమాజిపేట మట్టిపరిమాలన్ని మాటల్లో, కమనీయ పాటల్లో గుభాళింపజేశారు. ఆ మహాకవి చేతుల మీదుగా రంజని కుంచుకోవడం; ఛాయా చిత్రాలు తీసుకోవడం;కలిసి సామూహిక భోజనం చేయడం ఒక్కటేమిటి ఆద్యంతం గుర్తుండిపోయే ఈ పురస్కారం అందుకోవడం మరిచిపోలేనిది.సంస్థ నిర్వాహకులకు; సహచర అవార్డ్ గ్రహీత లకు; అతీథులకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు; ధన్యవాదాలు

–వెన్నెల సత్యం,
రంగారెడ్డి జిల్లా

తేలికైన పదాల అల్లికతో పాటలు కూర్చి,కొంగ్రొత్త సొగసులను వాటికి అద్ది,అనుభూతుల ఆకాశంలోకి మనల్ని నెట్టి,తన కవితాధారల్లో మునకవేయించిసినీ ఆదర్శనీ యుడు.ఆయన తపనకు తగ్గట్టుగా, సినారే తో అనుబం ధం గల పోరెడ్డి రంగయ్య గారి సహకారం సభా నిర్వహణ మర్చిపోలేనిది. మహాకవి సినారె రాష్ట్ర పురస్కారాలకు నన్ను ఎంపిక చేయటం చాలా సంతోషం.ఈ పురస్కారం నాకు మరింత సాహిత్య సమాజిక బాధ్యతలను ఎరుక నాకు ప్రేరణ నిచ్చింది స్ఫూర్తినిచ్చింది. ఎంపిక చేసిన కమిటీకి నిర్వాహకులకు కృతజ్ఞతలు.

–డాక్టర్ బెల్లంకొండ
సంపత్ కుమార్,99085 19151

కవిత్వానికి గుర్తింపు...మహాకవి సినారె కళాపీఠం వారి సాహితీ పురస్కారం అందుకోవడం జీవితంలో మరిచిపోలేనిది. తెలంగాణ మాగానీలో పుట్టిన సినారె అక్షరాలతో విశ్వ అంబరాన్ని ఏలినారు. హనుమాజిపేట మట్టిపరిమాలన్ని మాటల్లో, కమనీయ పాటల్లో గుభాళింపజేశారు. ఆ మహాకవి చేతుల మీదుగా రంజని

పురస్కార గ్రహితలతో అతిథులు

డా॥పోరెడ్డి రంగయ్య రచన "భువన కవనం" గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న అతిథులు.

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సాహిత్య వేదిక, దర్పణం సాహిత్య వేదిక సంయుక్తంగా ప్రతిరోజూ ఒక అంశం ఇచ్చి కవిత్వ రచన చేయిస్తున్నాయి. కవిత్వాన్ని నిరంతరం సాధన చేయిస్తున్నాయి. కవులు రాసిన పద్యాలు, వచన కవితలు, గేయాలను విశ్లేషించి; మెరుగు పరచుకోవడానికి ప్రతిరోజూ సూచనలు, సలహాలు ఇవ్వడం జరుగుతోంది. ఈ దైనందిన కార్యక్రమంలో భాగంగా 597 వ రోజు 'ఆచార్య సి.నారాయణరెడ్డి' అనే అంశంపై పలువురుకవులు తమ కవితలను పంచుకున్నారు. 'ఆచార్య సి.నారాయణరెడ్డి'అనే అంశంపై వచ్చిన కొన్ని కవితలను 'నేటి నిజం' పాఠకుల కోసం ప్రత్యేకంగా... –సంపాదకులు

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సాహిత్య వేదిక & దర్పణం సాహిత్య వేదిక వాట్సాప్ సమూహం ఏకాంశ కవిత్వం నిర్వహణ:
–డాక్టర్ రాయారావు సూర్యప్రకాశ్ రావు, 9441046839

గురు స్మృతిమాల

దున్నినాదురా సాహిత్య దుక్కినేమొ
మరువ లేదురా జగమంత మాసినారె
ఆరితేరిన జ్ఞానిరా యన్ని కళల
వాసిగన్న విశ్వంభర మా సినారె..
గగన మందున విలసిల్లె గజలు రేడు
పాట మాటను కవితల్ల యాటలాడె
అక్షరాలను వెన్నెల నలకరించె
వాసిగన్న విశ్వంభర మా సినారె..
పలికెను రహస్యములు పంచపదుల లోన
విప్పి జెప్పెను గుట్టును విబుధ వరుడు
భూమి నమ్మి బ్రతికి తేను భుక్తి గలదు
వాసిగన్న విశ్వంభర మా సినారె..
సుమము లెన్నియో గ్రుచ్చెను సొబగు లద్ది
చిత్ర సీమలో తాను విచిత్రమును జూపె
ముద్దుబిడ్డడు తెలగాణ మురిసిపోయె
వాసిగన్న విశ్వంభర మా సినారె...
జ్ఞానపీఠ మెక్కెనిల విజ్ఞాన ఘనుడు
వివిధ కవులచే తిరుగాడును వినువీధి
అగ్ని శిఖలను విరజమ్మె యతని రచన
వాసిగన్న విశ్వంభర మా సినారె....

– డా.చీదెళ్ళ సీతాలక్ష్మి

నిలువెత్తు తెలుగు సంతకం

సామాన్య రైతు ఇంట
పౌర్ణమి నాడు
నింగి నుండి నేలకు
వచ్చిందో కాంతికిరణం
పుట్టిన హనుమాజీపేటను
నారాయణరెడ్డి పేటగా
మార్చిన వైనం.
విద్యా సౌకర్యాలు లేని ఊరు
విశ్వవిఖ్యాతమైనది ఆ బిడ్డ చలవన
ఉంగరాల జుట్టు
పసిమిరంగు, పంచ కట్టు
ధవళ వస్త్రాలుస్ఫురద్రూపం
ఆకర్షించాడు అందరిని
కష్టపడి చదివిన చదువుకో సార్థకతనిచ్చి
తెలుగుదనాన్ని
వేష భాషలను రక్షిస్తూ
తెలుగుకు నిలువెత్తు సంతకమైన సినారె
సింగిరెడ్డి నారాయణరెడ్డి గారు.
మాటే కవిత్వమై
వేలాది కవితలు వ్రాసి
ప్రపంచ పదులతో
విశ్వంభరుడై జ్ఞానపీఠం ఎక్కి
గులేబకావళితో గుబాళించిన సినీరేడు
వందలాది పాటల రూపకర్త
కోయిల సిగ్గుపడే గళం
నిర్వహించిన వేలాది కవి
సమ్మేళనాలునిగర్వి
నిరూపమాన సాహితీవేత్త
సినారె గారు !
మీరు చిరంజీవులే!!
పాటలూ మాటలూ కవితల ద్వారా
తెలుగు భాష ఉన్నంతకాలం
మీరు సజీవులే!!

– మన్నె లలిత

సాహితీ సార్వభౌముడు

హనుమాజీ పేటలో
మొలకెత్తిన విత్తనం
మల్లారెడ్డి బుచ్చమ్మల వంశాంకురం
మహాజ్ఞాన వృక్షమై
విశ్వమంతా విస్తరించింది!!.
అతడి మాటే పాటయ్యింది
కవితాకుసుమాలై
పరిమళాలు వెదజల్లింది!!.
పూల పాటలతో మొదలైన కవిత్వం
విశ్వంభర వరకూ
అమృత
రసప్రవాహమయ్యింది!!.
వీధిబడి నుండి
విశ్వకవి వరకూ ఎదిగిన
విశ్వనరుడు అతడు
జ్ఞానపీఠాన్ని అధిరోహించి
భారతీయ సాహిత్య చరిత్రలో
ఒక చెరగని ఘట్టంలా నిలిచి
భారతదేశ కీర్తి పతాకాన్ని
దశదిశలా
రెపరెపలాడించిన
విశ్వవిఖ్యాత సాహితీ
సార్వభౌముడు!!.
సమాజాన్ని ప్రేమించి
పదాలకు సుగంధం అద్ది
జనం నా జండా
జాగృతి నా అజెండా
అని నినదించిన
మానవతావాది!!
కవిగా
గాయకుడిగా
గజల్ రాజుగా
సినీగేయ రచయితగా
ఆచార్యునిగా
ఉపకులపతిగా
రాజ్యసభ సభ్యునిగా
పరిపాలనా దక్షునిగా
జీవితరంగంలో
ఎన్నో పాత్రలు
పోషించిన
బహుముఖ ప్రజ్ఞా శాలి!!
కవిత్వమే శ్వాసగా బ్రతికి
ప్రతి జన్మదినం ఒక గ్రంథాన్ని లోకానికి
సమర్పిస్తూ
కాలాన్ని నిద్రపోనివ్వని
నిరంతర సృజనశీలి!!
ప్రజల గుండెల్లో చెరగని
ముద్ర వేసిన అభినవ పోతన
సాహితీ గగనాన ఉదయించే సూరీడు
భరతజాతి గుండె చప్పుడు
సినారె!!

– పరిమి వెంకట సత్యమూర్తి

సాహితీ హాలికుడు

ఆషాఢ పున్నమిరోజు
తెలుగు సాహితీ లోకంలో
నిండు చంద్రుడు
మన నారాయణుడు..
హలం పట్టే కుటుంబం
పుడమి తల్లిని సేవించి
సుసంపన్నం చేసే నేపథ్యం.
కలంపట్టి చేసే సాహితీ సేద్యం
తెలుగు భాషను చేసే సుసంపన్నం
వివిధ సాహితీ ప్రక్రియల
సృష్టి కర్త
మాతృభాష సౌరభాలు
నలు దిశలా పరుగులు
విశ్వనాథ తర్వాత
విశ్వంభరకావ్యంతో
జ్ఞానపీఠ పురస్కారం
తెలుగుకి విశ్వవ్యాప్తి
ఎందరో పరిశోధకులకి
మూలం విశ్వంభర...
గులేబకావళి కథ సినిమాతో
సినీ రంగ ప్రవేశం
తన పాటల గులాబీ
గుబాళింపుతో
వీక్షకుల కు వీనుల విందు
సినిరంగంలో సుస్థిర స్థానం
రెండంచుల కత్తి
ఆయన కలం
అమృతంకురిపించినా
అగ్ని వెదజల్లినా
ఆయనకి సాటి లేరు...
రాజ్య సభ సభ్యత్వం
తెలుగు సాహిత్యాని కి
అరుదైనగౌరవం
అలుపెరుగని
సాహితీ హాలికుడు
పద మాంత్రికుడు
ప్రతి అక్షరం
ఆణి ముత్యమే
అనేక పద్యాల
మాలాలంకృతుడు.

–మోటూరి శాంతకుమారి

అక్షర రమ్యతకు నీరాజనం

తెలుగుదనం
విశ్వమానవ భావన
కవితాత్మకత
త్రివేణీ సంగమమై
అక్షరరమ్యతగా రూపుదాల్చిన
మన సి.నా.రె.కు.
మానవుడే నా ఇతివృత్తమంటూ
మానవజాతి ప్రగతిని కాంక్షిస్తూ
వచనకవితలు వెలయించిన
అభ్యుదయ కవికి
హృదయాలను పులకరింపజేసే
మనోహర సినీ గీతాలకవి చంద్రునికి.
గంధర్వ గానాల గజళ్లతో
మనస్సులను మురిపించి
అందరి తలయూపులందుకున్న
మధుర కవిగాయకునికి
జ్ఞానపీఠ పురస్కార విశ్వంభరలో
మానవుడి విశ్వరూపాన్ని
తెలుగు పలుకులలో
నిలువుటద్దంలా దర్శింపజేసినవిశ్వనరునికి
అనువాదాలలో తెలుగును
పలురకాల విన్యాసాలు చేయించిన
అక్షరశిల్పికిఅడుగడుగునా
తెలుగుపదాల
అక్షర రమ్యతను పాదుగొల్పి
చక్కని తెనుగు కవితకు
శాశ్వత చిరునామా
మన సింగిరెడ్డి నారాయణరెడ్డి కి
దర్పణ కవయిత్రి అక్షరాంజలి.

–ముద్దు వెంకటలక్ష్మి

నవచైతన్యం

ప్రపంచాన్నే ఏలిన
కవిరాజ శిఖామణికి
నవ్వులపువ్వుల సన్మానాలు
పువ్వు పుట్టగానే పరిమళించినట్టు
గొప్ప పద్యకర్తగా
చిన్నప్పుడే వెలుగులు పొందిన రాయుడు.
తల్లిదండ్రుల మమతలతో
పెరిగిన బిడ్డ
పాట రచనలో
భావ పటిమే ముఖ్యమని
గుబాళింపచేసిన బాల కవి
చిరు వయస్సులో
హరికథ, బుర్రకథలు
వీధి భాగవతాల ఒడిలో
పెరిగినవాడు
పాటలు పాడి
రంజింపచేసిన మధురకవి
విశ్వమంతా దున్ని
విశ్వంభరని తెచ్చి జ్ఞానపీఠం చేరారు
అనుబంధం ఆత్మీయత
అంతా ఒక బూటకం
ఇది ఒక నాటకం
అని వెల్లడించిన సినీకవి
అమ్మ మనసు అమృతమనీ
దేవతలు సరితూగలేరనీ
వెల్లడించిన మమతల ప్రోగు
సమన్వయ దృక్పథం మెండు
కవిత్వానికి సంకల్పం
నుడివిన మహనీయుడు
నవీనతను ఆశించి
నవ్యతతో ముందుకు అడుగేసిన కవి
గజల్స్ అజరామరం
అమృతతుల్యం
రసవత్తర భావోద్వేగ
సకల రసాలు
అలవోకగా గుప్పించి
పరిమళించి అనుభవించేట్టు
చేయగల
అనన్యప్రతిభా పాటవాల
నవ చైతన్యమూర్తి.

–కె.కె.తాయారు

మేరు శిఖరం

సాహితీ రంగంలో
జ్ఞానపీఠానికివన్నె తెచ్చిన కీర్తి
ఎన్నో చిత్రాలకు
పాటలతో
సంగీత బాణీలకు అనువుగా స్పందించి
ఊహల గుస గుసలు
నన్ను దోచు కుందు వటే
అంటు వినూత్న రీతి లో
కలాన్ని కదిలిస్తూ
సినీ పాటలు రాసి
ప్రజా నాడి వాడి చూపుతూ
హృదయ నాద రాగ భావ తాళ
జతుల గతుల రీతి అమృత
భావాలకు శ్రీ కారం చుట్టిన కీర్తి
ఎన్నో తరాల అంతరాలు మారినా
ఆయన బాణి సజీవరీతి లో
కొత్త కలా